www.prajapaksham.in
PRAJAPAKSHAM

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

సంపుటి 08, సంచిక: 183 | సోమవారం | 02-06-2025 | మహబూబ్‌నగర్ | Published from: **Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar** | పేజీలు: 12+8 | వెల రూ. 5.00











# జనరల్
STATE & REGIONAL NEWS

## నిమ్స్‌లో చెన్నయ్యను పరామర్శించిన సిపిఐ నేతలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో సుదీర్ఘ కాలంపాటు పనిచేసిన చెన్నయ్యను ఆదివారం నిమ్స్ అసుపత్రిలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు పరామర్శించారు. వయో భారంతో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చెన్నయ్య నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనను చాడ వెంకటరెడ్డి, కూనంనేని సాంబశివరావులు పరామర్శించి ధైర్యం చెప్పారు. చెన్నయ్యను పరామర్శించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మారపాక అనిల్ కుమార్, ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమాన్ , అంజయ్య ఉన్నారు.



# అన్నదాతకు వెన్నుదన్నుగా రైతు కమిషన్

బి.అంజన్ కుమార్

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ అన్నదాతలకు వెన్నుదన్నుకుగా నిలుస్తోంది. రైతు సంక్షేమమే లక్ష్యంగా పంటకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల ఊబిలో చిక్కుకుని విలవిలలాడుతున్న రైతన్నలను అక్కున చేర్చుకుంటోంది. పంటకు అతిప్రధానమైన విత్తనాలు మొదలు అధిక దిగుబడులు, పంట కోత నుంచి మార్కెట్‌లో అమ్ముకునే వరకు రైతన్నకు ఎదురువుతున్న సమస్యలపై రైతు కమిషన్ ప్రత్యేక దృష్టి సారించింది. అన్నదాతలకు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తోంది. 'జై జవాన్... జై కిసాన్' దేశ నినాదమైతే రైతే రాజు అంటూ రాష్ట్రాలు ఉదరగొడుతుంటాయి. కానీ వారి సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వాలు మాత్రం చాలా తక్కువే. ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న రైతులకు నిజంగా బాసటగా నిలిచే వ్యవస్థ మాత్రం లేనేలేదని చెప్పాలి. చట్టాలు, కోర్టులు, ప్రభుత్వాలు ఎన్ని ఉన్నప్పటికీ అన్నదాతది అనునిత్యం ఒంటరి పోరాటమే. నిరక్షరాస్యులైన రైతును విత్తన, పురుగుమందు కంపెనీలు, దళారులు, అధికారులు ఇలా అన్ని వర్గాల వారు మోసం చేస్తూనే వున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకుని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకు గత ప్రభుత్వాలు రైతులకు ఆశించిన స్థాయిలో మేలు చేయలేకపోయారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేయడం ద్వారా కొంత అండగా నిలిచింది. 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్‌ఎస్ తన 10 ఏళ్ల పాలనలో రైతులకు లక్ష రూపాయల రుణాలను గుడ్డిలో మెల్లగా 4 విడతల్లో మాఫీ చేసి మమ అనిపించింది. అనంతరం 2023 డిసెంబర్‌లో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రూ.2లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను ఏక కాలంలో మాఫీ చేయడం ద్వారా అన్నదాతలకు కొండంత అండగా నిలిచింది. 2024 అక్టోబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలతో తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ పురుడుపోసుకుంది.

**రైతుల అభ్యున్నతికి ప్రభుత్వానికి ఎన్నెన్నో సిఫార్సులు**

క్షేత్రస్థాయిలో ఆదర్శ రైతు వ్యవస్థ మళ్లీ తీసుకువచ్చేలా రైతు కమిషన్ కృషి చేస్తోంది. ఇందుకు సంబంధించి సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడం, ప్రభుత్వం సైతం రెండు మూడు రోజుల్లో ఈ వ్యవస్థను తిరిగి తీసుకువచ్చేందుకు ఆదేశాలు సైతం జారీ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అదేవిధంగా రైతుల సంక్షేమం కోసమే ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖలో ఆ పదం లేకపోవడం అసంపూర్తిగా ఉన్నట్లు రైతు కమిషన్ గుర్తించింది. తమ కోసమే ఈ శాఖ ఉన్నదన్న భావన రైతుల్లో కలగాలంటే వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖగా నామకరణం చేయాలని రైతు కమిషన్ ప్రభుత్వానికి సిఫార్సు చేయడం, ఇందుకు ప్రభుత్వం కూడా సుముఖత వ్యక్తం చేయడంతో ఈ పేరు కూడా తర్వలోనే మారబోనుంది. అదేవిధంగా గ్రామాల్లో పంటలు పండాలంటే క్షేత్రస్థాయిలోని నీటివనరులే ప్రధాన. వాటిని అభివృద్ధి చేసుకోవడం ద్వారా పంటలకు సమృద్ధిగా నీరు అందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో గతంలో ఉన్న విధంగా మైనర్ ఇరిగేషన్ శాఖను తిరిగి ఏర్పాటు చేయాలని రైతు కమిషన్‌కు సూచనలు చేసింది. దీంతో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మేజర్ ఇరిగేషన్‌లో విలీనం చేసిన మైనర్ ఇరిగేషన్ తిరిగి పునరుద్ధరించాలని నిర్ణయించింది. చెరువులు అన్యాక్రాంతం కాకుండా చెరువులను రక్షించుకునే బాధ్యత గ్రామాల్లో ఉండే రైతులకే అప్పగించాలని దానికోసం రైతులతో నీటి సంఘాలను ఏర్పాటు చేయాలని సైతం కమిషన్ ప్రభుత్వానికి సిపార్సు చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు సైతం త్వరలోనే వెలువడే అవకాశాలున్నాయని వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుల సమాచారం.



**రైతన్న సంక్షేమమే లక్ష్యంగా ముందుకు :**

వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఏర్పడి నాటి నుంచి రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందకు సాగుతోంది. ఇందులో భాగంగా గడిచిన 8నెలల కాలంలో రాష్ట్రంలోని 32 జిల్లాల పర్యటనలు, క్షేత్ర స్థాయిలో వ్యవసాయ పంటపొలాల పరిశీలన, రైతులతో ముఖాముఖి, తద్వారా సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి రైతుల వాణిని ప్రభుత్వం ముందు పెట్టడం ద్వారా రైతుల సమస్య పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తోంది. మరోవైపు రాష్ట్రంలో సేంద్రియ, ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచడానికి కమిషన్ ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి ప్రణాళికల రూపకల్పనకు సలహాలను అందిస్తోంది. ఉద్యాన పంటల సాగు పెంచడానికి అనుసరించాల్సిన వ్యూహాలు, రైతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని ప్రభుత్వాని సూచనలు ఇవ్వడమే. రంగారెడ్డి జిల్లా యాచారంలో వందల ఎకరాల్లో సాగవుతున్న కూరగాయల తోటలను సందర్శించి అధ్యయనం చేసింది. ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే తరహాలో కూరగాయల సాగు చేపట్టడానికి అనుసరించాల్సిన వ్యూహాలు, చర్యలపై ప్రభుత్వానికి, ఉద్యానవన శాఖ అధికారులకు సలహాలు సూచనలను రైతు కమిషన్ అందించింది.

**మార్కెట్ యార్డులో దళారుల దందాకు అడ్డుకట్ట :**

ఎంతో కష్టపడి పంట పండించిన రైతులు వాటిని అమ్ముకోవడం కూడా పెద్ద సవాల్‌గా మారిన తరుణంలో రైతు కమిషన్ వారికి అండగా నిలుస్తోంది. మార్కెట్ యార్డులో రైతన్నలను నిలువు దోపిడీకి గురిచేస్తున్న దళారుల ఆట కట్టించడంలో రైతు కమిషన్ క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డుల్లో ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తోంది. ఇప్పటివరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూడుసార్లు పర్యటించిన కమిషన్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను పరిశీలించి అక్కడి లోపాలు పత్తికొనుగోళ్లలో జరుగుతున్న మోసాలు ఎత్తిచూపింది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోళ్ల సమయంలో జరుగుతున్న దళారుల దందా, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేసింది. అంతేకాకుండా సిసిఐపై కేంద్రానికి ఫిర్యాదుచేసి అక్కడ దళారులు అవినీతి అధికారుల ఆట కట్టించింది.

**పసుపు బోర్డు సరే... ధర సంగతి ఏమిటి ?**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటులో తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కీలకపాత్ర పోషించింది. ఇదే సమయంలో పసుపు బోర్డు ఏర్పాటు సరే... సరైన ధర సంగతి ఏమిటని కేంద్రాన్ని ప్రశ్నించింది. పొరుగున ఉన్న మహారాష్ట్రలోని సాంగ్లీ మార్కెట్‌లో పసుపుకు అధిక ధర లభిస్తుంటే తెలంగాణలో మాత్రం తక్కువ ధర రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇందుకు నిజామాబాద్ రైతులు పండిస్తున్న పసుపులో కురుకుమిన్ తక్కువగా ఉండడమేనని రైతు కమిషన్ గుర్తించింది. దీంతో కురుకుమిన్ అధికంగా ఉండే కేరళలోని ఏరోడ్ విత్తనాలను రైతులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించింది. అదేవిధంగా భూమిలో నుంచి పసుపును తీయడం, ఉడకపెట్టడం, పాలిష్ చేయడంలో అధునిక యంత్రాలు అవసరమని, ఇవి అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని, రానున్న సీజన్‌లో వాటిని వీటిని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరింది. నకిలీ విత్తనాలతో తాము తీవ్రంగా నష్టపోయామని రైతు కమిషన్ ఆశ్రయించిన వెంటనే స్పందిస్తోంది.

**మల్టీనేషనల్ కంపెనీలను దిగొచ్చేలా చేసిన రైతు కమిషన్**

సీడ్‌బౌల్ ఆఫ్ తెలంగాణగా పిలుచుకునే రాష్ట్రంలో రైతన్నకు నాణ్యమైన విత్తనం దొరకడమే కరువైంది. నాణ్యమైన విత్తనం అనేది రైతు హక్కు కాగా, బహుళ జాతి సంస్థల మాయాజాలంతో వారి నకిలీ విత్తనాలతో నష్టపోతూనే ఉన్నారు. ఇదే క్రమంలో తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ దీనిపై దృష్టి సారించింది. ఇదే క్రమంలో ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు, కన్నాయి గూడెం మండలాల్లో వేలాది ఎకరాల్లో మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు జరుగుతుండగా, ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో మల్టీనేషనల్ సీ సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్లు కలిసి ఏండ్ల తరబడిగా ఏజెన్సీ ప్రాంత రైతులను మోసం చేస్తున్న విషయం కమిషన్ దృష్టి రావడంతో తక్షణమే స్పందించిన రైతు కమిషన్ సీడ్ కంపెనీల మోసాలు అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపడమే కాకుండా నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంది. ఇక సూర్యాపేటలో కూడా వరి రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయారు. వారికి కూడా కమిషన్ ముందుండి నష్టపరిహారం దక్కేలా చర్యలు చేపట్టింది. కమిషన్ చర్యలకు నకిలీ విత్తనాల కంపెనీలు తోక ముడుచుకుంటున్నాయి.

రాష్ట్ర అవతరణం ప్రత్యేకం

## పదేళ్ల తర్వాత అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహం



ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సుమారు పదేళ్ల తర్వాత అధికారికంగా 'తెలంగాణ తల్లి ' విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో 2024 ఆగస్టు 28న తెలంగాణ తల్లి విగ్రహ భూమిపూజ చేశారు. అనంతరం 2024 డిసెంబర్ 9న 17 అడుగుల తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించారు.

## తెలంగాణ అప్పు రూ.7,38,707కోట్లు

ఇదివరకు చేసిన అప్పునకు అసలు, వడ్డీ కలిపి చెల్లించింది రూ.1,53,359 కోట్లు



ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం రూ.7,38,707కోట్ల అప్పు ఉన్నది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో 2023 డిసెంబర్ 1 నాటికి రూ. 6,69,257 కోట్ల అప్పు చేసినట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆ తర్వాత 2023, డిసెంబర్ 2వ తేదీ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది, ఫిబ్రవరి 28వ తేదీ వరకు రూ.1,58,041 కోట్ల అప్పు చేసింది. దీంతో తెలంగాణ రాష్ట్ర అప్పు మొత్తం (2025, ఫిబ్రవరి 28వరకు) రూ.8,27,298 కోట్లకు చేరింది. ఇందులో 2023 డిసెంబర్ 4వ తేదీ నుంచి ప్రస్తుత ఏడాది ఫిబ్రవరి వరకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం రూ.88,591కోట్లను చెల్లించింది. అలాగే ఇదివరకు తీసుకున్న అప్పునకు వడ్డీ రూ.64,768కోట్లను చెల్లించింది. దీంతో ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర అప్పు రూ.7,38,707 కోట్లుగా ఉన్నది.

## ఏడాదిన్నర పాలనలో 58,868 ఉద్యోగాల భర్తీ

4.8 శాతం తగ్గిన నిరుద్యోగ రేటు

ప్రజాపక్షం/హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత ఏడాదిన్నర కాలంలో 58,868 ఉద్యోగ నియామకాలు చేపట్టారు. 2023 జులై నుంచి 2024 సెప్టెంబర్ వరకు నిరుద్యోగ రేటు 22.9 శాతం నుంచి 18.1 శాతానికి (4.8 శాతం) తగ్గింది. కొత్తగా 30,228 పోస్టులను మంజూరు చేసింది. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలను టిజిపిఎస్‌సి విడుదల చేసింది. గ్రూప్ 1లో 563 పోస్టులు, గ్రూప్ 2లో 783 పోస్టులు, గ్రూప్ 3లో 1365 పోస్టులకు నియామక పత్రాలు అందించనున్నారు. కాగా 14,236 అంగన్ వాడీ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించారు. రెవెన్యూ శాఖలో 10,954 గ్రామ పరిపాలనా అధికారులు, జెడ్‌పి,మండల పరిషత్తుల్లో 524 ఆఫీసు సబార్డినేట్, నైట్ వాచ్‌మెన్ పోస్టులను జూనియర్ అసిస్టెంట్ పోస్టులుగా అప్ గ్రేడ్ చేశారు. 58 జూనియర్ అసిస్టెంట్ సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించినట్టు ప్రభుత్వం తెలిపింది. బిఆర్‌ఎస్ పాలనలో ఒకేసారి టీచర్ల నియామకం చేపట్టారని, 7857పోస్టులను మాత్రమే భర్తీ చేయగా, ప్రజాప్రభుత్వంలో తొలి ఏడాదిలోనే 11,062 పోస్టులతో మెగా డిఎస్సీని నిర్వహించినట్టు ప్రభుత్వవర్గాలు పేర్కొన్నాయి.

**శాఖల వారీగా ఉద్యోగ నియామకాలు :** వ్యవసాయ, సహకార శాఖ (208), పశు సంవర్థక, మత్స్య, డెయిరీ (173), బిసి సంక్షేమం శాఖ(5578), ఇంధన శాఖ(850), వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం(7517), ఉన్నత విద్య, సాంకేతిక విద్యా శాఖ(3893),హోం శాఖ(15526), నీటి పారుదల(1235), మైనార్టీ సంక్షేమం(1548), పురపాలక, పట్టణాభివృద్ధి (3148), రెవెన్యూ శాఖ (2696), ఎస్‌సి అభివృద్ధి (2235), విద్యాశాఖ (10209), రవాణా, రోడ్లు, భవనాలు(442), ఎస్‌టి సంక్షేమ శాఖ (1290), పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి(722), ఉపాధి కార్మిక (128), ఇతర శాఖలు (512), పంచాయతీరాజ్, మున్సిపల్(922) రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం58,868 పోస్టలును భర్తీ చేశారు.

# అంగన్‌వాడీల ఆధునీకరణ

టీచర్లకు పదోన్నతులు.. వేతనాల పెంపు
అనేక కార్యక్రమాల అమలుకు
మహిళా శిశు సంక్షేమ శాఖ శ్రీకారం

ప్రజాపక్షం/హైదరాబాద్ : అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణ నుంచి, బాలల ఆరోగ్యానికి ప్రత్యేక యత్నాలు, దివ్యాంగుల అభ్యున్నతి వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ అనేక సంక్షేమ పథకాలను, వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 'అమ్మ మాట అంగన్ వాడీ బాట' నినాదంతో ప్రత్యేక డ్రైవులను నిర్వహిస్తూ, చిన్నారుల సంఖ్యను గణనీయంగా పెంచారు. రాష్ట్ర వ్యాప్తంగా మినీ అంగన్‌వాడీలను ప్రధాన కేంద్రాలుగా మార్చి, 3,438 మంది టీచర్లకు పదోన్నతులను కల్పించడంతోపాటు వారి వేతనాలను రూ.7,800 నుంచి రూ.13,650లకు పెంచారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలిసారి అంగన్‌వాడీలకు వేసవి సెలవులను ప్రకటించారు. హోంరేషన్ ద్వారా సరుకుల పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14,000లకు పైగా ఖాళీల భర్తీ కోసం చర్యలు కొనసాగుతున్నాయి. అంగన్‌వాడీ టీచర్లు, సహాయకుల రిటైర్‌మెంట్ ప్రయోజనాలు రెట్టింపు, టీచర్లకు రూ.2లక్షలు, హెల్పర్లకు రూ.1లక్ష పెంచారు. చిన్నారులకు ఆకర్షణీయ వాల్ పెయింటింగ్, రెండు జతల యూనిఫామ్‌లను, చౌకిలు, బుక్రాక్స్, మ్యాట్స్‌తో మోడరన్ తరహాలో అభివృద్ధి చేశారు. ప్రతి కేంద్రంలో తాగునీటి ఏర్పాటు చేయడంతో పాటు ఇప్పటివరకు మొత్తంగా 1876 మరుగుదొడ్లను నిర్మించారు. పూర్వ ప్రాథమిక విద్య కోసం ప్రత్యేక సిలబస్‌ను రూపొందించి, టీచర్లకు శిక్షణ పూర్తిచేశారు. బాలల సంరక్షణ, ఆరోగ్యంపై దృష్టి పెట్టనున్నారు. అనాథ పిల్లలకు ఆధార్ కార్డులు, ఉచిత వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు రోజూ 200 మిల్లీ లీటర్ల పాలను పంపిణీ చేయనున్నట్టు అధికారవర్గాలు పేర్కొన్నాయి. 'ఇందిరమ్మ అమృతం' పథకం ద్వారా బాలికల్లో రక్తహీనత నివారణ కోసం శక్తినిచ్చే చిరుధాన్యాల పంపిణీ చేస్తున్నారు. దివ్యాంగులకు వార్షికంగా రూ.50 కోట్లతో పరికరాలను పంపిణీ చేశారు. జాబ్ పోర్టల్, పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వడంతో పాటు, ప్రభుత్వం ద్వారా 87 మందికి ఉద్యోగావకాశాలను కల్పించారు. 18 మంది దివ్యాంగులకు డైరెక్టరేట్‌లో మహిళా కాల్ సెంటర్లలో ఉపాధి అవకాశాలను కల్పించినట్టు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. దివ్యాంగులకు జాబ్ పోర్టల్, పోటీ పరీక్షల కోచింగ్, పరికరాల పంపిణీతో పాటు వివాహ కానుక వర్తింపజేయనున్నారు. వృద్ధుల సంక్షేమానికి వృద్ధుల కోసం ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను ఏర్పాటు చేశారు. తుది దశలో 37 డేకేర్ సెంటర్ల ఏర్పాటు, ప్రతి కేంద్రంలో కనీసం 50 మందికి సేవలు అందేలా కార్యాచరణను రూపొందించారు. బాలల కోసం బాలుర హక్కుల కమిషన్‌ను నియమించగా, శిశు గృహాలు, బాలసదనాల్లో సిసి కెమెరాలు, డైరెక్టరేట్ నుంచి మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు.



**ట్రాన్స్‌జెండర్ మైనారిటీల సంక్షేమం :**

ట్రాన్స్‌జెండర్ మైనార్టీల నిమిత్తం 33 జిల్లాల్లో మైత్రి హెల్త్ కేర్ క్లినిక్‌ను ఏర్పాటుచేశారు. అలాగే వారిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించారు.

**మహిళలకు నైపుణ్యాభివృద్ధి ఉపాధి అవకాశాలు :**

మహిళలకు నైపుణ్యాభివృద్ధి ఉపాధి అవకాశాలు కల్పించారు. మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణతో పాటు ఆటో/కారు డ్రైవింగ్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే మహిళా ప్రాంగణాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. వీటిని సక్రమంగా అమలు చేస్తే గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న పాలకులు

ఎఐఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్‌ఎ.స్టాలిన్




ప్రజాపక్షం/హైదరాబాద్ : ఏ సమాజానికైనా అవసరమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, వైజ్ఞానిక, మానవీయ విలువలు ఇచ్చే సాధనం విద్యేనని అంతటి ప్రాధాన్యత కలిగిన విద్యా వ్యవస్థను నేటి పాలకులు భ్రష్టుపట్టిస్తున్నారని ఎఐఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్‌ఎ. స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణిని విద్యార్థుల పట్ల వివక్ష పూర్తిగా మాట్లాడం గర్హనీయమని, ఆమెను తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఆదివారం ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర సమితి సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎఐఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్‌ఎ స్టాలిన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్యతరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్రలను అమలు చేస్తున్నారని, దానిలో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం–2020 పేరుతో విద్యా కార్పొరేటీకరణ, విద్యాకేంద్రీకరణ, కాషాయీకరణ చేయాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణికి చిత్తశుద్ధి ఉంటే బాధ్యతారహితమైన మాటల పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలని, వారిని ప్రభుత్వం విధులు నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 12 సాంఘిక సంక్షేమ గురుకుల ఇంటర్ కళాశాలలను ఎత్తివేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల 11 జిల్లాల్లో దాదాపు వందలాది మంది పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరం అవుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటికాల రామకృష్ణ, గ్యార నరేష్, బానోత్ రఘురాం, గ్యార క్రాంతి, రహమాన్, బరిగల వెంకటేష్, బాలసాని లెనిన్, కాసోజ్ నాగజ్యోతి, రాష్ట్ర నాయకులు జేరిపోతుల జనార్ధన్, మచ్చ రమేష్, సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, భాషబోయిన సంతోష్, ముదిగొండ మురళికృష్ణ, కుమ్మరి సాగర్, జోసెఫ్, ప్రవీణ్, వి. ఆంజనేయులు, ప్రేమ్‌కుమార్, దినకర్, నరేష్, చరణ్, ఉప్పల ఉదయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గుర్తింపుతో బాధ్యత మరింత పెరిగింది

డిజిపి జితేందర్

బిరుదరాజు వాసుదేవరాజు

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ పోలీసులకు పలు అంశాలలో జాతీయ గుర్తింపు లభించడంతో రాష్ట్ర పోలీసులపై మరింత బాధ్యత పెరిగిందని డిజిపి డాక్టర్ జితేందర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన 'ప్రజాపక్షం' ప్రతినిధితో మాట్లాడుతూ.. రాష్ట్ర పోలీసుల పనితీరు, బాధితుల కోసం తీసుకుంటున్న చర్యలు, మావోయిస్టు, ఉగ్రవాదుల నిరోధం, డ్రగ్స్, బెట్టింగ్ యాప్స్, సైబర్ నేరాలతో పాటు పలు అంశాలను ఆయన వెల్లడించారు. 2025లో తెలంగాణ పోలీసులు అనేక ముఖ్యమైన విజయాలు సాధించిందని తెలిపారు. నేరాల నివారణ, ప్రజల భద్రత, సాంకేతికతను వినియోగించడంలో దేశంలోనే తెలంగాణ పోలీసులు ముందున్నారన్నారు. 'ఇండియా జస్టిస్ రిపోర్ట్– 2025'లో ప్రథమ స్థానం సాధించడంతో తెలంగాణ పోలీసులు జాతీయ గుర్తింపు పొందారని అన్నారు. టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో విడుదలైన ఇండియా జస్టిస్ రిపోర్ట్–2025లో, తెలంగాణ పోలీస్ శాఖ 18 పెద్ద రాష్ట్రాల్లో మొదటి స్థానాన్ని సాధించిందన్నారు. విజిబుల్ పోలీసింగ్, త్వరిత స్పందన, సాంకేతిక వినియోగం, పోస్కో కేసుల్లో అధిక దోషి శిక్షలు, సైబర్ నేరాలపై దృష్టి, మాదకద్రవ్యాలపై జీరో టోలరెన్స్ విధానం వల్ల మన పోలీసులకు జాతీయ స్థాయిలో మొదటి స్థానం దక్కిందన్నారు. మే 29న సూర్యాపేట పోలీసులు ఇంటర్‌స్టేట్ బేబీ సెల్లింగ్ రాకెట్‌ను బస్టింగ్ చేసి, 13 మందిని అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో 10 శిశువులను రక్షించారు. టెలంగాణ యాంటీనార్కోటిక్స్ బ్యూరో మహారాష్ట్రలోని ఉమర్గ, ఖరాడ్ ప్రాంతాల్లో 100 కిలోల ఆల్ప్రాజోలామ్, 338 కిలోల కెమికల్స్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ రాకెట్‌లో 6 మందిని అరెస్ట్ చేశారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) లావోస్, మయన్మార్ నుండి వచ్చిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసింది. ములుగు జిల్లాలో మావోయిస్టులు ఏర్పాటు చేసిన ఐఇడి పేలుళ్ల కేసులను ఎన్‌ఐఎ ఛేదించింది. ఈ కేసుల్లో 20 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 7 జోన్లలో జోనల్ సైబర్ సెల్స్ (జెడ్‌సిసిఎస్) ఏర్పాటు చేశారు. ఇవి చిన్న మొత్తాల సైబర్ నేరాల విచారణను వేగవంతం చేస్తాయి. పోలీసుల చర్యల వల్ల 2025లో సైబర్ మోసాల వల్ల నష్టాలు రూ.542 కోట్ల నుండి రూ.437 కోట్లకు తగ్గాయి. హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్‌న్యూ) దుబాయ్‌లో జరిగిన వరల్డ్ పోలీస్ సమ్మిట్ 2025లో 'ఎక్సలెన్స్ ఇన్ యాంటీనార్కోటిక్స్ అవార్డు'ను పొందింది. ఫిబ్రవరి 2025లో జార్ఖండ్‌లో జరిగిన 68వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీస్ శాఖ మొత్తం 18 పతకాలు సాధించి, ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. మే 5న జీ తెలుగు న్యూస్ ఆధ్వర్యంలో జరిగిన రియల్ హీరోస్ అవార్డ్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ పోలీసుల సేవలను ప్రశంసించారు. ఈ విజయాలు తెలంగాణ పోలీసుల నిబద్ధత, సమర్థత, ప్రజల భద్రతపై వారి కృషిని ప్రతిబింబిస్తాయి. వారు దేశంలోనే అత్యుత్తమ పోలీస్ శాఖగా నిలిచారు. మహిళల భద్రత కోసం టిసేఫ్‌ను ఆవిష్కరణ చేశారు. సిఎం ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా మంచిరేవులోయంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించారు. 44 మంది ట్రాన్స్ జెండర్లను హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించారు. రాష్ట్ర పోలీస్ విభాగం 133 బెట్టింగ్ ఏజెన్సీలు, నిర్వాహకులకు నోటీసులు జారీ చేసింది.



## కెసిఆర్ కుటుంబం డ్రామా

కవిత లేఖపై టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం

ప్రజాపక్షం / హైదరాబాద్ : బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్‌కు ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత లేఖ రాయడం, కెసిఆర్ ఇంట్లో పంచాయితీ తదితర అంశాలు కెసిఆర్ కుటుంబం ఆడుతున్న డ్రామా అని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రజలు కెసిఆర్‌ను మర్చిపోయారని, ప్రజల దృష్టిని మరల్చడానికే వారు ఈ డ్రామాకు తెరలేపారన్నారు. కెసిఆర్ రాజకీయ జీవితం ఫ్లైట్ మోడ్‌లో పడిందని, బిఆర్‌ఎస్ నేతలు ఎంత లేపినా లేవడం సాధ్యం కాదన్నారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కవిత రాసిన లేఖను లీక్ చేస్తే కెసిఆరే చేయాలని, లేదంటే కవిత లీక్ చేయాలని, వేరే వారు లీక్ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల 20 లక్షలు ఎకరాలు కాదు, 20 వేల ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదన్నారు. కాళేశ్వరంలో నీటి ఎత్తిపోతల పథకం కాదని, డబ్బుల ఎత్తిపోతల పథకం చేసి వేల కోట్లు దండుకున్నారన్నారు. కాళేశ్వరంపై విచారణ జరుగుతున్నదని, కవిత మాదిరిగా వారు కూడా జైలుకు పోతారన్నారు. కెసిఆర్‌కు నోటీసులు ఇస్తే తెలంగాణ ప్రజలకు నోటీసులు ఇచ్చినట్లే అంటున్నారని, జాగృతి పేరుతో కవిత ప్రభుత్వ సొమ్ము వందల కోట్లు ఖర్చు పెట్టారని, జాగృతి కవిత జైలుకు ఎందుకు పోయిందో చెప్పాలన్నారు.

అమరవీరులకు అరుణాంజలి
రూ.॥ 220/-
పేజీలు: 230

నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★

సంపుటి 08, సంచిక: 183 | సోమవారం | 02-06-2025 | మహబూబ్‌నగర్ | Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00



అవతరణ దినోత్సవ ప్రత్యేక వ్యాసాలు లోపలి పేజీల్లో

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు (జూన్ 2న) జరుపుకుంటున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పదకొండేళ్ళు పూర్తయి పన్నెండో సంవత్సరంలో అడుగుపెడుతోంది. రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకుందాం. ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ముఖ్యమంత్రి అభినందనలు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్థిక వృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో.. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తామం.

– ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణోత్సవం

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించనుంది. సోమవారం ఉదయం పరేడ్ గ్రౌండ్‌లో ఉత్సవాలు జరుపనున్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. ఈ సారి రాష్ట్ర అవతరణ వేడుకలకు జపాన్‌లోని కితక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ అతిథిగా రానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహించనున్న నేపథ్యంలో ఆయా జిల్లాలకు ప్రభుత్వం ఇన్‌చార్జీలను నియమించనున్నారు.ఆ జిల్లా ఇన్‌చార్జ్‌లు జెండాను ఎగరవేస్తారు.జూన్2 రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని సందర్భంగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లను కూడా ప్రారంభించనున్నారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని రాజకీయ పార్టీలు, పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనకు వెళ్లిన నేపథ్యంలో కితాక్యుషూ సిటీని సందర్శించిన

తరువాయి 6లో





జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం
ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం
తరతరాల చరిత గల తల్లీ నీరాజనం
పదపదాన నీ పిల్లలు ప్రణమిల్లిన
శుభతరుణం
జై తెలంగాణ జైజై తెలంగాణ
జై తెలంగాణ జైజై తెలంగాణ

జానపద జనజీవన జావళీలు జాలువార
కవిగాయక వైతాళిక కళలా మంజీరాలు
జాతిని జాగృతపరచే గీతాల జనజాతర
అనునిత్యము నాగానం అమ్మనీవే మా ప్రాణం
జై తెలంగాణ జైజై తెలంగాణ
జై తెలంగాణ జైజై తెలంగాణ

గోదావరి కృష్ణమ్మలు తల్లీ నిన్ను తడుపంగా
పచ్చని మా నేలల్లో పసిడిసిరులు పండంగా
సుఖశాంతుల తెలంగాణ సుభిక్షంగా ఉండాలి
ప్రతిదినమది తెలంగాణ ప్రజల కలలు పండాలి
జై తెలంగాణ జైజై తెలంగాణ
జై తెలంగాణ జైజై తెలంగాణ

---

లోతుగా విశ్లేషించిన తరువాతే

# లబ్ధిదారుల గుర్తింపు



## ఒక్క అనర్హుడికి కూడా రాజీవ్ యువవికాసం ద్వారా ప్రయోజనం చేకూరొద్దు

- ఈ అంశంపై ఈనెల 5న కెబినేట్ నిర్వహించి నిర్ణయం తీసుకుంటాం
- మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపైనా చర్చిస్తాం
- మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ
- రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సదస్సులు, వానాకాల పంటల సాగు సన్నద్ధతపై చర్చ

ప్రజాపక్షం/హైదరాబాద్

మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 5న నిర్వహించి పలు కీలక అంశాలపైన చర్చించాలని మంత్రుల సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులతో సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం సమావేశమయ్యారు. రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వాన కాలం పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు అందించిన నివేదికపై ఈ సమావేశంలో చర్చించారు. మే 29, 30వ తేదీలలో జిల్లాల్లో పర్యటించిన మంత్రులు ఈ నాలుగు అంశాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాను, రెవెన్యూ సదస్సుల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లాల వారీగా తయారు చేసిన నివేదికలపై సమావేశంలో వివరించారు. రాజీవ్ యువ వికాసానికి ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు అందాయని,

తరువాయి 6లో



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి ఇటీవల పద్మశ్రీ అవార్డు అందుకున్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనేపథ్యంలో సిఎం మంద కృషకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

---

# ఆగని గోవుల మృత్యు ఘోష

రాజన్న ఆలయ గోశాలలో మరో ఐదు కోడెలు మృతి

ప్రజాపక్షం/వేములవాడ

దక్షిణ కాశీగా పేరుగాంచిన పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆవుల మృత్యుఘోష ఆగడంలేదు. సనాతన కాలం నుండి భక్తులు కోరిన కోరికలు తీర్చే కొండంత దేవుడుగా భావించి రాజరాజేశ్వర స్వామికి నిజ కోడెలు, గోవులను ఆలయానికి సమర్పిస్తూ ఉంటారు. ఈ విధంగా దేవాలయానికి

తరువాయి 6లో



---

# 9 మందికి శౌర్య పతకాలు



16 మందికి మహోన్నత సేవా పతకాలు

పోలీసు సేవా పతకాలను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సేవా పతకాలను ప్రకటించింది. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేసిన మొత్తం 625 మందికి పతకాలు లభించనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో గ్రేహౌండ్స్‌కు చెందిన 9 మందికి శౌర్య పతకం దక్కింది. 16 మందికి మహోన్నత సేవా పతకం, 92 మంది ఉత్తమ సేవా పతకానికి అర్హులయ్యారు. అలాగే 47 మందికి కఠిన సేవా పతకం, 461 మంది సేవా పతకానికి ఎంపికయ్యారు. అవినీతి నిరోధక శాఖ(ఎసిబి)లో ఒకరికి మహోన్నత సేవా, నలుగురికి ఉన్నత సేవా,

తరువాయి 6లో

---

రాష్ట్ర రాజకీయాల్లో

# కుటుంబ డ్రామా

సూత్రధారులం, పాత్రధారులం కావాల్సిన అవసరం లేదు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్



తెలంగాణ రాజకీయాల్లో కుటుంబ డ్రామా నడుస్తోందని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి అన్నారు. తాము సూత్రదారులం, పాత్రదారులం కావాల్సిన అవసరం లేదన్నారు. దోచుకున్న దానిని పంచుకోవడానికే కల్వకుంట్ల ఫ్యామిలీలో గొడవ జరుగుతోందని విమర్శించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి కార్యాలయంలో ఆదివారం పదాదికారులు, ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులకు సమావేశం

తరువాయి 6లో

---

శాంతి చర్చలు జరిపేందుకు

# అభ్యంతరమేమిటి?

రౌండ్ టేబుల్ సమావేశంలో కేంద్రాన్ని నిలదీసిన పలువురు వక్తలు

కేంద్ర ప్రభుత్వం సృష్టిస్తున్న నరమేధాన్ని పౌరసమాజం ఖండించాలని పిలుపు

ప్రజాపక్షం/ హైదరాబాద్







దేశ ప్రజలను నిర్ధాక్షిణ్యంగా కాల్చి చంపిన ఉగ్రవాదులతో చర్చలకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం, భారతదేశ ప్రజలైన మావోయిస్టులతో శాంతి కోసం చర్చలు జరపడానికి అభ్యంతరమేమిటని పలువురు వక్తలు ప్రశ్నించారు. తాము చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించినా కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఏ మాత్రం మానవత్వం లేకుండా మావోయిస్టులను, ఆదివాసీ బిడ్డలను ఎన్‌కౌంటర్ల పేరుతో ప్రాణాలను హరిస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని ఖనిజ, అటవీ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకే 'ఆపరేషన్ కగార్' పేరిట కేంద్ర ప్రభుత్వం సృష్టిస్తున్న నరమేధాన్ని పౌర సమాజం తీవ్రంగా ఖండించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని, కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం తెలంగాణ రాష్ట్ర శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ,

తరువాయి 6లో

---

# గాజాలో యుద్ధాన్ని నిలిపేయాలి

ఐక్యరాజ్యసమితి కృషి చేయాలి

జులై 9వ తేదీ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ఎఐటియుసి జనరల్ కౌన్సిల్ పిలుపు

22 తీర్మానాలకు కౌన్సిల్ ఆమోదం





**జైపూర్ :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మికసంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు జులై 9 వ తేదీ నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడంలో ఎఐటియుసి శ్రేణులు కీలక భూమిక పోషించాలని ఎఐటియుసి జనరల్ కౌన్సిల్ సమావేశం పిలుపు ఇచ్చింది. జైపూర్‌లో మూడురోజులపాటు జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశాలు శనివారం ముగిసాయి. ముగింపు సమావేశంలో అధ్యక్షుడు రామేంద్ర కుమార్ మాట్లాడుతూ జులై 9 వ తేదీ సమ్మె మాత్రమే మన తక్షణ కర్తవ్యమని, అనుబంధ సంఘాలు తమ పూర్తి శక్తి సామర్థ్యాలను వినియోగించి రెట్టింపు ఉత్సాహంతో సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శి అమర్ జీత్ కౌర్ మాట్లాడుతూ ఐక్యవేదిక భాగస్వామ్య సంఘాలు ఉన్నచోట్ల కూడా దేశంలో అత్యధిక సంఖ్యాక సభ్యత్వం కలిగిన ట్రేడ్ యూనియన్ శక్తిగా ఎఐటియుసి ప్రధాన బాధ్యత తీసుకుని సమ్మెను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. మూడు రోజుల సమావేశాలకు 24 రాష్ట్రాల నుండి 223 మంది సభ్యులు,15 మంది ఆహ్వానితులు హాజరయ్యారని, చర్చలో 53 మంది ప్రతినిధులు పాల్గొని పలు సూచనలు చేశారని, 22 తీర్మానాలను కౌన్సిల్ ఆమోదించిందని అమర్ జీత్ కౌర్ వెల్లడించారు. 2026 లో జరగాల్సిన ఎఐటియుసి 43వ జాతీయ మహాసభలకు ఇప్పటినుండి సన్నద్ధం కావాలని అమర్ జీత్ కౌర్ కోరారు. 1973 మే 31 వ తేదీన జరిగిన విమాన ప్రమాదంలో కన్నుమూసిన ఎఐటియుసి సీనియర్ నేతలు మోహన కుమార మంగళం, బాల దండాయుధం, సతీష్ లుంబా తదితరులకు జనరల్ కౌన్సిల్ నివాళులు అర్పించింది. వారి సేవలను సమావేశం స్మరించింది. గాజాలో కొనసాగుతున్న క్రూరమైన యుద్ధాన్ని బేషరతుగా నిలిపివేయదానికి ఐరాస కృషి చేయాలని ఎఐటియుసి జనరల్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. గాజా లో గత 700 రోజులుగా ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధంలో ఇప్పటికే 54 వేలమంది పాలస్తీనియన్

తరువాయి 6లో

---

# అనర్హులకు వద్దు ... ఇందిరమ్మ కమిటీయే ముద్దు



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అడకత్తెరలో పోకచెక్కలా అధికారుల పరిస్థితి

పంపిణీలో పేదలకు అందని లబ్ధి

ప్రజాపక్షం/ఖమ్మం

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారుల పరిస్థితి ఆడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. క్షేత్రస్థాయి రాజకీయ ఒత్తిళ్లు, ప్రభుత్వ నిబంధనల మధ్య అధికారులు నలిగిపోతున్నారు. మూడు రోజుల క్రితం ఖమ్మం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మంత్రులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సస్పెన్షన్‌తో సరిపెట్టబోమని కూడా హెచ్చరించారు. ఆ హెచ్చరికలో భాగంగానే అనర్హులకు వద్దంటూనే గ్రామాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ సిఫారసులే ముద్దంటూ తేల్చి చెప్పాయి. ఇక్కడే సమస్య మొదలైంది. ఇందిరమ్మ గ్రామ కమిటీలు 99 శాతం రాజకీయ పక్షపాత ధోరణితోనే లబ్ధిదారుల జాబితాను అందిస్తున్నాయి. ఇందులో మరో ఆలోచనకు అవకాశం లేదు. అధికార పార్టీలో ఉన్న నేతలు పంచుకోవడం లేదా ఎక్కడైనా ఇతర రాజకీయ పార్టీలకు చెందిన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసిన తమ అనుకూలమైన వారిని ఎంపిక చేసుకోవడం జరుగుతుంది. ఇందిరమ్మ గ్రామ కమిటీల రాజకీయ

తరువాయి 6లో

---

# రిజిస్ట్రేషన్‌లు ఇక సులభం



నేటినుంచి అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు

'ఎఐ' సేవలను ఉపయోగిస్తున్నాం

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటన

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ (ఎఐ) సేవలను ఉపయోగించుకుని ప్రజలకు మరింత సులువైన, సమర్థవంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. సోమవారం నుంచి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్‌ను అమలు చేయనున్నట్టు తెలిపారు. 'స్టాంప్స్,రిజిస్ట్రేషన్ అధికారులతో మంత్రి పొంగులేటి ఆదివారం సమీక్షించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ అనుసంధానంతో కూడిన' చాట్బాట్ మేధ'

తరువాయి 6లో

---

ఈశాన్య రాష్ట్రాల్లో వరద బీభత్సం

సైనిక, విదేశాంగ విధాన వ్యూహంపై చర్చించాలి

3 వేలకుపైగా 'కొవిడ్' కేసులు

05

# సకల జనులు ఉద్యమిస్తే వచ్చింది తెలంగాణ రాష్ట్రం!

బ్రిటిష్ పాలనను 1947లో అంతమొందించి భారతదేశం స్వాతంత్ర్యం సాధించినప్పటికీ, తెలంగాణ, మరాఠా, కన్నడ ప్రాంతాలతో కూడిన హైదరాబాద్ సంస్థానం ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో స్వతంత్ర రాజ్యంగా కొనసాగింది. నిజాం పాలన మొత్తం భూస్వామ్య విధానంపై ఆధారపడి ఉండేది. రైతులపై భారీ మొత్తంలో పన్నులు విధించి బలవంతపు వసూళ్లు చేసే వారు. గ్రామీణ ప్రాంతాల్లో భూస్వాముల దగ్గర పేదలు వెట్టి చాకిరీ చేయాల్సి వచ్చేది. ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా 1946లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఆరంభమై రైతులతో పాటు ప్రజలందరూ ఏకమై జమీందార్లు, జాగీర్దార్లు, నిజాం సైన్యం(రజాకార్లు)పై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఈ పోరాటం కాలక్రమేణా భూసంస్కరణలు, సామాజిక సమానత్వం కోసం ఒక శక్తివంతమైన ఉద్యమంగా మారింది. ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో మొదలైన ఉద్యమం తెలంగాణ వ్యాప్తంగా విస్తరించింది. ఈ ఉద్యమంలో రావి నారాయణ రెడ్డి, మాగ్దూమ్ మొహియుద్దీన్, ఆరుట్ల రామచంద్రారెడ్డి, భీమిరెడ్డి నరసింహారెడ్డి, చాకలి ఐలమ్మ వంటి నాయకులు కీలక పాత్రను పోషించారు. వీరు గ్రామాల్లో భూస్వాముల చెరలో ఉన్న భూముల్ని, పంటల్ని రైతులకు పంచి బానిస సంకెళ్ళ నుండి విముక్తి కల్పించే ప్రయత్నం చేశారు.

**స్వతంత్ర భారతంలో హైదరాబాద్ రాష్ట్రం..**

1948లో భారత ప్రభుత్వం హైదరాబాద్ సంస్థానంపై 'ఆపరేషన్ పోలో'ను ప్రారంభించింది. 1948 సెప్టెంబర్ 17న నిజాం ఓటమిని అంగీకరించడంతో హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనమైంది. ఈ విలీనం తెలంగాణ ప్రజలకు కొంత ఊరట కలిగించినప్పటికీ, సామాజిక, ఆర్థిక సమస్యలు కొనసాగాయి. నిజాం హయాంలో పాలితులు హిందువులు, పాలకులు ముస్లింలు. ఇక్కడ ఉర్దూ పాలనా భాషగా ఉండటం వల్ల తెలుగు మాట్లాడే ప్రజలకు విద్య, ఉద్యోగ అవకాశాలు పరిమితమయ్యాయి. ఇండియన్ యూనియన్‌లో విలీనం తర్వాత మద్రాసు, బొంబాయి తదితర రాష్ట్రాల నుండి హైదరాబాద్‌కు వలసలు మొదలయ్యాయి. 1948–1949 వరకు జె.యన్ చౌధురి నాయకత్వంలో మిలిటరీ పాలన, తదనంతరం 1950–52 వరకు సివిల్ సర్వీసు అధికారి వెల్లోడి పాలనలో హైదరాబాద్ సంస్థానం ఉండేది. 1950 దశకంలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజన జరగాలనే చర్చలు ఊపందుకున్నాయి. 1953లో పొట్టి శ్రీరాములు ఆమరణ నిరహార దీక్ష తర్వాత మద్రా సు రాష్ట్రంలోని తెలుగు ప్రాంతాలతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. అప్పటికి, హైదరాబాద్ రాష్ట్రం తెలంగాణ, మరాఠా, కన్నడ ప్రజలతో కలసి సంయుక్తంగానే ఉంది. 1952లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి, బూర్గుల రామకృష్ణారావు హైదారాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ ప్రాంతం ఆంధ్ర రాష్ట్రంలో కలిసే వరకు (1956) సిఎంగా రాష్ట్రానికి సేవలు అందించారు.



1955లో రాష్ట్రాల పునర్విభజన కమిషన్ (ఎస్ఆర్సీ) తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల కలయిక వల్ల కలిగే లాభనష్టాలతో కూడిన సిఫార్సులను కేంద్రానికి అందజేసింది. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడితే ఇరు ప్రాంతాల్లో ఉన్న వనరుల్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపింది.. కానీ అప్పటికే హైదారాబాద్ రాష్ట్రం మిగులు బడ్జెట్‌తో ఉంటే ఆంధ్ర రాష్ట్రం లోటు బడ్జెట్‌తో ఉండేది, ఆనాడే తెలంగాణ ప్రజల్లో కొన్ని విభాగాలు ఆంధ్ర రాష్ట్రంలో కలిస్తే తమ సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ గుర్తింపును కోల్పోతామని భయపడి ఈ కలయికను వ్యతిరేకించారు.

**తొలిదశ జై తెలంగాణ ఉద్యమం..**

1956 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమం అనేక దశల్లో పోరాట రూపం మార్చుకున్నది కానీ పోరాటాన్ని విరమించలేదు. తెలంగాణవాదం నిత్యం నివురు గప్పిన నిప్పులా ఉండేది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత జరుగుతున్న అన్యాయాల పట్ల తెలంగాణ ప్రజల్లో అసంతృప్తి క్రమంగా పెరిగింది. నీటిపారుదల ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగ నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి తక్కువ ప్రాధాన్యత ఇవ్వబడిందనే ఆరోపణలు వచ్చాయి. వీటిని రుజువు చేస్తూ బడ్జెట్‌లో తెలంగాణ ప్రాంతానికి తక్కువ నిధులు కేటాయించడం, హైదరాబాద్ ఫ్రీ జోన్ అంటూ కొత్త భాష్యాలు చెప్పడం పరిపాటి అయింది. 1969లో ప్రజల్లో పెల్లుబికిన అసంతృప్తి 'జై తెలంగాణ' ఉద్యమంగా రూపాంతరం చెందింది. కానీ ప్రభుత్వం దీనిని అణచివేసింది. 1970 దశకంలో ఉద్యమం కాస్త తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష రగులుతూనే ఉండేది. 1980లలో ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ అస్థిరత, ఆర్థిక అసమానతలు తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపిరి పోశాయి. ముల్కీ (స్థానిక) నిబంధనలు పాటించకుండా అక్రమంగా వేలాది మంది సీమాంధ్రులు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడినట్టు జయభారత్ రెడ్డి కమిటీ ఇచ్చిన రిపోర్టుతో బహిర్గతం అయ్యింది. ఫలితంగా తెలంగాణ 1990లలో ఉద్యమం మరింత బలపడింది. 1996లో దేవగౌడ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఎర్రకోట సాక్షిగా తాము చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు ఇస్తామని ప్రకటించింది.. 1997లో కాకినాడలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో బిజెపి ఒక ఓటు రెండు రాష్ట్రాలు అనే నినాదాన్ని ఇచ్చింది.. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి 2000లో ఛత్తీస్‌గడ్, ఉత్తరాఖండ్, జార్ఖండ్ రాష్ట్రాలను ఏర్పాటు చేసింది.

జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా..

**మలి దశ తెలంగాణ ఉద్యమం..**

ఇలాంటి సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో తొలి దశ తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ స్వగృహమైన జలదృశ్యంలో 2001 ఏప్రిల్ 27న కె.చంద్రశేఖర్ రావు(కెసిఆర్) తన ఎమ్మెల్యే పదవితో పాటు టిడిపి సభ్యత్వానికి కూడా రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సాధనే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) పార్టీని స్థాపించారు.. తదనంతరం తెలంగాణ రాష్ట్ర డిమాండ్ జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మార్చింది. 2009లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఆకస్మిక మరణం తర్వాత రోశయ్య ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇదే సమయంలో హైదారాబాద్ ఫ్రీ జోన్ అంటూ హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల విద్యార్థి, ఉద్యోగ సంఘాల్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఇక తెలంగాణ స్వరాష్ట్రమే అన్ని సమస్యలకు పరిష్కార మార్గమని నీళ్ళు, నిధులు, నియామకాల్లో అన్యాయం ఇంకెన్నాళ్ళు అంటూ ఉద్యమించిన తెలంగాణ సమాజానికి మద్దతుగా 2009 నవంబర్ 29న కెసిఆర్ ఆమరణ నిరహార దీక్షకు ఉపక్రమించడం, తర్వాత డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోంమంత్రి పి.చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని ప్రకటించారు.

**రాష్ట్ర ఆవిర్భావం దిశగా..**

2010లో కేంద్రం తెలంగాణ అంశంపై శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేసింది. ఇది కాలయాపన చేయడానికేనని తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తూనే మరోవైపు పోరాటాన్ని కొనసాగించారు. మిలియన్ మార్చ్, పెన్‌డౌన్, సహాయ నిరాకరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. 2011 నుండి తెలంగాణ ఉద్యమం మరింత ఉధృతమైంది. 'సకల జనుల సమ్మె'లో విద్యార్థులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం వెయ్యి మందికి పైగా విద్యార్థుల ఆత్మ బలిదానాలు అందర్నీ కలిచివేశాయి. 2013లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. జూలై 30,2013న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ ఏర్పాటును ఆమోదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాకారం అయ్యింది. ఫిబ్రవరి 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లు లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం పొందింది. తదనంతరం జూన్ 2, 2014న తెలంగాణ అధికారికంగా భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఆవిర్భవించింది. తెలంగాణ ఉద్యమ పార్టీగా మేమే తెలంగాణ తెచ్చినమని చెప్పుకున్న టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు వరుసగా (2014, 2018) రెండుసార్లు అధికారాన్ని అప్పజెప్పారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు కోసం తెలంగాణ ఇచ్చినమని చెప్పుకున్న కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టారు.

*డాక్టర్.అశోక్ మంద*
*ఉస్మానియా యూనివర్సిటీ*
*9959046499*

## జనరణకేతనం

ఎగరనీ ఎగరనీ ఎగరనీ
తెలంగాణ జనకేతనమెగరనీ
తెలంగాణ ధిక్కార స్వరకేతన మెగరనీ
మనజనగణ రణకేతనమెగరనీ ॥

తరతరాల పోరుబాట
రక్తంలో ముంచెత్తిన
అమరుల త్యాగాల జెండా ఎగరనీ అది
సగటు మనిషి సంతకమై ఎగరనీ ॥

పాలెగాండ్ర దోపిడిపై
కసితో గర్జించిన ఆ
గిరిజన కళ్ళెరుపు జెండా ఎగిరెరా
నేటి రాచరికపు గుండెలదర ఎగిరెరా ॥

కరకు నిజాం పాలనపై
సాగిన సాయుధ సమరం
ఇచ్చిన త్యాగాల జండ ఎగరనీ
గగనాంతరాలమెరుపై పైకెగరనీ ॥

అహంకార ధోరణిపై
చెలరేగిన జనకోపం
మెత్తని పులులై జనాన్ని
దోచిన దొరలకు శాపం
ఆశించిందీ దక్కక
నిరాశ జ్వాలారూపం ఆ
ధిక్కారపు స్వరకేతనమెగిరెరా ఇంక
బానిసపాలనకంతం పలికెరా ॥

సకలజనుల పోరుఫలం
దశాబ్దాల త్యాగఫలం
అందని ఈ సగటు జనం
కళ్ళురిమిందీ దినం
కదం కలిపి గళం కలిపి
నిరసిస్తూ నినదిస్తూ
ఎగరేసిన జెండా ఇది ఎగరనీ
నిలువెత్తుగ ఠీవిగ పైకెగరనీ
తెలంగాణ జనకేతనమెగరనీ ॥

(తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా..)
ఏటుకూరి ప్రసాద్

# కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాదిన్నర కాలంలో.. సంక్షేమానికి రూ.76,469 కోట్ల ఖర్చు

ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమానికి ప్రాధాన్యత.... రైతు కేంద్రంగా సంక్షేమ పాలన
ఇతర రంగాలలో కూడా సంక్షేమం, అభివృద్ధి చర్యలు, కార్యక్రమాలను వేగవంతం చేయాలని ప్రజాభిప్రాయం
కాంగ్రెస్ మాటిచ్చిన ప్రకారం రూ.2500 ఆర్థిక సాయం కోసం మహిళల ఎదురుచూపులు

ఇ.చంద్రశేఖర్

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నది. అధికారం చేపట్టిన ఏడాదిన్నర కాలంలో వివిధ వర్గాల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిదులను ఖర్చు చేస్తున్నది. రాష్ట్ర ఖజానాలో నిధుల కొరత కారణంగా కొంత మేరకు ఇతర కార్యక్రమాలకు ఆటంకం కలుగుతున్నప్పటికీ సంక్షేమాన్ని మాత్రం విస్మరించకపోవడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 2023 డిసెంబర్ నుంచి 2025 మార్చి వరకు వివిధ రంగాల సంక్షేమానికి రూ.76,469 కోట్లను ఖర్చు చేయడం ఇందుకు నిదర్శనం. ముఖ్యంగా ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా పెద్ద పీట వేసింది. అందులో భాగంగా రైతు రుణ మాఫీ, రైతు భరోసా, రైతు బీమా, సన్న రకం ధాన్యానికి బోనస్, చేయుత (వృద్ధాప్య, వితంతు, వికలాంగులు తదితర వర్గాలకు పెన్షన్), 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, విద్యుత్ సబ్సిడీ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన విషయం తెలిసిందే. ఆరు గ్యారెంటీలలో కూడా దేశానికి వెన్నెముక అయిన రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇచ్చింది. కేవలం ఏడాదిన్నర కాలంలో సంక్షేమానికి ఖర్చు చేసిన దాదాపు రూ.80 వేల కోట్లలో సుమారు రూ.38 వేల కోట్లు రైతు సంక్షేమానికి ఖర్చు చేయడం ఇందుకు తార్కాణం. పంట రుణమాఫీ పథకంలో 2014 నుండి 2018 వరకు నాలుగేళ్ల వ్యవధిలో 35,31,913 మంది రైతులకు రూ.16,143.94 కోట్లు, 2018 నుంచి 2023 వరకు నాలుగేళ్ల వ్యవధిలో 21,35,557 మంది రైతులకు రూ.11, 909.31 కోట్ల రుణమాఫీ జరిగింది. అయితే గత ప్రభుత్వం దఫదఫాలుగా రుణమాఫీ చేయడం వల్ల రైతులు చెల్లించిన వడ్డీని మినహాయిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయలు నికరంగా చేసిన రైతు రుణమాఫీ రూ.16,908.25 కోట్లు మాత్రమే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేపట్టి అనతి కాలంలోనే అర్హులైన 25,35,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణ మాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి గర్వకారణమని చెప్పవచ్చు. ఇక పంటల సాగు కోసం రైతులకు రైతు భరోసా పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని ఏడాదికి ఎకరాకు రూ10 వేల నుంచి రూ.12 వేలకు పెంచడంతో పాటు గత ప్రభుత్వం 69 లక్షల మంది రైతులకు రూ.5 వేల చొప్పున బకాయిపడిన మొత్తం రూ.7,625 కోట్లను, 2024–25 యాసంగి పంట కాలానికి సంబంధించి 54.74 లక్షల పట్టాదారులకు రైతు భరోసా సహాయం రూ.4666.59 కోట్లను కలిపి ఇప్పటివరకు ఏకంగా రూ.13,088 కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం గమనార్హం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకం కింద 29,14,692 మంది రైతులకు రూ.15, 724 కోట్ల విలువైన ఉచిత విద్యుత్తు సరఫరా చేసింది. దీనితో పాటు అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు, అనివార్య కారణాల వల్ల పంట నష్టం వాటిల్లితే రైతులను ఆదుకునేందుకు 42,15,670 మంది రైతులకు బీమాను వర్తింపజేస్తూ రూ.1970 కోట్లను ఖర్చు చేసింది. తద్వారా ఆపదలో ఉన్న 26,620 రైతు కుటుంబాలను ఆదుకున్నది. మరో వైపు సమాజంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, వివిధ తీవ్రమైన వ్యాధిగ్రస్తులు తదితర నిస్సాహయంగా జీవిస్తున్న వారికి 'చేయూత' పథకం కింద 42, 44,820 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇప్పటివరకు దాదాపు రూ.15,760 కోట్ల వెచ్చించి పెన్షన్లు ఇచ్చింది. దేశానికి అన్నం పెట్టే రైతులు, నిరాశ్రయులైన పెన్షన్‌దారులను ఆదుకోవడం, మహిళలను సాధికారత దిశగా అడుగులు వేయించడం, ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కల్పించడం తదితర 14 రకాల సంక్షేమ కార్యక్రమాలకు సమారు రూ.80 వేల కోట్లను ఖర్చు చేయడం ద్వారా ఏడాదినర్నర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం పట్ల తమ చిత్తశుద్ధిని కనబరిచిందని చెప్పవచ్చు. అయితే ముఖ్యంగా కాంగ్రెస్ మాటిచ్చిన మేరకు 'మహాలక్ష్మి' పథకం కింద రూ.2500 ఆర్థికసాయం కోసం మహిళలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కేంద్రంగా సంక్షేమ పాలన కొనసాగిస్తున్నదని, దానితో పాటు ఇతర రంగాలలో కూడా సంక్షేమం, అభివృద్ధి చర్యలను, కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




**2023 డిసెంబర్ నుండి 2025 మార్చి వరకు సంక్షేమానికి ఖర్చు చేసిన నిధుల వివరాలు**

| క్ర.సం. | పథకం | (రూ. కోట్లలో) |
|---|---|---|
| 1. | రైతు రుణమాఫీ | 20,617 |
| 2. | రైతు భరోసా | 13,088 |
| 3. | సన్న రకం వరి రైతులకు బోనస్ | 1,199 |
| 4. | రైతులకు బీమా | 1,970 |
| 5. | పంట నష్టంపై సహాయక చర్యలకు ఖర్చు | 260 |
| 6. | ఇందిరమ్మ ఆత్మీయ భరోసా | 50 |
| 7. | మహాలక్ష్మి పథకం కింద ఎల్పిజి సబ్సిడీ | 580 |
| 8. | గృహ జ్యోతి (200 యూనిట్లు ఉచిత విద్యుత్) | 1,816 |
| 9. | మహాలక్ష్మి (ఆర్టిసి బస్సులలో ఉచిత ప్రయాణం) | 3,616 |
| 10. | వడ్డీలేని రుణాలు (ఎస్‌హెచ్‌జిలకు) | 267 |
| 11. | ఇందిరమ్మ ఇళ్లు | 299 |
| 12. | చేయూత (పెన్షన్లు) | 15,760 |
| 13. | రాజీవ్ ఆరోగ్యశ్రీ | 1,223 |
| 14. | విద్యుత్ సబ్సిడీ | 15,724 |
| | మొత్తం | రూ. 76,469 కోట్లు |

# శ్రీధర్‌బాబు పథకాలతో దూసుకుపోతున్న 'టెక్ తెలంగాణ'

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో ప్రత్యేక ఇంటర్వ్యూ..

(బిరుదరాజు వాసుదేవరాజు)



అభివృద్ధికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తోడై మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో తెలంగాణ ఐటి శాఖ దూసుకుపోతోంది. తెలంగాణలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) రంగానికి నూతన ఊపిరి పోసే విధంగా మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటున్న నిర్ణయాలు, పెట్టుబడులకు గేట్‌వేలా మారుతున్న హైదరాబాద్ టెక్ క్లస్టర్లు, డిజిటల్ పరిపక్వతలో రాష్ట్రం ముందడుగు వేస్తోంది. ఐటీ, స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ రంగాల్లో తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరిస్తున్న కార్యాచరణలు రాష్ట్ర ఐటి రంగ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. పరిశ్రమలకు వేదికగా, యువతకు అవకాశాలుగా మారుతున్న ప్రభుత్వ ఐటీ విధానాలు ఇవన్నీ మంత్రి శ్రీధర్‌బాబు కెరటాల్లాంటి చర్యల ఫలితమే అంటున్నారు పరిశ్రమల వర్గాలు. ఐటి రంగాన్ని మరింత విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు టార్గెట్లతో, ప్రణాళికలతో ముందు కు సాగుతున్నామని.. తెలంగాణను టెక్నాలజీ కేంద్రంగా నిలబెట్టేందుకు నూతన ప్రయోగాలకు శ్రీకారం చుడుతున్నామని **ప్రజాపక్షం ప్రతినిధి**కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు.

**ప్రశ్న:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఐటి, పరిశ్రమలు అభివృద్ధి చెందాయా..?

**శ్రీధర్‌బాబు:** 2023 డిసెంబర్ నుండి 2025 మే వరకు రాష్ట్రం అనేక రంగాలలో పెట్టుబడులను ఆకర్షించి, ఉద్యోగ అవకాశాలను సృష్టించింది. తెలంగాణ రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమల శాఖ సిఎం రేవంత్‌రెడ్డి చొరవతో ముఖ్య పెట్టుబడులతో పాటు పలు విజయాలు సాధించాం.

**ప్రశ్న:** పరిశ్రమల వల్ల పెట్టుబడులు ఎన్ని వచ్చాయి..? ఎన్ని విదేశీ పరిశ్రమలు వచ్చాయి..? కొత్తగా వచ్చిన ఉద్యోగాలు ఎన్ని..?

**శ్రీధర్‌బాబు:** రాష్ట్రంలో రూ.35,820 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 141 దేశీయ, అంతర్జాతీయ కంపెనీల నుండి, ముఖ్యంగా ఔషధ, జీవశాస్త్ర, పరిశోధన రంగాలలో పెట్టుబడులు వచ్చాయి. వీటివల్ల 51,086 ప్రత్యక్ష ఉద్యోగాలు మరియు 1.5 లక్షల పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడ్డాయి.

**ప్రశ్న:** ఐటి రంగంలో పెట్టుబడులు ఎన్ని, ఇందులో కొత్తగా ఉత్పన్నమైన ఉద్యోగాలు ఎన్ని ?

**శ్రీధర్‌బాబు:** ఐటి రంగంలో రూ.6,000 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చాం. ఐటి, తయారీ రంగాలలో, ఫెడెక్స్, జెడ్ఎఫ్ ఫెడెక్స్, జెడ్ఎఫ్ లైఫ్‌టెక్, లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు పెట్టుబడులు పెట్టాయి. ఈ పెట్టుబడుల ద్వారా 5,200 ప్రత్యక్ష ఉద్యోగాలు, 18,000 పైగా పరోక్ష ఉద్యోగాలు ఏర్పడ్డాయి.

**ప్రశ్న:** దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో సాధించిన విజయాలు వివరించండి.

**శ్రీధర్‌బాబు:** దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో, రూ.40,232 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు కుదిరాయి. ఇందులో అదానీ గ్రూప్, జెఎస్‌డబ్ల్యూ, ఉబర్, అరాజెన్ లైఫ్ సైన్సెస్ వంటి కంపెనీలు ఉన్నాయి.

**ప్రశ్న:** తెలంగాణకు వచ్చిన ప్రముఖ కంపెనీల వివరాలు తెలపండి

**శ్రీధర్‌బాబు:** తెలంగాణకు వచ్చిన ప్రముఖ కంపెనీలో బాల్ బేవరేజ్ ప్యాకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్, రూ.700 కోట్ల పెట్టుబడి, 500 ఉద్యోగాలు. అలాగే కోకొకోలా.. పెద్దపల్లి జిల్లాలో బాట్లింగ్ యూనిట్ ఏర్పాటు. ఇక ఔషధ రంగం విస్తరణలో సనోఫీ, బిఎంఎస్, ప్రావిడెన్స్ కంపెనీ తీసుకువచ్చాం. డెంగ్యూ వాక్సిన్ ఉత్పత్తిలో టకేడా లైఫ్ సైన్సెస్, బయోలాజికల్ కంపెనీ, జీవశాస్త్ర రంగం లో పెట్టుబడుల్లో అమ్జెన్, జోయిటిస్, మెడ్ట్రానిక్ కంపెనీ, ఐటీ రంగంలో విస్తరణలో ఫెడెక్స్, కాగ్నిజెంట్, లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ కంపెనీలను తీసుకువచ్చాం. ఇక డేటా సెంటర్ విస్తరణలో అమెజాన్ రూ.60,000 కోట్ల పెట్టుబడి పెట్టింది. డేటా సెంటర్ ఏర్పాటులో సిటిఆర్ఎల్ఎస్ ఫాటాసెంటర్లు, సిఫై టెక్నాలజీస్ కంపెనీ రాగా, కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ ఉత్పత్తి కేంద్రం, బాటిల్ క్యాప్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేశాము.

**ప్రశ్న:** ఇతర అభివృద్ధి కార్యక్రమాలు ఏమైనా ఉన్నాయా.. ?

**శ్రీధర్‌బాబు:** చందానగర్‌లో 25 ఎకరాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఫార్మా హెల్త్‌కేర్ ఐటీ హబ్ ద్వారా 10,000 ప్రత్యక్ష ఉద్యోగాలు, 40,000 పరోక్ష ఉద్యోగాలు కల్పించాం. హైదరాబాద్ ఔషధ పరిశ్రమకు కేంద్రంగా అభివృద్ధి చెందేందుకు ఎఐ, డేటా అనలిటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రత్యేక విధానాలు రూపొందించడం జరిగింది.

**ప్రశ్న:** టి వర్క్ ద్వారా జిల్లాలలో యువతకు ఎలాంటి ఉపాధి కల్పిస్తున్నారు?

**శ్రీధర్‌బాబు:** టి వర్క్ ద్వారా ప్రతి జిల్లాల్లో యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ అకాడమీలు ఏర్పాటు చేస్తున్నాం. పదో తరగతి విద్యార్థులకు సైతం ఈ అకాడమీల ద్వారా రెడ్డి ల్యాబ్స్, దివీస్, హెటిరో తదితర కంపెనీలు యువతకు స్కిల్స్‌లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు సైతం కల్పిస్తున్నాయి. దేశంలోనే ఈ రకమైన విధానం కేవలం తెలంగాణలోనే ఉంది.

# నేడు రాజీవ్ యువవికాసం పథకానికి శ్రీకారం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో ఎప్పుడెప్పుడా అంటూ ఎదురుచూపులు చూస్తున్న పథకానికి నేడు శ్రీకారం చుట్టనున్నారు. సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావించి, రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రారంభిస్తారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 2న సిఎం ఎనుముల రేవంత్ లబ్ధిదారులకు రాజీవ్ యువవికాసం పథక పత్రాలు అందచేయనున్నారు. దీనితో పథకం ద్వారా లబ్ధి పొందే లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యువతను బిగ్ బిజినెస్‌మ్యాన్ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. మరి ఆ స్కీమ్ ఏంటి? కలిగే లబ్ధి ఏంటి? పూర్తి విషయాలు తెలుసుకుందాం. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మరో గొప్ప పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఎన్నో కలలు కని, వ్యాపార ఆలోచనలు ఉన్నా పెట్టుబడి తక్కువగా ఉండటంతో వెనుకబడిపోయిన లక్షలాది యువతకు ఆసరాగా మారబోతోంది రాజీవ్ యువ వికాసం పథకం. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది యువతకు ఆత్మనిర్భరత దిశగా మెరుగైన అవకాశాలు కలగనున్నాయి.

**పథకానికి భారీ స్పందన..**

ఈ పథకానికి భారీ స్పందన లభించింది. ఇప్పటికే 16.22 లక్షల మంది యువతీ, యువకులు దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాల నుంచి అధిక సంఖ్యలో అభ్యర్థులు ఉన్నారు. వారి కలలకు బాసటగా, పథకం ప్రారంభ దశలోనే రూ.6,250 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. జూన్ 2న తొలి విడతగా రూ.లక్ష లోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వనున్నారు. జూన్‌లో రూ.50 వేల నుంచి రూ.లక్ష లోపు లబ్ధిదారులకు ఇవ్వనున్నారు. జూలైలో రూ.లక్ష నుంచి రూ.2 లక్షలలోపు లబ్ధిదారులకు మంజూరు చేస్తారు. ఆగస్టులో రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు లబ్ధిదారులకు సెప్టెంబర్‌లోపు పథకాన్ని అమలు చేస్తారు.

**దశల వారిగా పథకం అమలుకు కార్యాచరణ..**

మొదటి దశలో జూన్‌లో 85,000 మంది లబ్ధిదారులకు రూ.650.00 కోట్లు సబ్సిడీ, రెండోదశలో జూలైలో 1,00,000 మందికి, రూ.1,000,00 కోట్లు సబ్సిడీ, ఆగస్టులో మూడవ దశలో 1,00,00 మందికి 1,500,00 సబ్సిడీ, సెప్టెంబర్‌లో నాలుగవ దశలో 1,00,234 మంది లబ్ధిదారులకు 1,600,50 కోట్లు సబ్సిడీ, మొత్తం 4,93, 234 మంది లబ్ధిదారులకు, రూ.6250.50 కోట్లు సబ్సిడీ ద్వారా రుణాలు ఇవ్వనున్నారు.




**సబ్సిడీ వివరాలు..**

రూ.50,000 వరకూ పూర్తిగా (100 శాతం), రూ.లక్ష వరకూ 90 శాతం, రూ.2 లక్షల వరకూ 80 శాతం, రూ.4 లక్షల వరకు 70 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేస్తారు. ఈ పథకం క్రమబద్ధంగా అమలు కానుంది. జూన్ 2 నుంచి 9వ తేదీ వరకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తారు. అనంతరం జూన్ 10 నుంచి 15వ తేదీ వరకూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. వీటిలో భాగంగా ఎంపికైన అభ్యర్థులకు ఎంట్రప్రెన్యూరియల్షిప్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ అందించేందుకు ప్రభుత్వం ఇప్పటికే అనేక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. జూన్ 16 నుంచి యూనిట్ల ప్రారంభోత్సవాల నిర్వహణకు సిద్ధమవుతున్నారు. గాంధీ జయంతి నాటికి అన్ని యూనిట్లు ప్రారంభం కావాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పథకం ద్వారా ప్రారంభం అయ్యే 5 లక్షల ఎంఎస్‌ఎంఈ యూనిట్లు రాష్ట్రానికి భారీగా ఉపాధిని అందించనున్నాయి. ప్రతి యూనిట్ సగటున 4.4 మందికి ఉపాధి కల్పిస్తుందన్న గణాంకాల ప్రకారం, మొత్తం 22 లక్షల ఉద్యోగాలు రాష్ట్రంలో సృష్టించబడతాయని అంచనగా ఉంది. ఇది తెలంగాణ రాష్ట్ర జీఎస్‌డీపిపై కూడా సానుకూల ప్రభావం చూపనుందని అధికారులు చెప్పుతున్నారు.

**లబ్ధిదారుల వివరాలు చూస్తే..**

ఈ పథకం ఎంత సముచితంగా రూపుదిద్దుకుందో స్పష్టమవుతుంది. మొత్తం లబ్ధిదారుల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాల అభ్యర్థులు 80 శాతం వరకు ఉన్నారు. వీరిలో బిసిలు 31.44 శాతం, ఎస్‌సిలు 29.36 శాతం, ఎస్‌టిలు 19.59 శాతం, 25 శాతం మహిళలకు, 5 శాతం దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించారు. తెలంగాణ ఉద్యమంలో, ఎస్‌సి వర్గీకరణ ఉద్యమంలో పాల్గొని అమరులైన కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. అప్పట్లో తిరస్కరించిన దరఖాస్తుదారుల్లో చాలామంది ఇప్పుడు రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకునే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది. ఈ పథకం విజయవంతంగా అమలైతే, రాబోయే సంవత్సరాల్లో తెలంగాణను స్వయం ఉపాధిలో దేశానికే ఆదర్శంగా నిలిపే అవకాశం ఉంది.

**రాజీవ్ యువ వికాసం – అర్హతలు**

వ్యవసాయేతర పథకాలకు జులై 1, 2025 నాటికి 21–55 ఏళ్ల మధ్య వయసు ఉండాలి.

వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత పథకాలకు 21–60 ఏళ్ల మధ్య ఉండాలి.

గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షికాదాయం రూ.1.5 లక్షలు, పట్టణాల్లో రూ.2 లక్షలు.

**రాజీవ్ యువ వికాసం రాయితీ వివరాలు..**

| యూనిట్ విలువ | రాయితీ | బ్యాంకు రుణం |
|---|---|---|
| రూ.50 వేల వరకు | 100 శాతం | సున్నా |
| రూ.50,001 రూ.1 లక్ష | 90 శాతం | 10 శాతం |
| రూ.1,00,001 రూ.2 లక్షలు | 80 శాతం | 20 శాతం |
| రూ.2,00,001 రూ.4 లక్షలు | 70 శాతం | 30 శాతం |

# జాతీయం

NATIONAL & GENERAL NEWS

## అసోంలో 81 మంది దేశ ద్రోహులు అరెస్టు

**గువహటి :** దేశ ద్రోహులు అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో ఇద్దరు వ్యక్తులు ఆదివారం అసోంలో అరెస్టు అయ్యారు. ఏప్రిల్‌లో ఫాల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత మొత్తం అరెస్టుల సంఖ్య 81కి చేరుకుందని ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ తెలిపారు. సోనిత్‌పూర్, కామ్రూప్ జిల్లాల నుండి ఒక్కొక్కరిని అరెస్టు చేసినట్లు శర్మ ఎక్స్‌లో పేర్కొన్నారు. 'పాక్ పట్ల సానుభూతి చూపినందుకు 81 మంది దేశ వ్యతిరేకులు ఇప్పుడు జైలులో ఉన్నారు... మా వ్యవస్థలు సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక పోస్టులను నిరంతరం ట్రాక్ చేసి చర్యలు తీసుకుంటున్నాయి' అని ఆయన జోడించారు. అంతకు ముందు, పహల్గామ్ ఉగ్రవాద దాడిలో పాకిస్థాన్, దాని సహకారాన్ని సమర్థించారనే ఆరోపణలపై ప్రతిపక్ష ఎఐయుడిఎఫ్ ఎమ్మెల్యే అమీనుల్ ఇస్లాంను దేశద్రోహ ఆరోపణలపై అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ పొందిన తర్వాత, ఇస్లాంను మళ్ళీ జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఎ) కింద అరెస్టు చేశారు. జమ్ముకశ్మీర్ ఉగ్రవాద దాడి తర్వాత 'పాకిస్థాన్ జిందాబాద్' నినాదం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శర్మ హెచ్చరించారు. ఏప్రిల్ 22న దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఒక ప్రధాన పర్యాటక ప్రదేశంలో ఉగ్రవాదులు దాడి చేశారు. 26 మంది మరణించారు.

## ఈశాన్య రాష్ట్రాల్లో వరద బీభత్సం

67 ఏళ్ల రికార్డ్ బ్రేక్ : 31 మంది మృతి

గువహిటిలో 67 ఏళ్ల తర్వాత రికార్డు స్థాయిలో ఒక్కరోజే 11 సెంటీ మీటర్లకుపైగా వర్షపాతం



**గువహటి:** ఈశాన్య రాష్ట్రాల్లో వరదలు బీభత్సం సృష్టించాయి. రెండు రోజుల వ్యవధిలో కురిసిన భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి 31 మంది మృతి చెందారు. గువహిటిలో 67 ఏళ్ల తర్వాత రికార్డు స్థాయిలో ఒక్కరోజే 11 సెంటీ మీటర్లకుపైగా వర్షపాతం నమోదైంది. 15 జిల్లాలపై వర్షప్రభావం ఉండగా సుమారు 78 వేల మంది ప్రభావితులయ్యారు. గత 48 గంటల్లో అసోం, అరుణాచల్ ప్రదేశ్‌లో తొమ్మిది మంది, మేఘాలయలో ఆరుగురు, మిజోరంలో ఐదుగురు, నాగాలాండ్, త్రిపురలో ఒకరు చొప్పున మరణించారు. అరుణాచల్‌లో కొండచరియలు విరిగిపడి వాహనంపై పడడంతో, ఆ వాహనం లోతైన లోయలో పడిపోయింది. అందులో ఉన్న ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. నలుగురు పిల్లలు, ఇద్దరు గర్భిణీ స్త్రీలు సహా మరణించిన వారు రెండు కుటుంబాలకు చెందినవారే. తూర్పు కామెంగ్ జిల్లాలోని బనాసెప్పా రోడ్డులో శుక్రవారం రాత్రి బాధితులు బనా నుండి తూర్పు కామెంగ్ జిల్లా హెడ్ క్వార్టర్స్ సెప్పాకు ప్రయాణిస్తుండగా ఈ ఘటన జరిగింది. అదే కొండచరియలో చిక్కుకున్న రెండవ ప్రయాణికుల వాహనం తృటిలో తప్పించుకుంది. కొండచరియలు విరిగిపడిన మరో సంఘటనలో రాష్ట్రంలోని దిగువ సుబన్సిరి జిల్లాలో ఇద్దరు కార్మికులు మరణించారు. మరో ఇద్దరు రక్షించబడ్డారు. జిరోకామ్లే రోడ్డుపై ఈ ఘటన జరిగింది. మిజోరాంలో, చాంఫాయి జిల్లాలో ఆకస్మిక వరదల కారణంగా మయన్మార్ నుండి ఐదుగురు శరణార్థులు కొట్టుకుపోయారు. తరువాత ఇద్దరు రక్షించినప్పటికీ మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో సంఘటనలో సెర్చిప్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి ఒక వ్యక్తి మరణించాడు. శుక్రవారం ఉదయం గోడ కూలిపోయిన సంఘటనలో మరొక వ్యక్తి మరణించాడు. లాంగ్టలై జిల్లాలో కూడా అనేక కొండచరియలు విరిగిపడ్డాయి. ఒక హోటల్, కొన్ని ఇళ్ళు కూలిపోయాయి. హోటల్ శిథిలాలలో ఇద్దరు వ్యక్తులు చిక్కుకుపోగా, వారిని సురక్షితంగా రక్షించారు. అసోంలోని గువహటి, గోలాఘాట్, లఖింపూర్‌లో మొత్తం తొమ్మిది మంది మృతి చెందినట్లు నివేదికలు అందాయి. వీరంతా కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదల కారణంగా మరణించారు. గువహటిలో ఆకస్మిక వరదలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. జనజీవనం స్తంభించిపోయింది. 15కి పైగా జిల్లాల్లో 78,000 మందికి పైగా నివాసితులు ప్రభావితమయ్యారు. మేఘాలయలో కొండచరియలు విరిగిపడటం, చెట్లు కూలిపోవడం, పిడుగులు పడటం, మునిగిపోవడం వంటి ప్రమాదాలలో ఆరుగురు మరణించారు. మణిపూర్‌లో కూడా కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించాయి. ఇంఫాల్ లోయలోని విస్తారమైన ప్రాంతాలు వర్షపునీటితో మునిగిపోయాయి. మణిపూర్, అసోంలోని కొన్ని నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి, ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని అనేక రాష్ట్రాలు అనవసర ప్రయాణాలను నివారించాలని, ఇంట్లోనే ఉండాలని అధికార యంత్రాంగం ప్రజలకు సూచించింది. వరద ప్రభావిత రాష్ట్రాల్లో సైన్యం, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు సహాయకచర్యలు చేపట్టాయి.

## సైనిక, విదేశాంగ విధాన వ్యూహంపై చర్చించాలి

వెంటనే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం అన్ని పార్టీలను, విశ్వాసంలోకి తీసుకోవాలి : కాంగ్రెస్



**న్యూఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్‌పై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ వాస్తవాలు వెల్లడించిన నేపథ్యంలో సైనిక, విదేశాంగ విధాన వ్యూహాన్ని చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ప్రభుత్వం అన్ని పార్టీలను, దేశాన్ని విశ్వాసంలోకి తీసుకోవాలని, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశ రక్షణ సంసిద్ధత, వ్యూహాన్ని చర్చించాలని కూడా పేర్కొంది. జనరల్ చౌహాన్ సింగపూర్‌లో ఏమి చెప్పారో ప్రధానమంత్రి లేదా రక్షణ మంత్రి అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్ష నాయకులకు తెలియజేయాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. సింగపూర్‌లోని అన్ని ప్రదేశాలలో ఆపరేషన్ సిందూర్ గురించి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ కొన్ని ముఖ్యమైన ప్రకటనలు చేశారు. ప్రధానమంత్రి లేదా రక్షణ మంత్రి ముందుగా ప్రతిపక్ష నాయకులకు అఖిలపక్ష సమావేశంలో వివరించి ఉంటే బాగుండేదన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పెద్ద వ్యూహాత్మక విదేశాంగ విధానం, ఆర్థిక సమస్యలను చర్చించడానికి పార్లమెంటును వెంటనే సమావేశపరచాలనే వాదనను జనరల్ చౌహాన్ ప్రకటనలు బలపరుస్తాయి' అని రమేష్ పిటిపికి చెప్పారు. శనివారం, సింగపూర్‌లో జనరల్ చౌహాన్ మాట్లాడుతూ, పాకిస్తాన్‌తో ఇటీవలి జరిగిన సైనిక ఘర్షణల్లో విమానాలను కోల్పోయిన తర్వాత భారతదేశం వ్యూహాలను సరిదిద్దుకుందని, పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లి దాడి చేసిందని అన్నారు. ఆరు భారతీయ జెట్‌లను కూల్చివేసినట్లు ఇస్లామాబాద్ చేసిన వాదన పూర్తిగా అవాస్తవమని ఆయన తోసిపుచ్చారు. కాగా, సింగపూర్‌లో సిడిఎస్ వాస్తవాలు చెప్పడం ఆందోళన కలిగించే అంశమని రమేష్ అన్నారు. ప్రధానమంత్రి ప్రతిపక్ష నాయకులకు ఎందుకు వివరించలేకపోయారని జనరల్ చౌహాన్ ప్రకటనలను ప్రస్తావిస్తూ ప్రశ్నించారు. ఈ ప్రయోజనం కోసమే తాము అఖిలపక్ష సమావేశాలు, పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని డిమాండ్ చేస్తున్నామని ఉద్ఘాటించారు. కార్గిల్ యుద్ధం తర్వాత భారతదేశ రక్షణ సంసిద్ధతపై ఏర్పాటు చేసిన తరహాలో ప్రత్యేక సమీక్ష కమిటీ వేయాలన్న డిమాండ్‌ను కూడా పునరుద్ఘాటించారు. కార్గిల్ యుద్ధం ముగిసిన మూడు రోజుల తర్వాత, అప్పటి ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తండ్రి నేతృత్వంలో కార్గిల్ సమీక్ష కమిటీని ఏర్పాటు చేశారని, ఆ నివేదికను తరువాత పార్లమెంటులో ప్రవేశపెట్టి చర్చించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం అధిపతి పవన్ ఖేరా కూడా ఈ అంశాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, అందరినీ విశ్వాసంలోకి తీసుకుని చర్చించాలని సూచించారు. అమెరికా కాల్పుల విరమణ ప్రకటించగానే, నాయకులు ఆపరేషన్ సిందూర్ గురించి చర్చించడానికి విదేశాలకు వెళ్లారని, అయితే ప్రశ్నలకు ఎవరు సమాధానం చెబుతారు? సమాధానాలు సాయుధ దళాల నుండి కాదు, ప్రభుత్వం నుండి రావాలి అని ఆయన పేర్కొన్నారు. సాయుధ దళాలు పటిష్టంగా ఉన్నాయని, వారు అవసరమైనది చేశారని, కానీ ఏ ఒత్తిడితో కాల్పు విరమణ ఒప్పందం కుదిరిందని ఖేరా ప్రశ్నించారు. పహల్గామ్ దాడి ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నారు? కాల్పుల విరమణకు పరిస్థితులు ఏమిటి? సిడిఎస్ చెప్పినది దిగ్భ్రాంతికరంగా ఉందని, ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని ఖేరా ప్రభుత్వానికి అనేక ప్రశ్నలు సంధించారు. సైనిక పోరాటంపై ప్రజలకు సమగ్ర సమాధానం అవసరమని రాజ్యసభలో కాంగ్రెస్ ఉప నాయకుడు ప్రమోద్ తివారీ కూడా పేర్కొన్నారు. భారత్–పాకిస్థాన్ వివాదంపై ప్రభుత్వం దేశాన్ని తప్పుదారి పట్టిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శనివారం ఆరోపించారు. భారత్ రక్షణ సంసిద్ధతను స్వతంత్ర నిపుణుల కమిటీ సమగ్రంగా సమీక్షించాలని తమ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.

## మా కుటుంబంలో చిచ్చు పెట్టేందుకు కుట్ర

లాలూ పెద్దకుమారుడు తేజ్ ప్రతాప్




**పాట్నా :** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి)లో ఇటీవల కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. పార్టీ నుంచి తన పెద్ద కుమారుడు, మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్‌ను బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ అధినేత లాలూ ప్రసాద్ ప్రకటించిన సంగతి తెలిసిదే. వీటిపై తేజ్ ప్రతాప్ మౌనం వీడారు. తనకు, తన తమ్ముడు తేజస్వీ యాదవ్ మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 'మా మధ్య చీలిక వస్తుందని కలలు కంటున్న వారు ఎన్ని కుట్రలు చేసినా విజయం సాధించలేరు. వాటన్నింటినీ త్వరలోనే బయటపెడుతా. అన్నివేళలా తోడుగా ఉంటాననే భరోసాను నీకు (తేజస్వీని ఉద్దేశిస్తూ) ఇస్తున్నా. అమ్మా, నాన్నలను జాగ్రత్తగా చూసుకో. జైచంద్ లాంటి వాళ్లు ఇంట్లో, బయట ఉన్నారు' అని తేజ్ ప్రతాప్ పేర్కొన్నారు. అంతకుముందు లాలూ, రబ్రీదేవీలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో స్పందించిన తేజ్ ప్రతాప్.. జైచంద్ వంటి వారు తనపై కుట్రలు చేశారని ఆరోపించారు. తల్లిదండ్రుల ప్రేమ, విశ్వాసం మాత్రమే తనకు కావాలని, మరేదీ వద్దని చెప్పారు. తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నానంటూ తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో పెట్టిన ఓ పోస్టు సామాజిక మాధ్యమాల్లో ఇటీవల వైరల్‌గా మారింది. అనుష్క అనే మహిళతో గత 12 ఏళ్లుగా రిలేషన్‌లో ఉంటున్నాన్నది దాని సారాంశం. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్... పార్టీ నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరించడంతోపాటు తమ కుటుంబంలోనూ తేజ్ ప్రతాప్‌కు స్థానం లేదని ప్రకటించారు.


## 3 వేలకుపైగా 'కొవిడ్' కేసులు



**న్యూఢిల్లీ :** దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం జూన్ 1న ఉదయం 8గంటల వరకు దేశ వ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 3,758కి పెరిగింది. వీటిలో అత్యధికంగా కేరళలోనే 1400 కేసులు ఉండగా.. మహారాష్ట్రలో 485, ఢిల్లీ 436, గుజరాత్ 320, పశ్చిమ బెంగాల్ 287, కర్ణాటక 238, ఆంధ్రప్రదేశ్ 23, తెలంగాణ 3 చొప్పున.. ఇలా పలు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తంగా 3758 యాక్టివ్ కేసులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే, ఈ ఏడాది కొవిడ్ సంబంధిత మరణాలు 28కి చేరాయి. కొవిడ్ మళ్లీ వ్యాప్తి చెందుతుండటంపై ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల స్పందించింది. వ్యాప్తిలో ఉన్న ఎల్ఎఫ్ 7, ఎన్‌బి.1.8.1 సబ్ వేరియంట్లను పర్యవేక్షణలో ఉన్న వేరియంట్లుగా వర్గీకరించింది. పలు దేశాల్లో విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న ఎన్‌బి.1.8.1 వేరియంట్‌తో ఇన్ఫెక్షన్ల వ్యాప్తి, ఆస్పత్రుల్లో చేరికలు ఒకేసారి పెరుగుతున్నా.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఇతర వేరియంట్లతో పోలిస్తే ఇది తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుందన్న సూచనలు ఏమీ లేవని మే 23న పేర్కొంది. ఇప్పటికే ఆమోదం పొందిన కొవిడ్ వ్యాక్సిన్లు ఈ వేరియంట్ లక్షణాలు, ప్రభావాన్ని కట్టడి చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని భావిస్తున్నట్లు తెలిపింది. మరో వైపు, ఐసిఎంఆర్ వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో జీనోమ్ సీక్వెన్సింగ్ నమూనాల ద్వారా ఈ కొత్త వేరియంట్లు ఒమిక్రాన్ జాతికి చెందిన ఉప రకాలుగా తేలింది. 2022లో ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ శరవేగంగా విస్తరించడానికి ఒమిక్రాన్ కారణమన్న విషయం తెలిసిందే. అయితే, ఎల్ఎఫ్ 1, ఎక్స్ఎఫ్‌జి, జివిఎన్ 1, ఎన్‌బి. 1.8.1 వంటి వేరియంట్లను మన దేశంలో గుర్తించగా.. వీటిలో మొదటి మూడు వేరియెంట్లే ప్రబలంగా ఉన్నట్లు ఐసిఎంఆర్ చీఫ్ రాజీవ్ బహల్ ఇటీవల తెలిపారు. కొవిడ్ కేసుల పెరుగుదలపై ఇటీవల రాజీవ్ బెహల్ పిటిఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. తొలుత దక్షిణ భారతదేశం నుంచి నమోదైన కేసులు.. ఆ తర్వాత పశ్చిమం నుంచి, ఇప్పుడేమో ఉత్తర భారతం నుంచి వస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులన్నింటినీ ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ ద్వారా మోనిటరింగ్ చేస్తున్నామన్నారు. ప్రస్తుతానికి ఈ ఇన్ఫెక్షన్ల తీవ్రత తక్కువగా ఉందన్న ఆయన.. ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎప్పుడైనా ఇన్ఫెక్షన్లు పెరిగితే.. మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వైరస్ వ్యాప్తి ఎంత మేరకు ఉంది అనేది మొదట చూడాలి. గతంలో కొవిడ్ 19 వచ్చినప్పుడు కేసులు రెండు రోజుల్లోనే రెట్టింపు కావడం మనం చూశాం. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇక రెండోది, కొత్త వేరియంట్లు రోగనిరోధక శక్తిపై ఏమేరకు ప్రభావం చూపుతున్నాయనేది చూడాలి. మూడోది, వైరస్ తీవ్రత ఎంతో చూడాలి. గతంతో పోలిస్తే.. ఈ వేరియంట్‌లో అంత తీవ్రత కనబడటంలేదు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదుగానీ, అప్రమత్తంగా, సర్వసన్నద్ధతతో ఉండాలి అని సూచించారు.

## బ్రిక్స్ 11వ పార్లమెంటరీ సమావేశాల కోసం బ్రెజిల్‌కు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా


జూన్ 3నుంచి 5వరకు జరిగే బ్రసీలియా సమావేశాలలో భారత ప్రతినిధి బృందానికి సారథ్యం



**న్యూఢిల్లీ :** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆదివారం రాజకీయ, ఆర్థిక పరస్పర సహకారం కోసం జాతీయ ఆర్థికవ్యవస్థలతో ఏర్పాటైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా (బ్రిక్స్) 11వ పార్లమెంటరీ ఫోరమ్‌లో పాల్గొనేందుకు బ్రెజిల్ బయల్దేరి వెళ్లారు. బహుళ పాక్షిక శాంతి, భద్రతా నిర్మాణంపై ఆయన తన అభిప్రాయాలను ఫోరమ్ ముందు వ్యక్తీకరించనున్నారు. తొలుత 4దేశాలతో 'బ్రిక్'గా 2009, జూన్ 16న ఆవిర్భవించిన 'బ్రిక్' ఫోరమ్, ఆ తర్వాత సౌత్‌ఆఫ్రికాను కూడా చేర్చుకోవడంతో 'బ్రిక్స్'గా అవతరించింది. అయితే ఇప్పుడు బ్రిక్స్‌లో 10 సభ్యదేశాలు ఉన్నాయి. ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సభ్య దేశాలుగా మారడంతో 'బ్రిక్స్'సంఖ్య 10కి చేరింది. బ్రసీలియాలో జూన్ 35వరకు బ్రిక్స్ 11వ పార్లమెంటరీ ఫోరమ్ జరుగనున్నది. దీనిలో పాల్గొననున్న ప్రతినిధి బృందానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నాయకత్వం వహించనున్నారు. ఈ ఫోరమ్‌లో బ్రిక్స్ సభ్యదేశాలతో పాటు ఆహ్వానించబడిన దేశాల పార్లమెంట్ల అధ్యక్ష అధికారులు పాల్గొంటారు. మరింత సమగ్రమైన, స్థిరమైన, ప్రపంచపాలన నిర్మాణాన్ని అందించడంలో బ్రిక్స్ పార్లమెంట్ల పాత్ర కీలకంగా ఉండాలన్నదే బ్రిక్స్ ఏర్పాటులోని ప్రధాన సారాంశం.అయితే తాజాగా ఈ బ్రిక్స్ గ్రూప్ 11దేశాల ప్రాతినిథ్యంతో కూడిన బ్రిక్స్ 11వ పార్లమెంటరీ ఫోరమ్ సమావేశాలను బ్రసీలియాలో జరుపుకోబోతున్నారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా, సౌదీ అరేబియా, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్‌లు ఈ 11వ పార్లమెంటరీ ఫోరానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఇంటర్‌పార్లమెంటరీ యూనియన్ (ఐపియు) ప్రసిడెంట్ తులియా అక్సన్తె సాటే ఈ ఫోరమ్ సమావేశాలలో పాల్గొనేందుకు బెలారస్, రష్యా, కజకిస్తాన్, క్యూబా, నైజీరియా, మలేషియా, థాయ్‌లాండ్, ఉగాండా, ఉజ్బెకిస్తాన్ నుంచి ప్రిసైడింగ్ అధికారులను కూడా ఆహ్వానించారు.లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా 'ఇంటర్‌పార్లమెంటరీ కోఆపరేషన్ ఫర్ రెస్పాన్సిబుల్ అండ్ ఇంక్లూసివ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్' ఫోరమ్‌లో, 'బ్రిక్స్ పార్లమెంట్స్ యునైటెడ్ ఫర్ ది రిఫార్మ్ ఆఫ్ దాఇ మల్టీలేటరల్ పీస్ అండ్ సెక్యూరిటీ ఆర్కిటెక్చర్' అంశాలపై ఫోరమ్‌లో ప్రసంగించనున్నారు.ప్రతినిధి బృందంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, రాజ్యసభ సభ్యుడు సురేంద్ర సింగ్ నగర్, లోక్‌సభ సభ్యులు విజయ్ బాఘెల్, వివేక్ ఠాకూర్, శబరి బైరెడ్డి ఉన్నారు. లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్, రాజ్యసభ సెక్రటరీ జనరల్ పిసి.మోడీ ఇరువురూ ఈ ప్రతినిధి బృందంలో భాగంగా ఉన్నారు. ఈ సందర్భంగా ఈ ఫోరమ్‌లో పాల్గొంటున్న పార్లమెంట్ల ప్రిసైడింగ్ ఆఫీసర్లతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించబోతున్నారు.

## ప్రగల్భాలు మాని.. శత్రువుపై దృష్టి పెట్టాలి


మోదీకి ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హితవు



**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆపరేషన్ సిందూర్ తర్వాత బహిరంగసభల్లో చేస్తున్న ప్రసంగాలపై కాంగ్రెస్ పార్టీ విమర్శల బాణాలను సంధించింది. ప్రధాని మోదీ తన స్వీయ ప్రగల్భాలకు బదులు శత్రువుపై దృష్టి పెట్టాలని హితవు పలికింది. అంతేకాకుండా ఆయన తనకు తానుగా ఎన్నికల ప్రచారం నుంచి తప్పుకుంటే మంచిదని సూచించింది. మోదీ ప్రకటనలు అన్నింటికీ నేను స్పందించదల్చుకోలేదు అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఆయన ఆదివారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈ విమర్శలు సంధించారు. 'కానీ నేను ఆయనకు ఒకే ఒక్క అభ్యర్థనను చేయదల్చుకున్నాను. పదవిలో ఉన్నవారు కొన్ని సార్లు నోరును మూసుకోవాల్సిన అవసరం ఉంది' అని చెబుతున్నానని ఖర్గే తెలిపారు. ప్రధానమత్రి ఇటీవలి బహిరంగ ప్రకటనలు సహా రాజకీయ కార్యకలాపాలను ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. 'మోదీ ప్రస్తుతం తాత్కాలికంగా ఎన్నికల ప్రచారం నుంచి వెనక్కి తగ్గాలి. మోదీ తన ఎన్నికల ప్రచారం నుంచి వైదొలిగి దేశం మీద దృష్టి పెడితే బాగుంటుంది.దేశంలో ఏమి జరుగుతున్నది అనే విషయాన్ని ప్రధాని అర్థం చేసుకున్న తర్వాతే మాట్లాడితే చాలా బాగుంటుంది'అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో నాకు ఏమీ వ్యక్తిగత విభేదాలు లేవని ఆయన స్పష్టంచేశారు. నాకంటే గొప్పోడు ఎవరూ లేనట్లుగా నరేంద్ర మోదీ స్వీయ ప్రగల్భాలు పలుకుతున్నారు. మా పూర్తి మద్దతు సాయుధ బలగాలకే ఉంటుంది అని మల్లికార్జున్ ఖర్గే చెప్పారు. ఇంతకుముందు ప్రధాని మోదీ వ్యాఖ్యలను ఆయన ప్రస్తావిస్తూ మిలిటరీకి పూర్తి స్వేచ్ఛను ఇచ్చానని చెప్పారాయన. అయితే ఆయన ఆర్మీకే పూర్తి స్వేచ్ఛ ఇచ్చినప్పుడు తానే చేశానని ఆయన ఎందుకు గొప్పలు చెప్పుకుంటున్నారని ఖర్గే ధ్వజమెత్తారు. స్వీయ ప్రగల్భాలు మంచిది కాదని హితవు ఖర్గే హితవు చెప్పారు. సున్నితమైన సమయాలలో రాజకీయ సంయమనం పాటించడం ఎంతో అవసరమని ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే నొక్కిచెప్పారు. ప్రస్తుతం పరిస్థితి సాధారణంగా ఉన్నదని మాత్రం మేం చెప్పదల్చుకోలేదని ఆయన స్పష్టం చేశారు. మన ఆర్మీ ఉన్నంత కాలం మనం అందరం సురక్షితంగానే ఉంటామని, అందుకే కాంగ్రెస్ పార్టీ సాయుధ బలగాలకు మద్దతుగా నిలుస్తున్నదని ఖర్గే చెప్పారు

## చాలు..చాలు ఆరోపణలు ఆపండి

ఐక్యరాజ్యసమితి ప్లీనరీ సెషన్‌లో పాక్‌కు భారత్ హెచ్చరిక



**న్యూఢిల్లీ :** సరి'హద్దు'లు మీరి విరామం లేకుండా ఉగ్రవాద చర్యలకు పాల్పడటం ద్వారా సింధు జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్ ఇక ఇతరులపై ఆరోపణలు చేయడం మానుకోవాలని భారత ప్రభుత్వం హెచ్చరిక చేసింది. పాకిస్థాన్ భూభాగంమీద పెంచిపోషించిన అసంబద్ధమైన సరిహద్దు ఉగ్రవాదం సింధు నదీ జలాల ఒప్పందం అమలుకు ఆటంకంగా మారిందని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. తజికిస్థాన్‌లోని దుషన్‌బే హిమనీ నదాలపై గడచిన శుక్రవారం నాడు జరిగిన ఐక్యరాజ్యసమితి మొదటి ప్లీనరీ సమావేశంలో భారత పర్యావరణ మంత్రిత్వశాఖ సహాయమంత్రి కీర్తీ వర్థన్ సింగ్ మాట్లాడుతూ,సరిహద్దుల్లోంచి ఉగ్రవాదాన్ని ఎగుమతి చేయడం ద్వారా పాకిస్థాన్ దేశమే తనంతట తానుగా సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించిందని స్పష్టం చేశారు. ''ఈ వేదికను పాకిస్థాన్ దుర్వినియోగం చేసింది, ఈ ప్లీనరీ సమావేశంలోని అంశాలతో సంబంధం లేకపోయినప్పటికీ చాలా అసంబద్ధంగా సింధు జలాల ఒప్పందాన్ని ప్రస్థావించి వేదికను దుర్వినియోగం చేయడం ద్వారా భారత్‌ను భయపెట్టాలని, ఆందోళనకు గురిచేయాలని పాకిస్థాన్ ప్రయత్నం చేసింది'' అని కీర్తీ వర్థన్ గట్టి సమాధానం చెప్పారు.

సింధునదీ జలాల ఒప్పందంపై సంతకాలు జరిగిన తర్వాత ఇప్పటికి పరిస్థితుల్లో గణనీయమైన మౌలిక మార్పులు సంభవించాయనీ ఈ మార్పులు ఎవరూ కాదనలేని, తిరుగులేని వాస్తవాలని మంత్రి కీర్తీ వర్థన్ సింగ్ ప్లీనరీ సమావేశంలో చెప్పారు. పరిస్థితులకు, ఇరుదేశాల బాధ్యతలకు అనుగుణంగా సింధునదీ జలాల ఒప్పందాన్ని పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.సాంకేతిక పరమైన అడ్వాన్స్‌మెంట్, భౌగోళికపరమైన మార్పులు,వాతావరణ మార్పులు వంటి అనేక అంశాలు కొత్తగా తెరమీదకు వచ్చాయనీ, ఇప్పుడు సరిహద్దు ఉగ్రవాదం బెడద కొనసాగుతున్నందువల్ల వీటన్నింటినీ దృష్టిలోపెట్టుకుని ఈ మార్పులకు అనుగుణంగా సింధు నదీ జలాల ఒప్పందాన్ని పునఃసమీక్షించాల్సిన ఆవశ్యకత ఉందని ఉద్ఘాటించారు. ఈ ఒప్పందంలోని పీఠికలో ఎన్నో కీలకమైన విషయాలు ఉన్నాయని ఆయన గుర్తుచేస్తూ, పరస్పర ప్రయోజనాలను కాపాడుకునేందుకు కాలక్రమేణా ఏర్పడిన పరస్పర విశ్వసనీయత, మైత్రీబంధం స్ఫూర్తి వంటి అనేక అంశాలపై ఒప్పందం ఆధారపడి ఉంటుందని పీఠిక స్పష్టం చేసిందని మంత్రి గుర్తుచేశారు. అందువల్ల రెండు దేశాలమధ్య ఒప్పందం అమలు చేయడానికి కాలగతిలో క్రమంగా ఏర్పడే పరస్పర విశ్వాసం ఎంతో ముఖ్యమైనదని స్పష్టం చేశారు. ''ఒప్పందంలో ఈ విషయాలు ఉన్నప్పటికీ కూడా పాకిస్థాన్ విరామం లేకుండా ద్వేషభావంతో సరిహద్దుల్లోంచి ఉగ్రవాదాన్ని భారత్‌పైకి ఉసిగొల్పిందని, ఒప్పందాన్ని దుర్వినియోగం చేసుకుని అందులో పేర్కొన్న నిబంధనలను ఉల్లంఘించిందని కీర్తీ వర్థన్ సింగ్ ఐక్యరాజ్యసమితి ప్లీనరీ సమావేశంలో అందరికీ భారత్ వైఖరిని తెలియజేశారు.సింధునదీజలాల ఒప్పందం భారత్–పాకిస్థాన్ దేశాలమధ్య 1960లో జరిగింది. ప్రపంచ బ్యాంకు కూడా ఈ ఒప్పందంపై సంతకం చేసింది. ఐక్యరాజ్యసమితి ప్లీనరీ సమావేశానికి సమితిలోని 80 సభ్యదేశాలకు చెందిన 2,500 మంది ప్రతినిధులతోపాటు 70 అంతర్జాతీయ సంస్థలు పాల్గొన్నాయి. మూడురోజులపాటు జరిగిన ఈ ప్లీనరీ సమావేశం శనివారంనాడు ముగిసింది.

### ఒప్పందాన్ని ఆయుధంగా మార్చుకుంటే సహించం:షరీఫ్

సింధునదీ జలాల ఒప్పందాన్ని ఒక ఆయుధంగా మార్చుకుంటే సహించేదిలేదని పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ భారత్‌కు హెచ్చరించారు. హిమనీనదాల పరిరక్షణపై ఐక్యరాజ్యసమితి మొట్టమొదటిసారి నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో శుక్రవారం నాడు షరీఫ్ మాట్లాడుతూ, ఒక ఆయుధంలా మార్చుకుని ఒప్పందాన్ని రద్దుచేస్తే సహించబోమన్నారు. ఒప్పందాన్ని రద్దు చేసి పాకిస్థాన్‌లో ఉన్న 24 కోట్ల మంది ప్రజల జీవితాలను తమ రాజకీయ ప్రయోజనాలకోసం ప్రమాదంలోకి నెట్టేసి హద్దుమీరితే చూస్తూ ఊరుకోమన్నారు. ''భారతదేశం ఏకపక్షంగా, అక్రమంగా సింధునదీ జలాల ఒప్పందం అమలును రద్దుచేసింది. సింధునదీ పరీవాహక జలాలను పరస్పరం పంచుకోవాలి, ఇది చాలా విచారించదగిన విషయం'' అని షెహబాజ్ షరీఫ్ చెప్పినట్లు పాకిస్థాన్ దినపత్రిక 'డాన్' వెల్లడించింది. పాకిస్థాన్ కేంద్రంగా చేసుకుని పనిచేస్తున్న నిషేధిత లష్కరే తోయిబా ఉగ్రవాదులు ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్ సమీపంలో దాడిచేసి 26 మంది పర్యాటకులను మతం ప్రాతిపదికపై గుర్తించి కాల్చి చంపారు. దీంతో పాకిస్థాన్ దుష్ప్రవర్తనను అడ్డుకునేందుకు భారత ప్రభుత్వం అనేక దండనాత్మక చర్యలు తీసుకుంది. ఈ దండనాత్మక చర్యల్లో భాగంగా సింధు నదీ జలాల ఒప్పందాన్ని కూడా రద్దుచేసింది.దీనిని పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

## ఆ ఉపాధ్యాయుడిని విడుదల చేస్తున్నాం

విద్యార్థిని తిట్టడంతో ఆత్మహత్య చేసుకున్న కేసులో గురువుకు 'సుప్రీమ్' ఊరట

విడుదలకు నిరాకరించిన మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులను 'బెంచ్' కొట్టివేత

**న్యూఢిల్లీ :** ఒక విద్యార్థిని దూషించి ఆత్మహత్యకు కారకుడయ్యాడనే అభియోగాన్ని ఎదుర్కొంటున్న ఒక నిందితుడిని సుప్రీంకోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. నిందితుడు ఒక పాఠశాలతో పాటు హాస్టల్ ఇన్‌చార్జిగా కూడా ఉన్నాడు. మరొక విద్యార్థి ఫిర్యాదుతో అతడు ఒక విద్యార్థిని తిట్టడంతో తన గదిలోకి వెళ్లిన ఆ విద్యార్థి తనకు తానే ఉరివేసుకుని చనిపోయాడు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అహ్సనద్దీన్ అమానుల్లా, ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణ సందర్భంగా మాట్లాడుతూ తిట్టడంతో ఇంతటి విషదానికి పాల్పడతారని ఏ ఒక్కరూ ఊహించి ఉండరని తెలియజేసింది. భారత శిక్షాస్మృతిలోని 306 సెక్షన్ కింద దూషించిన ఉపాధ్యాయుడిని విడుదల చేయడానికి నిరాకరించిన మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ విషయాన్ని పూర్తిగా పరిశీలించిన తర్వాత, ఈ కేసులో జోక్యం చేసుకోవడం సముచితం అని మేం భావిస్తున్నాం. 'ఒక విద్యార్థి ఫిర్యాదు ఆధారంగానే తాను ఆ విద్యార్థిని తిట్టడం జరిగిందని అప్పీల్‌దారు సరిగ్గానే సమర్పించినట్లుగా భావిస్తున్నాం. తిట్టినందువల్ల విద్యార్థి తన ప్రాణాలు తీసుకుంటాడని ఏ ఒక్కరూ, ఇంత విషాదం సంభవిస్తుందని ఏ సాధారణ వ్యక్తి కూడా ఊహించి ఉండదు' అని ధర్మాసనం తెలిపింది.'ఆత్మహత్య చేసుకోవడానికి ముందు ఆ విద్యార్థిపై మరొక విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పరిష్కార చర్యలు చేపట్టడంలో భాగంగా ఆ విద్యార్థిని ఉపాధ్యాయుడు తిట్టడం అనేది చాలా తక్కువ విషయంగానే భావిస్తున్నాం' అని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ కోర్టు పరిగణించబడిన అభిప్రాయం ప్రకారం, అటువంటి ఆమోదయోగ్యమైన వాస్తవ స్థానం కింద, అప్పీల్‌దారుడికి ఎటువంటి కారణం (తప్పు జరిగిందనే జ్ఞానం) ఉండకూడదని, మరణించిన వ్యక్తి ఆత్మహత్య ఆత్మహత్య తగ్గింపు విషయానికి వస్తే ఇంకా చాలా తక్కువేనని ధర్మాసనం చెప్పింది. మరొక విద్యార్థి ఫిర్యాదు మేరకు తప్పుచేసిన విద్యార్థిని తాను మందలించడం అనేది సమర్థనీయమేనని, ఎందుకంటే ఆ విద్యార్థి మరోసారి తప్పును పునరావృతం చేయకుండా మందలించడం జరిగిందని ఉపాధ్యాయుడు, హాస్టల్ ఇన్‌చార్జి తన న్యాయవాది ద్వారా విన్నవించడం జరిగింది. హాస్టల్‌లో శాంతిని, ప్రశాంతతను కాపాడటానికి తాను సంరక్షుడి హోదాలో మందలించడం మాత్రమే చేశానని వాదించాడు. మరణించిన విద్యార్థికి, తనకు మధ్య ఎలాంటి వ్యక్తిగత విభేదాలు లేవని తన పిటిషన్ ద్వారా స్పష్టం చేశాడు.



# ప్రపంచం
WORLD NEWS

## రష్యాలో రెండు వంతెనలు పేల్చివేత: ఏడుగురు మృతి



**మాస్కో :** రష్యాలో స్వల్ప వ్యవధిలో రెండు వంతెనలు కుప్పకూలాయి దీనిని ఉగ్రవాద పేలుడు చర్యగా భావిస్తున్నారు. బ్రయాన్స్క్ ప్రాంతంలో, ఉక్రేన్ సరిహద్దుల్లో రైల్వే ట్రాక్ పైనుండి వెళ్ళే రెండు రోడ్ బ్రిడ్జి ధ్వంసం అయ్యాయి. రెండు రైళ్లు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు మరణించారు. 71 మంది గాయపడ్డారు. టాస్ వార్తాసంస్థ ఆదివారంనాడు ఈ విషయం వెల్లడించింది. రోడ్డు బ్రిడ్జి శనివారం రాత్రి 8.20 గంటలకు కూలిపోయింది. మరో బ్రిడ్జ్ ఆదివారం తెల్లవారుజామున కూలిపోయింది దీనిపై రష్యా రవాణా దర్యాప్తు సంస్థ దర్యాప్తు ప్రారంభించింది.

# షేక్ హసీనాను తీసుకురండి

### బంగ్లా దర్యాప్తు అధికారులకు ఐసిటి ఆదేశం



**ఢాకా:** మానవహత్యాకాండకు పాల్పడిన కేసులో పదవీచ్యుతురరాలైన బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనాతోపాటు ముగ్గురిని ఈనెల 16వ తేదీన తమ ఎదుట హాజరుపరచాలని బంగ్లాదేశ్ దర్యాప్తు అధికారులకు ఆ దేశ ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రైబ్యునల్ (ఐసిటి) ఆదివారం నాడు ఆదేశించింది. హసీనాతో పాటు బంగ్లాదేశ్ హోంశాఖ మాజీ మంత్రి అసదుజ్జామల్ ఖాన్ కమల్, మాజీ పోలీస్ డైరెక్టర్ జనరల్ చౌధుర్ అబ్దుల్లా అల్ మమ్‌లను కూడా తమ ముందు తెచ్చి నిలబెట్టాలని ఐసిటి ఆదేశించింది. దర్యాప్తు అధికారులు దాఖలు చేసిన ఛార్జిషీటును ఐసిటి ఆమోదించింది. వారిని రాబోయే 15 రోజుల తర్వాత తమ ముందు నిలబెట్టాలని కోరింది. గత ఏడాది జులైనెలలో హసీనా ప్రభుత్వం మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్ర నేరాలకు పాల్పడిందని, చట్టవిరుద్ధంగా అనేకమందిని హతమార్చిందని, 2013లో కూడా హఫజత్ ఏ ఇస్లాం ర్యాలీలో అనేకమందిని అన్యాయంగా చంపారని దర్యాప్తు అధికారులు చేసిన ఆరోపణల పత్రాన్ని ఐసిటి సమ్మతించి పై ఉత్తర్వులు జారీ చేసింది. దర్యాప్తు సంస్థ మే 12వ తేదీన తన నివేదికను ఐసిటికి సమర్పించింది. ఐసిటి ఆ నివేదికను అధ్యయనం చేసి సమ్మతించి ఈ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతోపాటు హసీనా, ఆమె కుటుంబ సభ్యులపై మరో రెండు కేసులు కూడా నమోదయ్యాయి.హసీనా ప్రభుత్వం జులైలో 1500 మందిని చట్టవిరుద్ధంగా చంపారనీ,25,000 మంది గాయపడగా, లెక్కలేనంతమందిని దారుణంగా హింసించారనీ దర్యాప్తు అధికారులు ఆరోపణ పత్రంలో పేర్కొన్నారు.

# తైవాన్ మా అంతర్గత సమస్య, జోక్యం చేసుకోవద్దు

### అమెరికాకు చైనా హెచ్చరిక




**బీజింగ్ :** నిప్పుతో చెలగాటం ఆడొద్దని అమెరికాకు చైనా హెచ్చరిక చేసింది. దక్షిణ చైనా సముద్రంలో తైవాన్ సమస్యను అమెరికా భూతద్దంలో చూపిస్తోందని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ఆదివారంనాడు విమర్శించింది. అమెరికా చెబుతున్న "చైనా బెదిరింపు సిద్ధాంతం" వ్యాఖ్యలు పూర్తిగా రెచ్చగొట్టేవిగా ఉన్నాయని విమర్శించింది. తైవాన్ సమస్య పూర్తిగా చైనా అంతర్గత సమస్య అని అందులో జోక్యం చేసుకోవద్దని కోరింది. తమ అంతర్గత సమస్యలో జోక్యం చేసుకునే హక్కు ఏ విదేశానికీ లేదని చైనా విదేశీమంత్రిత్వశాఖ హెగ్సత్‌కు హెచ్చరిక చేసింది. అమెరికా–చైనా మధ్య ఉద్రిక్తతలను మరింతగా రెచ్చగొట్టడంకోసం పూర్వపు సోవియట్ యూనియన్‌కు, అమెరికాకు మధ్య జరిగిన గతకాలపు ప్రచ్ఛన్నయుద్ధ మనస్తత్వంతో అమెరికా రక్షణశాఖామంత్రి పీట్ హెగ్సెత్ మాట్లాడుతున్నారని, చైనాపై అప్రతిష్ఠాకరమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించింది. ప్రాంతీయ స్థిరత్వాన్ని చెడగొట్టే పనులు వెంటనే ఆపేయాలని, ప్రాదేశిక శాంతి–సుస్థిరతలకోసం చేస్తున్న కృషిని గౌరవించాలని అమెరికాకు విజ్ఞప్తి చేసింది. ఉన్న ఉద్రిక్తతలకు ఆజ్యంపోసి వా టిని పెనుభూతంలా చిత్రీకరించే చర్యలకు అమెరికా దూరంగా ఉండాలని కోరింది. సింగపూర్‌లో చైనా దౌత్యకార్యాలయం కూడా ఫేస్‌బుక్‌లో ఒక పోస్టింగ్ పెడుతూ, హెగ్సత్ ప్రసంగం ఉద్రిక్తతలకు ఆజ్యం పోసేవిగా ఉన్నాయని విమర్శించింది.

తైవాన్‌కు చైనా అతిపెద్ద బెడదగా మారిందనందువల్ల ఆసియా దేశాలు తమ తమ రక్షణ బడ్జెట్‌లను గణనీయంగా పెంచాలని సింగపూర్‌లో శనివారంనాడు ఆసియా దేశాల సైనికాధికారుల ఉన్నతస్థాయి సమావేశంలో హెగ్సెత్ చెప్పడంపై చైనా తీవ్రంగా స్పందించింది. ఆసియా ప్రాంతంలో చైనా తన ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని ప్రయత్నం చేస్తోందని, తైవాన్ స్వాతంత్ర్యానికి చైనా పెద్ద సమస్యగా మారిందని హెగ్సెత్ అన్నారు. హెగ్సెత్ ప్రసంగంపై చైనా విదేశాంగమంత్రిత్వశాఖ తీవ్రంగా ఖండించింది. దక్షిణ చైనా సముద్రంలో శాంతి–సుస్థిరతలను అమెరికా తక్కువచేసి మాట్లాడుతోందని, అస్థిరకరించే ప్రయత్నం చేస్తోందని విమర్శించింది.

## పోలెండ్ అధ్యక్షపదవికి
# రన్నాఫ్ పోలింగ్

**వార్సా :** పోలెండ్ అధ్యక్ష ఎన్నికల రన్నాఫ్ పోలింగ్ ప్రక్రియ ఆదివారంనాడు జరిగింది. ఈ రెండో విడత ఎన్నికలో అధ్యక్షపదవి ఎవరిని వరిస్తుందో తేలిపోతుంది. యూరోపియన్ యూనియన్‌తో పోలెండ్‌దేశ సంబంధాల భవిష్యత్తు కూడా ఈ రన్నాఫ్ పోలింగ్‌పైనే ఆధారపడి ఉంది. వార్సా మేయర్‌గా పనిచేసిన యూరోపియన్ యూనియన్ అనుకూల లిబరల్ డెమోక్రటిక్‌పార్టీ అభ్యర్థి రఫాల్ ట్రజాస్కోవ్‌స్కీ (53), లా అండ్ జస్టిస్‌పార్టీకి చెందిన అభ్యర్థి, చరిత్రకారుడు కరోల నవ్రోకీ (42 ) మధ్య ప్రధానపోటీ నెలకుంది. ఉదయం ఏడు గంటలకు మొదలైన ఓటింగ్ రాత్రి తొమ్మిది గంటలవరకూ కొనసాగింది. పోలెండ్ వారసత్వ సంప్రదాయాలను, విలువలను కాపాడతానని నవ్రోకీ ప్రచారం చేస్తున్నారు. యూరప్ దేశాలతో నిర్మాణాత్మక సంబంధాలు ఏర్పాటు చేస్తానని ట్రజాస్కోవ్‌స్కీ వాగ్దానం చేశారు.

# పదిమంది బందీల విడుదలకు హమాస్ సంసిద్ధత

### గాజాలో యుద్ధ విరమణకు డిమాండ్



**గాజా :** గాజాలో పూర్తిగా యుద్ధాన్ని విరమిస్తామని హామీ ఇవ్వాలని, అమెరికా మద్దతుతో చేసిన శాంతి ఒప్పంద ప్రతిపాదనలో మార్పులు చేయాలని హమాస్ ఉగ్రవాద సంస్థ డిమాండ్ చేసింది. కానీ మధ్య ప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక ప్రతినిధి విట్‌కాఫ్ మాత్రం హమాస్ కోరిన మార్పులను తిరస్కరించారు. శాంతి ఒప్పందానికి తాము సుముఖంగా ఉన్నామని, కానీ ఈ శాంతి ప్రతిపాదనలో ఎక్కడా యుద్ధాన్ని పూర్తిగా ఆపేస్తామన్న హామీ ఇవ్వలేదని హమాస్‌కు చెందిన ఉన్నతస్థాయి అధికారి బాసెమ్ నైమ్ పేర్కొన్నట్లు మధ్య ప్రాచ్య మీడియా ఆదివారంనాడు ప్రకటించింది. గాజాలో యుద్ధాన్ని విరమించి ఇజ్రాయెల్ గనుక సైన్యాన్ని పూర్తిగా వెనక్కు తీసుకువెళ్ళిపోతే అమెరికా ప్రతిపాదించిన ఒప్పందానికి తాము సిద్ధంగా ఉన్నామని, తమ వద్ద సజీవులుగా ఉన్న 10 మంది బందీలను విడుదల చేస్తామని, మరో 18 మంది బందీల మృతదేహాలు కూడా స్వాధీనం చేస్తామని ఆయన పేర్కొన్నారు. వారం రోజులక్రితం విట్‌కాఫ్ చేసిన ప్రతిపాదనకు తాజా ప్రతిపాదనకు చాలా తేడా ఉందని ఆయన అన్నారు. విట్‌కాఫ్ తమ విజ్ఞప్తికి స్పందించకుండా కొత్త ప్రతిపాదన ముందుకు తెచ్చారని నైమ్ విమర్శించారు. గాజాలో పూర్తి యుద్ధ విరమణ ప్రతిపాదనను తాము విట్‌కాఫ్‌కు అందజేశామన్నారు. బందీల విడుదలకు,మృతదేహాల స్వాధీనానికి హమాస్ చేసిన విజ్ఞప్తిని విట్‌కాఫ్ తిరస్కరించారు. ముఖాముఖీ చర్చల ద్వారా సమస్యలు పరిష్కారం కావాలని, తాము చెప్పిన ప్రతిపాదనలను అంగీకరించి తీరాలని, తద్వారా 60 రోజుల కాల్పుల విరమణ అమలులోకి వస్తుందని విట్‌కాఫ్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నేతన్యాహూ కూడా విట్‌కాఫ్ ప్రకటనను సమర్థించారు. హమాస్ ప్రతిపాదన తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. యుద్ధం కొనసాగడానికి హమాస్ వైఖరే ప్రధాన కారణమని విమర్శించారు.

**దాడుల్లో 31మంది మృతి**

గాజాలో ఆదివారంనాడు రఫా, నెట్జారిమ్ కారిడార్‌లలో ఇజ్రాయెల్ చేసిన విచ్చలవిడి దాడుల్లో 31 మంది మరణించారు. డజన్ల సంఖ్యలో పాలస్తినా ప్రజలు గాయపడ్డారు. ప్రజలు ఆహారంకోసం నానా తిప్పలూ పడుతూ సహాయ కేంద్రాలవద్ద ఆహారం దొరుకుతుందనే ఆశతో గుంపులు గుంపులుగా పరుగుతున్న సమయంలో వారిపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు చేసిందని గాజాలో ఆరోగ్యమంత్రిత్వశాఖ, ఇతర సాక్ష్యులు చెప్పారు. ఇజ్రాయెల్ మద్దతుగల ఆహార సహాయ ఫౌండేషన్ కేంద్రానికి ఒక కి.మీ దూరంలో ఈ దాడులు జరిగాయి. తొలుత రెడ్‌క్రాస్ నడుపుతున్న ఆసుపత్రి వెలుపల జరిపిన కాల్పుల్లో 21 మంది మరణించారని చెప్పారు.

## లబ్ధిదారుల గుర్తింపు
(3వ పేజీ తరువాయి)

అనర్హులకు యువ వికాసం అందకుండా చూడాలని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు. మరింత లోతుగా విశ్లేషించి లబ్ధిదారులను గుర్తించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఒక్క అనర్హునికి కూడా రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి చేకూరవద్దన్నారు. ఈ అంశంపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన అధికారుల కమిటీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. ఆ నివేదికలోని అంశాలను భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులకు వివరించారు. దీనిపై కేబినెట్ లో చర్చించి సమస్యల పరిష్కారానికి ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రులు అభినందించారు.

## 9 మందికి శౌర్య పతకాలు
(3వ పేజీ తరువాయి)

17 మందికి సేవా పతకాలు లభించాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో ఒకరికి ఉత్తమ సేవా, ఐదుగురికి సేవా పతకాలు దక్కాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఒకరికి మహోన్నత సేవా, ముగ్గురికి ఉత్తమ సేవా, 15 మందికి సేవా పతకాలను వచ్చాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ శాఖలో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా, 14 మందికి సేవా పతకాలు దక్కాయి.

## ఆగని గోవుల మృత్యు ఘోష
(3వ పేజీ తరువాయి)

సమర్పించిన కోడెలను ఆలయ గోశాలలో ఉంచడం ఆనవాయితీ, కానీ పరిమితికి మించి ఎక్కువ కోడెలను కోడెల దొడ్డిలో నిలువ ఉంచడంతో తోకేసలాట ద్వారా, అదేవిధంగా, జెర్సీ జాతికి సంబంధించిన కోడెలను దేశి వాలి కోడెలను ఒకే స్థలంలో ఉంచడంతో కుమ్ములాడు కోవడంతో గాయాలపాలై, కాలు విరిగి, నడవలేని స్థితిలో, వర్షం బురదలో అస్వస్థతకు గురై మరణిస్తున్నాయి. ఇంత జరుగుతున్నప్పటికీ ఆలయ అధికారులు గోశాల పట్ల నిర్లక్ష్యం వహించడంతో ఎక్కువ సంఖ్యలో కోడెలు మరణానికి గురవుతున్నాయి. కలెక్టర్ పరిశీలించి వెటర్నరీ డాక్టర్లను పురమాయించినప్పటికీ, కోడెలను మృత్యువాత నుండి కాపాడలేకపోతున్నారు. భక్తులు సమర్పిస్తున్న కోడెలను రైతులకు అందించి వ్యవసాయానికి ఉపయోగపడేలా వాడుకోవాలని వారి పాసు బుక్కులను పరిశీలించి ఇచ్చినప్పటికీ, కొంతమంది దళారులు అక్రమ మార్గంలో వాటిని కళేబరాలకు తరలిస్తున్నట్లు గతంలో రుజువైంది ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకొని కోడెలను కాపాడాలని కోరుతున్నారు.

## యుద్ధాన్ని నిలిపేయాలి
(3వ పేజీ తరువాయి)

పౌరులను చంపివేశారు, 1లక్షా 22 వేల మంది గాయపడ్డారు, మార్చ్ 18 న ప్రకటించిన సీజ్ ఫైర్ ను ఇజ్రాయెల్ ఉల్లంఘించింది ,కేవలం రెండునెలల్లో 3600 మంది పౌరులు హతులయ్యారు, పలస్తీనియన్ల నరమేధాన్ని నిలిపివేయాలి, యుద్ధాన్ని బేషరతుగా నిలిపివేసేట్టుగా ఐరాస తగిన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పూర్వపు పెన్షనర్లకు , భావి పెన్షనర్లకు మధ్య వివక్ష చూపే విధంగా పెన్షన్ నియమాలను మారుస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎఐటియుసి ఒక తీర్మానంలో వ్యతిరేకించింది. వివక్షలేకుండా అందరికీ పింఛను ఇవ్వాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వ పరిశ్రమల నుండి వాటాల ఉపసంహరణ, పబ్లిక్ సెక్టార్ పరిశ్రమల ప్రైవేటీకరణ విధానాలను వెనక్కు తీసుకోవాలని ఎఐటియుసిమరోతీర్మానంలోకోరింది.అంగన్‌వాడీ,ఆశా, మధ్యాహ్న భోజనం తదితర పథకాలలో పనిచేస్తున్న సిబ్బందికి కార్మికుల స్థాయి కల్పించి కార్మిక చట్టాలు అమలు చేయాలని ఎఐటియుసి డిమాండ్ చేసింది.ప్లాట్‌ఫామ్, యాప్ ఆధారిత సేవల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఎలాంటి చట్టాలు లేవని, వారు పీస్ రేట్ వర్కర్ల స్థాయిలో కూడా లేరని వారిని ఆయా సంస్థల ఉద్యోగులుగా పరిగణించాలని, వారికి 26వేలరూపాయల కనీసవేతనం ఇవ్వాలని, వారికి సామాజిక భద్రత కల్పించాలని ఎఐటియుసి ఒక తీర్మానంలో కోరింది. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని దృష్టిలో ఉంచుకుని అందరికీ గౌరవ ప్రదమైన ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ విద్యార్థి, యువజనులతో కలిసి ఒక జాతీయ ఉద్యమాన్ని చేపట్టాలని ఎఐటియుసి నిర్ణయించింది. వృత్తి సంబంధ భద్రత, సురక్షితమైన పనిపరిస్తితులు కల్పించాలని, ఐ.ఎల్.ఓ. ఆమోదించిన 155, 187 తీర్మానాలను అమలు చేయాలని, భద్రతపై తెచ్చిన లేబర్ కోడ్ ను ఉపసంహరించి పాత చట్టాలను పునరుద్ధరించాలని ఏఐటీయూసీ జనరల్ కౌన్సిల్ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు విఫలం అయ్యాయని, విధానాలలో సంపూర్ణమైన దిశామార్పు తేవాలని ఎఐటియుసి ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది. కనిసవేతన హామీని ప్రాథమిక హక్కుల్లో చేర్చాలని ఎఐటియుసి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఐట రంగంలో పని చేస్తున్న ఉద్యోగులను ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో భాగం చేయాలని , కొన్ని రాష్ట్రాలలో సెక్యూరిటీ ఏజెన్సీలలో పనిచేస్తున్న సిబ్బంది సంఘటితం అయ్యారని, వారిలో అత్యధికులు వలస కార్మికులనీ, వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని, సెక్యూరిటీ సిబ్బంది సంఘాన్ని అఖిలభారత స్థాయిలో విస్తరించి పటిష్టం చేయాలని త్వరలో జాతీయ సమావేశం జరపాలనికౌన్సిల్ నిర్ణయించింది. త్వరలో గ్రామ పంచాయతీ వర్కర్స్ జాతీయ సమావేశం నిర్వహించాలని, బ్యాంక్ ఉద్యోగుల సంఘం జాతీయ మహాసభలు, బీమా ఉద్యోగుల జాతీయ మహాసభలు నిర్వహించడానికి తోడ్పడాలని ఏఐటీయూసీ జనరల్ కౌన్సిల్ నిర్ణయించింది. కనీసవేతనాల పెంపుదలపైరాష్ట్రాలలోఉద్యమించాలని,అన్నిరాష్ట్రాల్లోకనిసవేతన కమిటీలు ,బోర్డులు ఏర్పాటు చేసేటట్లు కృషి చేయాలని సమావేశం నిర్ణయించింది. ట్రేడ యూనియన్లను క్రమబద్ధంగా నిర్వహించడంపై , ట్రేడ యూనియన్ ఎడ్యుకేషన్ , కార్యకర్తల శిక్షణపైదృష్టి పెట్టీ పనిచేయాలని కౌన్సిల్ సూచించింది. జనరల్ కౌన్సిల్ సమావేశాలకు ఆతిథ్యం ఇచ్చిన రాజస్థాన్ రాష్ట్రసమితికి, క్రమశిక్షణతో సేవలు అందించిన వలంటీర్లకు సమావేశం జేజేలు చెప్పింది.

## అవతరణోత్సవం
(3వ పేజీ తరువాయి)

విషయం తెలిసిందే. ఈ క్రమంలో కితాక్యుషూ మేయర్‌ను హైదరాబాద్‌కు సిఎం ఆహ్వానించారు. ఒకప్పుడు జపాన్‌లో అత్యంత కాలుష్యంతో ఉన్న సిటీ కితక్యూషూ, ఆనగరంలో గాలి, నీరు, నేల విషపూరితంగా ఉండేవి. ప్రస్తుతం ఆ నగరం పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఉత్తమ ఉదాహరణగా నిలిచింది. హైదరాబాద్ నగరంలో కూడా కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా కితాక్యుషూ తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఎంఒయులు చేసుకునే అవకాశం ఉన్నది.

## కమిటీయే ముద్దు
(3వ పేజీ తరువాయి)

ఎంపికలో నిరుపేదలకు చోటు దక్కడం లేదన్న విమర్శలు వినవస్తున్నాయి. అధికారులు తమకు వచ్చిన దరఖాస్తుల్లో అతి పేదలను మొదటగా ఎంపిక చేయాల్సి ఉంది. కానీ ఆ స్వేచ్ఛ అధికారులకు లభించడం లేదు. ఇందిరమ్మ కమిటీ ఇచ్చిన జాబితాలోని పేర్లకు సంబంధించి మాత్రమే అధికారులు పరిశీలన జరుపుతుండడం గమనార్హం. దశాబ్ద కాలం తర్వాత ఇందిరమ్మ పేరుతో సొంతింటి కల సాకారమవుతున్నందుకు ఆనందపడాలో అందులో చోటు దక్కనందుకు బాధపడాలో అర్థం కాని స్థితిలో ఇండ్లు లేని పేదలు ఉన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలనకు వెళ్లినప్పుడు ఇందిరమ్మ కమిటీలు పంపిన జాబితాలో అనర్హులు ఉన్నారు. వీటిపై నిర్ణయం తీసుకునే లోపే అధికార పార్టీ నేతల నుంచి అంతా మేముచూసుకుంటాంమీరు పరిశీలన పూర్తి చేసుకుని రండి అంటూ అధికారులకు హుకుం జారీ చేస్తున్నారు. అమాత్యులు చెప్పినట్లు అనర్హులకు ఇవ్వకుండా ఉండాలంటే రాజకీయ ఒత్తిళ్లకు తెరదించాల్సి ఉంది. కానీ ఆ పరిస్థితి లేదు. ఒక కాంగ్రెస్ నాయకునికి తన కు తన కుమారునికి రెండు పక్కా ఇండ్లు ఉండగా మధ్యలో ఉన్న ఖాళీ జాగా చూపి తన కుటుంబ సభ్యురాలికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరాడు. ఆ పేరును స్థానిక రాజకీయాల దృష్ట్యా ఇందిరమ్మ కమిటీ సభ్యులు సిఫారసు చేశారు. అధికారులు అక్కడకు వెళ్లి పరిశీలన చేయగా అతనికి కారు, ట్రాక్టర్ ఉండడంతో పాటు ఆర్థికంగా వెసులుబాటు కలిగిన కుటుంబంగా నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెనుదిరిగే లోపే ఆ జాబితా నుండి ఆ పేరును తొలగించవద్దు మేము ఉన్నతాధికారులతోమాట్లాడతాం మా ఎంఎల్ఎకు అతను చాలా ప్రధానమైన అనుచరుడు మీరు కాదంటే ఇబ్బంది తలెత్తుతుంది అంటూ అధికారులకు సమాచారమిచ్చారు.బహుశా జిల్లాలో ఇటువంటి ఘటనలు కొన్ని వందల సంఖ్యలో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో జరిగి ఉండవచ్చు. లబ్ధిదారుల ఎంపిక నియమ నిబంధనలకు లోబడి అతి పేదలకే చెందాలని లేకపోతే చర్యలంటూ అధికారులకు బాధ్యత అప్పగిస్తే కొంత మేర న్యాయం జరిగే అవకాశం ఉంది. మీరు అనర్హులకు ఇవ్వద్దు ఇందిరమ్మ కమిటీ మాట తప్పద్దు అంటే ఎలా అన్న ప్రశ్న ఇప్పుడు సర్వత్రా వినిపిస్తుంది. ఇందిరమ్మ కమిటీలకు సంబంధించిఅతి స్వల్ప గ్రామాలు మినహా ఎక్కువగా అధికార పార్టీ గ్రామ నాయకులతోనే కమిటీలు ఏర్పాటు చేశారు. అది కూడా గ్రామంలో వర్గాలను బట్టి వర్గానికి ఒకరు ఉండే విధంగా స్థానిక నాయకులు కమిటీలను ఏర్పాటు చేశారు. ఆమోదింపజేసుకున్నారు. ఇందిరమ్మ కమిటీలో ఉన్న వర్గ నాయకుడు తమ వాటాకు రావాల్సినవి ఇవ్వండి మేము పంచుకుంటామంటూ వాదనలకు దిగుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లక్ష్యం చాలా గొప్పది. సొంత స్థలం ఉండి గూడు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయడం ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్య విషయం కాదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఈ దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఈ పథకం అమలులో కూడా లేదు. ఇంతటి గొప్ప పథకంలో అనర్హులకు చోటు దక్కితేఅదిప్రభుత్వానికి మచ్చగానే మిగులుతుంది. స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు దక్కకుండా ఆర్థిక వెసులుబాటు కలిగిన వారికి దక్కితే అది పేదలను వెక్కిరించినట్లే అవుతుందన్న వాస్తవాన్ని ప్రభుత్వయంత్రాంగం గుర్తించాల్సి ఉంది. ఇక ఇందిరమ్మ మాటున ఇసుక దందా మొదలైంది. కొందరు మండలాధికారులు విచ్చలవిడిగానే ఇసుక కూపన్లనుజారీచేస్తున్నారన్నఆరోపణలు వినవస్తున్నాయి. ఇప్పటివరకు ఇసుక రవాణా పట్ల కఠినంగా వ్యవహరించినప్పటికీ ఇక ముందు కూడా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. ఇండ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలుగకుండా అక్రమార్కులకు చోటు ఇవ్వకుండా ఇసుక రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అభ్యంతరమేమిటి?
(3వ పేజీ తరువాయి)

టిపిసిసి అధ్యక్షులుబి.మహేశ్‌కుమార్‌గౌడ్, తెలంగాణ జన సమితి (టిజెఎస్) రాష్ట్ర అధ్యక్షులు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, బిఆర్ఎస్ ఎంఎల్‌సి దాసోజ్ శ్రవణ్‌కుమార్, శాంతి చర్చల కమిటీ అధ్యక్షులు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్, ఉపాధ్యక్షులు, సిపిఐ సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాపరెడ్డి, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, వామపక్షాల నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య(సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ) ఎం. హన్మేష్ (సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాస్ లైన్), ఎ.జానకిరాములు (ఆర్ఎస్‌పి), గాదె రవి (ఎంసిపిఎం),ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిహెచ్. మురారి (ఎస్‌యుసిఐ) తదితరులు ప్రసంగించారు.

**ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు : మహేష్ కుమార్**

సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అహింసకు పునాది అని, ప్రజాస్వామ్యంలో హింస ఏ వ్యక్తి చేసినా, ఏ సంస్థ చేసినా సమర్థించబోమన్నారు. ఒక శాతం ఉన్న ధనికులు 40 శాతం సంపదను, అట్టడుగువర్గాలు 3 శాతం సంపదను కలిగిఉన్నారని, ఇలాంటి ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకే మావోయిస్టులు, సిపిఐ ఎంఎల్ పార్టీలు పుట్టుకొచ్చాయన్నారు. రానురాను నక్సలిజం మార్గం తప్పి కొన్నిసార్లు వ్యక్తిగత కక్షలకు, ఘటనలకు పాల్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఏదేమైనా ఆపరేషన్ కగార్ పేరిట కర్రెగుట్టల్లో కేంద్ర ప్రభుత్వ హింసను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా చర్చలకు సిద్ధమన్న మావోయిస్టులపై ఫాసిస్టు ధోరణిని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యంలో కమ్యూనిస్టులు బలపడాల్సిన అవసరం ఉన్నదన్నారు. సీజ్ ఫైర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలతో ఉన్నతస్థాయి సమావేశంలో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

**మావోస్టులను, ఆదివాసీలను చంపడం చట్ట విరుద్ధం : పశ్యపద్మ**

సమావేశంలో పశ్య పద్మ మాట్లాడుతూ ప్రజాస్వామ్యదేశంలో ఎన్‌కౌంటర్ల పేరుతో మావోయిస్టులను, ఆదివాసీ బిడ్డలను చంపడం చట్టవిరుద్ధమన్నారు. ఈ ఏడాది మార్చి 24న శాంతి చర్చలకు సిద్ధం కావాలని ఇరుపక్షాలకు పీస్ డైలాగ్ కమిటీ విజ్ఞప్తి చేసిన నాలుగు రోజులకే తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టు పార్టీ ప్రకటనతో మంచి వాతావరణం ఏర్పడుతుందని అందరూ భావించారన్నారు. కానీ కేంద్రం సాయుధ బలగాలను ఉసిగొల్పి ఎన్‌కౌంటర్ల పేరుతో మావోయిస్టులను చంపేస్తూ ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా విజయంగా ప్రకటించుకోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఆదాని, అంబానీల ముందు మోకరిల్లిన ప్రధాని మోదీ ఆర్థిక వ్యవస్థను వాళ్ల చేతుల్లో పెట్టేందుకే కగార్ ఆపరేషన్ చేపట్టారన్నారు. ప్రధాని మోదీ దిగి వచ్చి మావోస్టులతో శాంతి చర్చలుజరపాల్సిందేనని, లేకపోతే పాలనను స్థభింపజేసేలా ఉద్యమాలు ఉధృతం చేసేందుకు భావసారూప్యత కలిగిన శక్తులన్నీ సమాయత్తం కావాలని, ఇందుకు ప్రజలను సమీకరించి చైతన్యవంతం చేయడంలో సిపిఐ ఎల్లప్పుడూ ముందుంటుందని పశ్య పద్మ చెప్పారు.

**మన దేశ పౌరులపై యుద్ధం సరికాదు**

ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ ఎన్‌కౌంటర్‌లలో మావోయిస్టులతోపాటు ఆదివాసీ బిడ్డలు ఉన్నారని చెబుతున్నారని, అలాంటి సమయంలో యుద్ధం చేయడం సబబుకాదన్నారు. దేశవ్యాప్తంగా ఎంపిలకు ఉత్తరాలు రాసి, హింసాత్మక చర్యలు ఆపేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఏం కావాలన్న ఆలోచన పాలకులకు ఉండాలన్నారు. దేశం కోసం, ధర్మ కోసం అంటున్న వారే కొన్ని కార్పొరేట్ కంపెనీలకు ఆపరేషన్ కగార్ పేరిట ఆర్థిక దోపిడీకి సహకరిస్తున్న కేంద్రం విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. దేశంలో సమస్య ఏంటి? నక్సలైట్ ఉద్యమానికి కారణం ఏమిటి? మూలకారణం తెలుసుకోకుండా కేంద్రం అనాలోచిత నిర్ణయాలతో ముందుకెళ్తున్నదని పేర్కొన్నారు. కందిమళ్ల ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఆదివాసీ బిడ్డలు, మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై జరుగుతున్న సమస్య దేశ వ్యాప్తంగా విస్తరించిందన్నారు. ఇలాంటి కేంద్రం చర్యలు ఆపాలంటే ఉధృతంగా ఉద్యమాలు కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్.ఎ. సంపత్ మాట్లాడుతూ మావోయిస్టులపై దమన కాండను ఆపాలని ప్రతి మనిషి గుండెలో ఉన్నదన్నారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ లేకుండా కేంద్రం విధానాలు ఉండటం దురదృష్టకరమన్నారు. ఛతీస్‌గఢ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా ఉన్న తాను ఆపరేషన్ కగార్ ఆపాలని ఆ రాష్ట్ర సిఎంకు ఉత్తరం రాశానని గుర్తు చేశారు. సమావేశంలో పౌరహక్కుల సంఘం నేత జీవన్‌కుమార్, సిపిఐ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు స్టాలిన్, ప్రజా సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఇక సులభం
(3వ పేజీ తరువాయి)

82476 23578 వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని మంత్రి వెల్లడించారు. ఈ నూతన ప్రక్రియతో రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయని, రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుందన్నారు. గిఫ్ట్‌డీడ్,సేల్ డీడ్‌పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ ఎఐ చాట్బాట్ మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ఇప్పటి వరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47 కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయ్యేలా పారదర్శకంగా, అవినీతి రహితంగా మెరుగైన సేవలను అందించేందుకు చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానంతో తాము అనుకున్న విధంగానే సత్ఫలితాలు వచ్చాయని, 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు. స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తో పాటు సిబ్బందిని నియమించామన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చని సూచించారు. ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్లు బుక్ అవుతాయన్నారు.స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకొస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.


**స్లాట్ బుకింగ్‌తో అదనంగా మూడువేల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్**

మొదటి దశలో 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటి వరకు 30,592 డాక్యుమెంట్లు,రెండు దశలో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మే 12నుంచి ఇప్పటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయని, స్లాట్ బుకింగ్‌తో మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని మంత్రి పొంగులేటి తెలిపారు. అక్రమాలకు చెక్ పెట్టేలా లే అవుట్లలో డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటు బిల్డర్ లేదా, డెవలాపర్ వద్ద వివరాలు ఉండేలా డెవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్‌ను త్వరలో తీసుకొస్తామని చెప్పారు. ఈ మ్యాడుల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయన్నారు. స్లాట్ బుకింగ్‌తో పాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్‌ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని, ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## కుటుంబ డ్రామా
(3వ పేజీ తరువాయి)

జరిగింది. ఈ సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిజెపిదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. కొద్దిగా కష్టపడి ఉంటే 12 లేదా 13 ఎమ్మెల్యే సీట్లు గెలిచేవాళ్లమని తెలిపారు. దేశ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని కాంగ్రెస్ పార్టీకి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రజలకు వద్దకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనను వివరించాలన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి వికేంద్రీకరణ జరిగిందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి కేంద్రీకృతం అయిందని విమర్శించారు. కాంగ్రెస్ అధిష్టానానికి డబ్బులు తెలంగాణ రాష్ట్రం నుంచే వెళ్తున్నాయని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసి రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టాయని విమర్శించారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలన్నారు. తెలంగాణను కాపాడుకోవాలంటే బిజెపి అధికారంలోకి రావాల్సిన అవసరముందన్నారు.తెలంగాణను కాపాడటం బిజెపి వల్లే సాధ్యమన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలు, బిఆర్ఎస్ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## శిల్పారామంలో అలరించిన నృత్యాలు



ప్రజాపక్షం/శేరిలింగంపల్లి:- మాదాపూర్‌లోని శిల్పారామంలో వారంతపు కార్యక్రమాలలో కూచిపూడి, భరత నట్య నృత్య ప్రదర్శన ప్రదర్శించి శిల్పా రామం సందర్శకులను అలరించారు. కాలిఫోర్నియా నుండి విచ్చేసిన భరత నట్య కళాకారిణి కుమారి తాన్య ముద్దన తనన నృత్య ప్రదర్శనలో పుష్పాంజలి, గణేష నందన, రామ కౌత్వం, దేవర్ణమా, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ కూచిపూడి నాట్య గురువులు క్షమతి నిర్మల్ విశ్వేశ్వర్ రావు శిష్య బృందంచే కూచీపూడీ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.మూషిక వాహన,పుష్పాంజలి, పలు కేబంగారమాయెనా, అది గో అల్లదిగో,ఇదిగోభద్రరి, పంచాక్షరీ, గీతం, కౌతం, వేడుకుందామా, చక్కని త ల్లికి, తరంగం అంశాలను నీహారిక, గాయత్రీ, అక్షిత, మనోజ్ఞ, హసిని, ఇషిక, సహస్ర, నిత్య సందర్శ కులను అలరించారు.

## ఎన్నికల గ్యారంటీలు ఎప్పడిస్తారు?



ప్రజాపక్షం/శేరిలింగంపల్లి: కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెం టీలనుఅమలు చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఆందోళన చేపడతామని శేరిలింగంపల్లి సిపిఐ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఆదివారం మసీద్‌బండ సిపిఐ శాఖల మహసభలు బి. నారయణ ఆధ్యక్షతన మాదాపూర్‌లోని ఇజ్జత్‌నగర్ సిపిఐకార్యలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి సిపిఐ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడారు. అకాల వర్షల కారణంగా రైతులు నష్టపోయారని వారికి తక్షణ సహయం అందించాలన్నారు. సిపిఐ నాయకులు తుపాకుల రాములు, నారయణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నకు ఫైర్ సర్వీసెస్ శౌర్య పతకం









ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అగ్నిమాపక శాఖలో అత్యుత్తమ విధులు నిర్వహించిన 14 మంది అధికారులకు అవార్డులు దక్కాయి. రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ జిల్లా అగ్నిమాపక అధికారి టి.వెంకన్నతో పాటు సాలార్జంగ్ మ్యూజియం ఫైర్ స్టేషన్ లీడింగ్ ఫైర్‌మెన్ మీర్జా కరమతుల్లా బేగ్ శౌర్యపతకం దక్కించుకున్నారు.ఇక అగ్నిమాపక మహోన్నత సేవా పతకానికి జిల్లా అగ్నిమాపక అధికారి టి.మహేందర్‌రెడ్డి, అగ్నిమాపక సేవ ఉత్తమ సేవా పతకానికి జీడిమెట్ల ఫైర్ ఆఫీసర్ వి.శేఖర్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా అగ్నిమాపక అధికారి డిజిఎఫ్‌డి కె. మధుసూధనరావు, కూకట్‌పల్లి అగ్నిమాపక కేంద్రం అసిస్టెంట్ జిల్లా అగ్ని మాపక అధికారి తంగెల్లా శ్రీనివాస్‌లు, ఫైర్ సర్వీస్ సేవా పతకానికి అధికారులు ఎస్. శ్రీనాథ్ (మహబుబాబాద్), జె. రంజిత్ కుమార్, (మేడ్చల్‌మల్కాజ్గిరి), డి. మోహన్ రావు(హైదరాబాద్),ఆర్.భీముడు (నల్గొండ), కె. చంద్రశేఖర్ (మేడ్చల్‌మల్కాజ్‌గిరి), రాబిన్ చంద్ర మండల్ (కొమరంభీమాసిఫాబాద్), జి.మధు(జగిత్యాల),సయ్యద్ మొహ్సినుద్దీన్ హసన్ (హైదరాబాద్), వి. వెంకటేశం (హైదరాబాద్), సి. సురేష్‌కుమార్ (నారాయణ్‌పేట్), సురేందర్‌రెడ్డి (మేడ్చల్‌మల్కాజ్‌గిరి), వై.శ్రీనివాస్ (వికారాబాద్), ఎం.వీరస్వామి(ఖమ్మం), సిహెచ్.శ్యాంసుందర్ (నల్గొండ) ఎంపికయ్యారు.

## 42శాతం పెంచిన తరువాతనే 'స్థానిక' ఎన్నికలపై దృష్టి

### బిసిల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్



ప్రజాపక్షం/హైదరాబాద్:బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని.. రిజర్వేషన్ల పెంపు కోసం సిఎం నేతృత్వంలో అఖిలపక్షంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఢిల్లీకి వెళ్లాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బంజారాహిల్స్ లో ఉన్న కలింగభవన్ లో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరిగింది.బిసి సంక్షేమసంఘంరాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. బిసి సంఘాలు చేసిన పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి త్వరలోనే దేశవ్యాప్తంగా సమగ్ర కులగణ చేపడతామని ప్రకటించడం అభినందనీయమని, అయితే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బిసి రిజర్వేషన్ల బిల్లు కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి కల్పించాలని అప్పుడే కేంద్ర ప్రభుత్వం ని బిసిలు విశ్వసిస్తారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బిసి రిజర్వేషన్ సభ్యులను రాష్ట్రపతికి పంపి రెండు నెలలుగా కావోస్తున్న ఇప్పటికీ అధిగతి లేదని ఎప్పటికైనా సిఎం రేవంత్ రెడ్డి, ప్రధాని నరేంద్ర మోదిపై ఒత్తిడి పెంచాలని బిసి రిజర్వేషన్లు సాధించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే బిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపి భారతదేశంలో ఎలాంటి హింసపుతావు లేని పరిష్కారాన్ని కేంద్ర ప్రభుత్వం చూపాలి, మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శినంబాల కేశవరావు ఎన్కౌంటర్‌ను ఖండించారు. ఈ సమావేశంలో బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, ప్రొఫెసర్ భాగయ్య, పర్శ హనుమాన్లు, గొడుగు మహేష్ యాదవ్, వేణు మాధవ్, శేఖర్ సగర, చంద్రశేఖర్ గౌడ్, సుంకర శ్రీనివాసరావు, తారకేశ్వరి, రమ, వరంగల్ శ్రీనివాస్, నరాల సుధాకర్, ఎల్చాల దత్తు, కనకయ్య గౌడ్, చలమల నరసింహ, నల్ల సోమ మల్లయ్య, దాడి మల్లయ్య యాదవ్, కౌల జగన్నాథం, గోపి రజక, గీకు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## మలక్‌పేటలో సీవరేజీ పనులు

### జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్



ప్రజాపక్షం/హైదరాబాద్ : మలక్‌పేట్ సివరేజీ సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మలక్‌పేట్ రైల్వే బ్రిడ్జి వద్ద డ్రైనేజీ ఓవర్ ఫ్లోతో ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోంది. జలమండలి, జిహెచ్ఎంసి సంయుక్తంగా చేపట్టిన పనులను ఆదివారం కమిషనర్ పరిశీలించారు. మలక్‌పేట్‌లో ట్రాఫిక్ రద్దీ నివారణకు రాత్రి సమయంలో చేపడుతున్న డ్రైనేజీ పనుల పురోగతిని పరిశీలించి, వీలైనంత వరకు పనిని పూర్తి చేయాలని సూచించారు. పనుల పురోగతిపై ఎస్‌సి మహేశ్వర్‌రెడ్డి వివరణ కోరారు. మెన్ మెటీరియల్ పెంచి రౌండ్ ది క్లాక్ పనులు చేయాలన్నారు. సాధ్యమైనంత త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో కమిషనర్ వెంట చీఫ్ ఇంజనీర్(నిర్వహణ) సహదేవ్ రత్నాకర్, జోనల్ ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, జలమండలి అధికారులు ఉన్నారు. అనంతరం కమిషనర్ కర్ణన్ జోనల్ కమిషనర్ ఎన్.రవి కిరణ్, చీఫ్ సిటీప్లానర్ కె.శ్రీనివాస్‌లతో కలిసి నెక్లెస్ రోడ్డు రైల్వే స్టేషన్ నుండి కుందన్‌బాగ్ వరకు చేపట్టే ఆర్‌డిపి పనులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అదనపు చీఫ్ సిటీ ప్లానర్ గంగాధర్, అసిస్టెంట్ సిటీప్లానర్ (రహదారుల విస్తరణ) తదితరులు ఉన్నారు.

## మా డబ్బులు మాకు ఇప్పించండి..

### రాష్ట్ర ప్రభుత్వానికి 'జయ గ్రూప్' బాధితుల విజ్ఞప్తి



ప్రజాపక్షం/ఖైరతాబాద్ : అపార్టుమెంట్లలో ఫ్లాట్‌లు కట్టిస్తామని నమ్మించి, కోట్లాది రూపాయలు దండుకొన్న జయ గ్రూప్ రియల్ ఎస్టేట్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని బాధితులు శ్రీనివాస మూర్తి, బీరయ్య, ఇందిర, డి.ఎస్.ఆర్ వర్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వారు మీడియాతో మాట్లాడారు. జయ గ్రూప్స్ రియల్ ఎస్టేట్ కంపెనీ ఎండి కాకర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు హరి ప్రసాద్, కొల్లా శ్రీనివాస్, రాజేశ్, దిండు వీర వెంకట సత్యనారాయణ ఇంకొంతమంది డైరెక్టర్లుగావ్యవహరిస్తూనగరంలోనిబాచుపల్లి, గోపన్‌పల్లి మొదలగు ప్రాంతాల్లో వెంచర్లు ఏర్పాటు చేసి, వీటిపై పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1500 మంది బాధితుల నుంచి రూ.10 లక్షల నుంచి రూ. కోటి చొప్పున పెట్టుబడి పెట్టించారని తెలిపారు. ప్లాట్ల అప్పగింత, కమర్షియల్ స్పేస్‌ల అద్దెల కోసం కొంతమంది బాధితులు డిమాండ్ చేయడంతో సంస్థకు తాళాలు వేశారని తెలిపారు. దీంతో మోసపోయామని గ్రహించి, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తప్పించుకొని తిరుగుతున్నారని తెలిపారు. ఎట్టకేలకు ఇటీవల నిందితులను అరెస్టు చేశారని పేర్కొన్నారు. జయ గ్రూప్ రియల్ ఎస్టేట్ నిర్వాహకుల నుంచి తమ డబ్బులు తమకు ఇప్పించి, న్యాయం చేయాలని ప్రభుత్వానికి బాధితులు కోరారు.

## రాజకీయాలకతీతంగా అన్ని ప్రాంతాల అభివృద్ధి

### తెలంగాణ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: రాజకీయాలకతీతంగా అన్ని ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్షన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ(డిసిసి) అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కాలనీల స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వివిధ కాలనీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలపై టియు ఎఫ్ ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డికి అందజేశారు. దీంతో ఆదివారం స్థానిక మున్సిపల్ కమిషనర్,ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పలు కాలనీల ప్రెసిడెంట్లను కలుపుకొని గౌతమ్ నగర్,ఆదిత్య నగర్,టిఆర్ఆర్ టౌన్షి షిప్,సాయి నగర్,ఎన్ బి ఆర్ కాలనీ,లలిత నగర్,విజయ్ హోమ్స్,రాఘవేంద్ర నగర్, కాలనీలను సందర్శించారు.ఈ సందర్బంగా ఎక్కడెక్కడ సిసి రోడ్లు అవసరం ఉన్నాయి,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఎక్కడ అవసరం ఉంది అనే వాటిని ఇంజనీరింగ్ విభాగం,మున్సిపల్‌కమిషనర్‌లతో చర్చించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా అభ్యున్నతి,అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి,అన్ని కులాల సముచితస్థానంకల్పించాలన్నదే కాంగ్రెస్ అభిలాష అని తెలిపారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల జీవన,వైవిధ్య అంశాలను సర్వే ద్వారా తీసుకుని అందరికీ లబ్ది చేకురే విధంగా కార్యాచరణతో ముందుకు సాగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూ సంస్కరణ చట్టం, ఎంజిఎన్ఆర్ఇజి ఎస్ చట్టం,ఎస్‌సి,ఎస్‌టి సబ్ ప్లాన్ తీసుకు వచ్చిందని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా నేడు రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశం కల్పించాలన్న సంకల్పంతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి సామజిక,ఆర్థిక ప్రయోజనాలు సమాకుర్చాలానే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ నాయకత్వములో రాష్ట్రాన్ని ప టిష్టం చేసే ప్రక్రియ కొనసాగుతుందని చల్లా నరసింహారెడ్డి పేర్కొన్నారు. గతపదేళ్లలో కుల గనన చేయలేక,కుటుంబ సర్వే నిర్వహించుకుని బి ఆర్ ఎస్ తమరాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారు. అం తే కాకుండా పదేళ్లలో ఒక్క పరీక్ష నిర్వహించలేదు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వ పరీక్షలు నిర్వహిస్తే అగ్రవర్ణలకు లబ్ది చేకూరుతుందని తప్పుడు ప్రచారం కు కోరుకుంటున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. మీర్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి,మీర్పేట్ మాజీ ఎం పిటిసి దశరథ,వెంకటేష్ గౌడ్,మాజీ సర్పంచ్ పాండు గౌడ్,గోవర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు చల్లా కవిత బాల్ రెడ్డి,తీగల సాయినాథ్ రెడ్డి,బాలమణి,రాఘవేంద్ర కాలనీ ఫేస్ వన్ వెంకట రెడ్డి,రాఘవేంద్ర కాలనీ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి


### బిఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్: సచివాలయం నగర్ కాలనీల సమస్యల పరిష్కానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటదని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం సచివాలయం నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకోవడంతో కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీల్లో నెలకొన్న సమస్యలను వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కాలనీల్లో పర్యాటించి కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులను కార్పొరేటర్ లచ్చిరెడ్డి శాలువతో సత్కరించి అభినంధించారు. కాలనీ నూతన అధ్యక్షులు పింగళి సాంబశివరావు, జనరల్ సెక్రటరీ గుత్తా బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాల్‌రెడ్డి, సాలాది ఆంజనేయులు, కోశాధికారిఆలేటి రవికుమార్,ఆర్గనైజింగ్‌సెక్రటరీతెల్లంశెట్టిహేమహరీష్, స్పోర్ట్స్ సెక్రటరీ పతంగి శ్రీధర్ కుమార్, కార్యవర్గ సభ్యులు యాదయ్య, మల్ల రవి కుమార్, నరసింహారెడ్డి, ఎన్ఎస్ఆర్ మూర్తి, జనార్ధన్‌రావు ఉన్నారు.

## బిఆర్‌ఎస్‌కు పూర్వ వైభవం తెద్దాం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరిష్‌రావు



ప్రజాపక్షం/షాద్‌నగర్: బిఆర్ఎస్‌కు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరిష్‌రావు సూచించారు. ఆదివారం షాద్‌నగర్ బైపాస్‌లో ఉప్పరిగడ్డ మాజీ సర్పంచ్ సుమిత చందునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం ఫలికి పూల మాల, శాలువాలతో సత్కరించారు. హైదరాబాద్ నుండి మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల పరిధిలోని అంజన్న తండాలో మాజీ జడ్పిటిసి సభ్యుడు మోహన్‌నాయక్ విందు కార్యక్రమానికి వెళ్తున్న నేపధ్యంలో షాద్‌నగర్‌లో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం ఫలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరిష్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని అణచివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుందని, వాటిని తిప్పి కొట్టేందుకు నేతలు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని, ఆ దిశగా నేతు, కార్యకర్తలు పనులు చేయాలని సూచించారు. గెలుపు గుర్రాలకే మొదటి ప్రాధాన్యత వచ్చేందుకు పార్టీ కృషి చేస్తుందని, ప్రభుత్వ వైఫలాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ ఎంఎస్ నటరాజన్, ఎస్సీ, ఎస్టి మాజీ కార్పోరేషన్ చైర్మెన్ రాంబల్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మ ణ్‌నాయక్, మాజీ జడ్పివైస్ చైర్మెన్ ఈట గణేష్, ఉప్పరిగడ్డ మాజీ సర్పంచ్ సుమిత చందునాయక్, ఎస్సీసెల్ కార్యదర్శి నర్సింగ్ రావు, బిసిసెల్ నేతలు విజయ్, లక్ష్మణ్‌నాయక్, మోతిలాల్ నాయక్‌లు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి




### ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.శివకుమార్

ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్: ఎలక్ట్రిషియన్ కమిటి నిబంధనల ప్రకారమే ప్రతి ఒక్కరు పని చేయాల్సి ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే సహించేది లేదని ఎలక్ట్రిషియన్ అసోసియేషన్ అధ్యక్షుడు నందిగామ శివకుమార్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ పట్టణంలోని పద్మావతి పంక్షన్ హాల్‌లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. షాద్‌నగర్ డివిజన్ కమిటి గౌరవ అధ్యక్షులుగా కె.బాల్‌రాజ్, ఇ.యాదగిరి, ముఖ్య సలహాదారుగా బాస రాజేందర్, సభా అధ్యక్షులుగా రహమతుల్లా, అధ్యక్షుడిగా నందిగామ శివకుమార్, ఉపాధ్యక్షులుగా పి. సత్యం, వంశీరాజ్, ప్రధాన కార్యదర్శిగా ఎ.శ్రీకాంత్‌చారి, కోశాధికారులుగా కె.మల్లేష్, ఎం.గణేష్‌ల తోపాటు కమిటి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్.శివకుమార్ మాట్లాడుతూ కమిటి నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. ఐక్యంగా ఉంటేనే సమస్యలను పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో ఎలక్ట్రిషియన్ కమిటి సభ్యుల సమస్యలను త్వరలోనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏ ఇంటి నిర్మాణాల విషయంలో కమిటి నిబంధనల మేరకు పనులు చేయాల్సి ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని ఆకాంక్షించారు.

## పేద ప్రజలకు అండ ఎర్రజెండా

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఓరుగంటి యాదయ్య



ప్రజాపక్షం/తుర్కయంజాల్: కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు అండగా నిలబడేది ఎర్రజెండా అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య అన్నారు.ఆదివారం దుబ్బ యాదయ్య అధ్యక్షతన జరిగిన రాగన్నగూడ జెఎన్ఎన్ యుఆర్ గృహకల్పల శాఖ మహాసభలో ముఖ్యఅతిథిగా ఒరుగంటి యాదయ్య మాట్లాడారు. ప్రజల కష్టాలు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్ర జెండా ఉంటుందని, దేశంలో ప్రజలు తీవ్రమైన ఆర్థిక అసమానతలతో ఉన్నారన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. రాజీవ్ గృహకల్ప కార్యదర్శిగా డి. శివప్రసాద్, సహాయ కార్యదర్శిగా దుబ్బ యాదయ్య, బోడియా నాయక్ లతో పాటు 11 మంది కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు పి. శివకుమార్ గౌడ్, పల్లపు శివకుమార్, కాలనీ అధ్యక్షులు అంజయ్య, సుందరమ్మ, రోజా రాణి, బోడి, చాందిని, సరోజ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకిచ్చిన హామీలు అమలు చేయండి



### తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి ఎమ్మెల్సీ కోదండరామ్‌కు వినతి

ప్రజాపక్షం/షాద్‌నగర్: తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ నియోజకవర్గ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.వెంకట్‌రాంరెడ్డి కోరారు. ఆదివారం ఎమ్మెల్సీ కొదండరాంను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు, ఉద్యమాలు చేశారని వివరించారు. పోలీసుల లాఠీలకు ఎదురువెళ్ళి జై తెలంగాణ అంటూ నినాదాలు చేయడంతోపాటు అనేక కేసులు తమపై వేసుకున్నారని గుర్తు చేశారు. అలాంటి ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి ఆర్థికంగా, రాజకీయంగా అదుకునేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో అమరవీరుల స్థూపం ఏర్పాటు చేయడంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహా ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, తెలంగాన ఉద్యమకారుల కుటుంబాలకు కనీసం రూ.10లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యకారుల కోసం రాష్ట్ర స్థాయిలో కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు 250గజాల చొప్పున ఇంటి స్థలం ఇవ్వాలని, గౌరవ భృతి చెల్లించేందుకు కృషి చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్సీ కొదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల విషయమై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఆర్ల యాదయ్య, టిజి శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, బాలునాయక్, సుధాకర్ అధెట్ల రాజు, జాంగారి నర్సింలు, రవికుమార్ గౌడ్‌లు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత



### ప్రభుత్వరంగసంస్థల చైర్మెన్ వీర్లపల్లి శంకర్

ప్రజాపక్షం/కొత్తూరు: ప్రజా పాలనలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్, షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ వివరించారు. ఆదివారం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ, చేగూరు గ్రామాలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజచేశారు. గ్రామాలకు ఎమ్మెల్యే రాక సందర్భంగా మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, మాజీ ఎంపిటిసి రవీందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు,శాలువాలతోసత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16నెలల్లోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అంధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పేద ప్రజల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగాముందుకు వెళ్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు సంక్షేమ పథకాలను అదేస్థాయిలో తీసుకువెళ్తున్నట్లు వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో పనులు జరిగిన తీరును బట్టి నిధులు విడుదల చేస్తున్నామని,ఎక్కడకూడా నిధుల కోరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మొదటి ప్రాధాన్యత ఇచ్చే విధంగా చూడాల్సిన అవసరం ప్రజలపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహా యాదవ్, గ్రామ కమిటి అధ్యక్షుడు వడ్డే శ్రీను, కుమారస్వామి గౌడ్, కావలి కృష్ణ, సీతా రాములు, నవీన్ గౌడ్, సతీష్‌లున్నారు.

## వృద్ధురాలి మంగళసూత్రం అపహరణ

ప్రజాపక్షం/తుర్కయంజాల్: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో వృద్ధురాలు మెడలో నుంచి మూడు తులాల మంగళసూత్రంగొలుసును ఓ దుండగుడు చోరీకీ పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. బాధితులు,పోలీసుల కథనంప్రకారం ఆదివారం మండలం లోని నోముల గ్రామానికి చెందిన మాదారమోని లక్ష్మ(70) మంచాల రోడ్డు నుండి బస్టాండ్ వైపు కూరగాయల మార్కెట్‌లో ఆకుకూరలు అమ్ముకునేందుకు నడుచుకుంటూ వెళ్తోంది. ఓ దుండగుడు ఆమెను వెంబడిస్తూ వచ్చి ఆమె మెడలోని సుమారు 3 తులాల బంగారు గొలుసు తెంపుకుని కారులో పారిపోయాడు. దీంతో లాబోదిబోమంటూ మొత్తుకుంది. బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు స్థానిక పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ముస్లిం ఓటు బ్యాంకు కోసం దిగజారిపోయిన మమత:అమిత్ షా

**కోల్‌కతా:** ముస్లింల ఓటు బ్యాంకు సంపాదించడం కోసం, వారిని బుజ్జగించడంకోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆపరేషన్ సిందూర్‌ను, వక్ఫ్ సవరణ చట్టాన్ని కూడా వ్యతిరేకిస్తూ నైతికంగా ఎంతకైనా దిగజారిపోవడానికి సిద్ధపడ్డారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా భారీస్థాయిలో ఆరోపణల దండయాత్ర చేశారు. కోల్‌కతాలో ఆదివారంనాడు బిజెపి కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌పార్టీని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూకటివేళ్ళతో సహా అధికారం నుండి పెకలించేయాలని పిలుపు ఇచ్చారు. 2026తో ఇక మమతా బెనర్జీ ముఖ్యమంత్రి పదవికి నూకలు చెల్లిపోవాలని, అక్కడితోనే ఆమె పదవీ అధికారం ఆగిపోవాలన్నారు. ముర్షిదాబాద్‌లో అల్లర్లు తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించినవేనని ఆరోపించారు. ''ముస్లిం ఓటు బ్యాంకు కోసం, వారిని బుజ్జగించడకోసం మమతా దీదీ ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకించారు. ఆ విధంగా చేయడం ద్వారా భారతదేశంలో కోట్లాది మంది తల్లులు,సోదరీమణులను ఆమె అవమానించారు.

## జడ్జిగా చర్లపల్లి పేద బిడ్డ



**ప్రజాపక్షం/చర్లపల్లి :** చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లికి చెందిన మంచాల భిక్షపతి అనితల కూమార్తె పేద దళిత బిడ్డ మంచాల మమత సివిల్ కోర్టు జడ్జిగా ఎన్నికైన సందర్భంగా చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, టిడిపి సీనియర్ నాయకులు రుద్రగోని రాంచందర్ గౌడ్, రుద్రగోని వెంకటేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. చర్లపల్లి నివాసి అయిన కీర్తిశేషులు మంచాల భిక్షపతి హెసిఎల్ కంపెనీలో సాధారణ కార్మకునికిగా పని చేశారని ఆయన కుమార్తె జడ్జిగా ఎన్నికకావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కుటంబ సభ్యులు అశోక్, దీప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



భారత మాజీ రాష్ట్రపతి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి వర్ధంతి సందర్భంగా.. జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించారు.



## ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేత

**ప్రజాపక్షం/దమ్మాయిగూడ :** అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని దమ్మాయిగూడ 5వ వార్డు మాజీ కౌన్సిలర్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ అధ్యక్షులు కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని బండ్ల గూడ వార్డు ఆఫీస్‌లో సురేఖ భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో నలుగురికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మణిపాల్ రెడ్డి, కొత్త రజనీ, వార్డు ఆఫీసర్ సంగయ్య,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్‌నగర్ కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలి




**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** గౌతంనగర్ డివిజన్‌లోని గోపాల్‌నగర్ కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలంటూ కాలనీవాసులు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డిని కోరారు. ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణకుమార్, కార్యదర్శి నాగేష్, సలహాదారులు డిఎస్ఎన్ రాజు, వరసిద్ధి వినాయక ఆలయ చైర్మన్ ఉమామహేశ్వర్, కార్యదర్శి మధుసుధన్, బిఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్‌లు ఎమ్మెల్యేను కల్సి సమస్యలను వివరించారు. తమ కాలనీలో డ్రైనేజి, రోడ్డు, మంచి నీటి సరఫరా లాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆవిర్భావ వేడుకలకు సిద్ధం



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఉదయం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించేందకు యంత్రాంగం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. ముందుగా కీసర చౌరాస్తా వద్ద తెలంగాణా అమర వీరుల స్మారక చిహ్నం వద్ద అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తారు. అనంతరం ఆయన సభలో మాట్లాడుతారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి ఈ కార్యక్రమంలో సత్కరిస్తారు. కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణాన్ని రంగురంగుల దీపాలతో అలంకరించారు.

## ఆవిర్భావ ఏర్పాట్ల పరిశీలన



**ప్రజాపక్షం/వికారా బాద్ ప్రతినిధి :** వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా గ్రౌండ్‌లో ఏర్పాట్లను ఆర్‌డిఓ వాసుచంద్ర, ఉద్యానవన శాఖ అధికారి సత్తార్, వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మి నారాయణతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పశీలిస్తున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి లోటు పాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారు.

# చిల్కూరు రిజర్వ్ ఫారెస్ట్‌లో ఘనంగా 'నాక్టర్నల్ వాక్'



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** డెక్కన్ వుడ్స్, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థకు చెందిన పర్యావరణ పర్యాటక బ్రాండ్ శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు మంచిరేవుల ఫారెస్ట్ ట్రెక్ పార్క్‌లో 'నాక్టర్నల్ వాక్', 'నేచర్ క్యాంప్', 'బర్డ్ వాక్' కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిందని అటవీ అభివృద్ధి సంస్థ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) ఎస్.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకృతి ప్రేమికులకు ప్రాజెక్ట్ మేనేజర్ కె.సుమన్, ప్రధాన నేచరలిస్ట్ అఖిల్, నేచరలిస్ట్ అపరంజని లు హాజరై, ప్రకృతివన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కలిగించారు. ప్రతి భాగస్వామి తమ స్వంత గుడారాలను ఎలా వేసుకోవాలో, తీయాలో నేర్చుకునేలా ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఈ ప్రక్రియలో పాల్గొనడం ద్వారా వారి అవుట్‌డోర్ నైపుణ్యాలు మరింత అభివృద్ధి చెందాయన్నారు. రాత్రి సమయానికి క్యాంప్ ఫైర్ ఏర్పాటు చేసి. దానిచుట్టూ ప్రకృతి ఆధారిత ఆటలు, ఇంటరాక్టివ్ కార్యక్రమాలు సాగాయి. ఆ తర్వాత నాక్టర్నల్ వాక్ వాక్ అడవిలో రాత్రి పూట నడక కోసం ముందుగా బుక్ చేసుకున్న వారు అడవిలో నిర్వహించిన 'నాక్టర్నల్ వాక్'లో భాగంగా రాత్రిపూట అడవిలో వినూత్న అనుభూతిని పొందారు. ఈ సందర్భంగా, టిజిఎఫ్‌డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎకో టూరిజం రంజిత్ నాయక్ మాట్లాడుతూ... 'ఫారెస్ట్ ట్రెక్ పార్క్‌లో' డెక్కన్ వుడ్స్ ట్రైల్స్' పేరుతో పర్యావరణ శిబిరాలను నిర్వహిస్తున్నామని' ప్రకటించారు. పూర్తిగా అభివృద్ధి చేయబడిన ఈ క్యాంప్‌సైట్ ఇప్పుడు ప్రకృతి ప్రేమికులు, విద్యార్థులు, కళాశాలలు మరియు పాఠశాలల కోసం అందుబాటులో ఉందని తెలిపారు. 'ఈ శిబిరాలు పూర్తిగా పర్యావరణహితంగా ఉండి, ప్రకృతితో అనుబంధాన్ని పెంపొందించడానికి, మరియు వన్యసంపద ప్రాముఖ్యతను తెలియజేయడానికి రూపొందించబడ్డాయి' అని ఆయన అన్నారు. అలాగే, ఈ శిబిరాలు మద్యం రహితంగా నిర్వహించబడతాయని, కుటుంబాలు సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా వాతావరణాన్ని రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు 9493549399, 9885298980లపై సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ ఎకో టూరిజం వి.తనుజ, ప్లాంటేషన్ మేనేజర్ రాజేంద్ర కుమార్, ఎఫ్.ఆర్.ఓ.శ్రీనివాస్, ప్రాజెక్ట్స్ మేనేజర్ కె.సుమన్, ప్రధాన నేచురలిస్టు అఖిల్, నేచురలిస్టు అపరంజని, పర్యవేక్షకుడు కిరణ్, బాబు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అందరివాడు



**ప్రజాపక్షం/అల్వాల్ :** మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 21వ వారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు జ్ఞాన మాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి డిహెచ్ఎస్‌పిఎస్ మేడ్చల్ జిల్లా సెక్రెటరీ సహదేవ్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరివాడని ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో దళితుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వ కృషి చేయాలన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అందరికి ఆదర్శనీయమన్నారు. సమాజంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అల్వాల్ మండల సెక్రెటరీ బాబు, అసిస్టెంట్ సెక్రెటరీ వెంకటేష్, నరేంద్ర చారి, సిపిఐ అధ్యక్షులు కృష్ణ, దళితరత్న పోతురాజు శ్రీనివాస్, రాజేష్, గుమ్మడి నరసింహ, మేకల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంతో నియోజకవర్గం అభివృద్ధి



**ప్రజాపక్షం/కాప్రా :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఉప్పల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో శరవేగంతో అభివృద్ధి చెందుతోందని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వరరెడ్డి అన్నారు. కాప్రా డివిజన్‌లోని మల్లికార్జుననగర్‌లో గతకొద్ది కాలంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులను పురస్కరించుకొని స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కల్సి కాలనీవాసులు ఆయనను ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో జవహర్‌నగర్ నుండి నాగారం చెరువు వరకు స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ పనులను చేపట్టామన్నారు. పార్టీ శ్రేణులు నాగశేషు, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, అంజిరెడ్డి, సీతారాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేందర్, మల్లికార్జుననగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు శ్రీనివాసరావు, జగదీష్, కాంతారావు, సయ్యద్ కురేషి, శంకర్, కెపి రాజు, మహదేవ్, జగన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు : కలెక్టర్ ప్రతీక్‌జైన్

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నేడు రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. జున్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని అయన తెలిపారు.

# పంచాయతీలకు పక్కా భవనాలు లేక ఇబ్బందులు

నివాస గృహల్లో నిర్వహిస్తున్న అధికారులు, పట్టించుకోని ప్రభుత్వాలు



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా పక్కా గ్రామ పంచాయతీ భవనాలు 365 ఉన్నవి. భవనాలు లేని గ్రామపంచాయతీలు 211, శిథిలావస్థకు చేరిన గ్రామపంచాయతీలు 51, కొత్తగా నిర్మించే గ్రామపంచాయతీలు 277, గ్రామ పంచాయతీల పాత్ర ప్రధానం వీటికి పరిపాలన పరమైన సౌలభ్యం కోసం అన్ని సదుపాయాలతో కూడిన పక్కా భవనాలు అవసరం, సర్పంచుల పదవీ కాలం ముగిసి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నా పక్కా భవనాలు మాత్రం నేటికి ఏర్పడలేదు ఏళ్ల తరబడి చాలా పంచాయతీలు అద్దె ,సామాజిక భవనాలు ,పాఠశాలలు ,రేకుల షెడ్లు, మహిళా సంఘాలకు సంబంధించిన వాటిలోనే నిర్వహించల్సి వస్తుంది. గ్రామ కార్యదర్శులతో పాటు వివిధ పనులపై వెళ్లే వారికి ఇబ్బందులు తప్పడంలేదు , వికారాబాద్ మండల పరిధిలోని పులుసుమామిడి ,ఎర్రవల్లి, ధారూర్ మండల పరిధిలలోని మున్నూర్‌సోమారం, గడ్డమిది గంగారం, గట్టెపల్లి, నాగరం ,కొన్ని గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణం కోసం నిధులు మంజూరైన సందర్భంగా పనులు మొదలు పెట్టి శ్లాబు వరకు పూర్తి చేసి వదిలేశారు. నూతన గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు లేవు, తాండూర్ మండల పరిధిలోని సిరిగిపేట్ ,సిరిగిపేట్, గోనూరు, పర్వతాపూర్, వీరారెడ్డి పల్లి, అల్లాపూర్, దెబ్బ తిన్నాయి. చాలా గ్రామ పంచాయతీలు అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. కొడంగల్ మండలంలోని పర్సాపూర్ ఉడిమేశ్వరం చిన్ననందిగామ పెద్దనాందిగమ్మ, సంగాయిపల్లి, అంగిడిరైచూర్ ,బొంరాస్‌పేట్, దౌల్తాబాద్‌లో పరిగిలో నియోజకవర్గంలోని, వికారాబాద్ నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పాటు అయిన గ్రామ పంచాయతీలకు పక్కా భవానలు లేక నివాస గృహాల్లో నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకు దగ్గరకు వస్తున్న ఎన్నికలు నిర్వహించలేదు ,పక్కాభవనాలపై దృష్టి పెట్టడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నిధులు లేక గ్రామ పంచాయతీ పాలన గాడి తప్పిందని చర్చించుకుంటున్నారు.

# నాలాలను మింగేస్తున్న కాలనీ వాసులు

మూడు విభాగాల అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

మరోసారి ప్రమాదం జరిగితే తప్ప స్పందించరా...?

ప్రశ్నిస్తున్న ఇందిరానగర్ బస్తీవాసులు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో నాలాలు, చెరువులు, కుంటల పూడిక తీత విషయంలో అన్ని విభాగాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంటారు. కానీ కాలనీలు, బస్తీల్లో నాలాలను మింగేసి మరీ ప్రహరీ గోడలు, పార్కింగ్ షెడ్‌లను నిర్మిస్తున్నా అధికారులు పట్టనట్లుగా వ్యవహరించడం వెనుక ఆంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరోసారి ప్రమాదాలు జరగకముందే అధికారులు నిద్రమత్తుని వీడి చర్యలు చేపట్టాలని పలు బస్తీల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నాలాల కబ్జాల విషయంలో ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజలు కోరుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి, ఇందిరానగర్‌కి ఆనుకుని ఎస్‌విఎస్ అపర్ణ విల్లాస్ కాలనీ ఉంది. ఈ కాలనీకి, ఇందిరానగర్ బస్తీకి ఆనుకుని ఓ నాలా ఉంటుంది. అయితే విల్లా నంబరు ఏడులో నివాసముండే వ్యక్తులు యథేశ్చగా నాలాపై కారు పార్కింగ్ కోసం షెడ్‌ని నిర్మించడంతో పాటు ఏకంగా గేటుని ఏర్పాటు చేసి నాలా కనిపించకుండా మూసివేశారు. ఇట్టి విషయంపై స్థానిక బిఆర్ఎస్ నాయకుడు, బస్తీ వాసుడు షకీల్ నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్, మండల తహశీల్దార్, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఇట్టి నాలా కబ్జాను తక్షణమే తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌ని కోరగా నాలా విషయం ఇరిగేషన్ విభాగానికి సంబంధించిందని, తన ఆధీనంలోకి రాదని చేతులు దులుపుకున్నట్లు షకీల్ తెలిపారు.

అయితే గత వర్షాకాలంలో సాయినగర్‌లోని ఓ నాలా భారీ వర్షాలకు చిన్నారి బాలుడు కొట్టుకుపోయిన విషయం అందరికీ తెలిసిందే. అయితే మూడు విభాగాల అధికారులు తమ ఆధీనంలోకి రాదని చేతులు దులుపుకోవడం గమనార్హం. గతంలో మాదిరిగానే మరోసారి నాలాలో ఘటన జరిగితే తప్ప అధికారుల్లో చలనం రాదా అని ఇందిరానగర్ బస్తీ వాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా మూడు విభాగాల అధికారులు స్పందించి తక్షణమే నాలాపై కబ్జాను తొలగించాలని బస్తీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా మండల రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడానికి గల కారణమేమిటో తెలియడం లేదని బిఆర్ఎస్ నాయకుడు షకీల్ ఆరోపిస్తున్నారు. వర్షాకాలం సమీపించకముందే అధికారులు స్పందించి నాలాపై కబ్జాను తొలగించాలని డిమాండ్ చేస్తున్నాడు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తానని షకీల్ హెచ్చరించారు.

## అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న ఆరుగురు రిమాండ్




**ప్రజాపక్షం/పరిగి:** అక్రమ మైనింగ్ చేస్తున్న క్వారీ సిబ్బంది ఇటాచి ,ట్రాక్టర్ డ్రైవర్‌తో సహ ఆరుమందిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పరిగి పట్టణ కేంద్రంలో అదివారం విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామ శివారులో మైనింగ్ క్వారీ వద్ద ప్రభుత్వ నియమాలకు విరుద్దంగా ప్రభుత్వ భూమిలో అక్రమంగా పేలుడు పదార్థాలను ఉపయోగిస్తూ ,నియమ నిబంధనలు పాటించకుండా మైనింగ్ చేస్తు 3ఇటాచి, ఒక ట్రాక్టర్ ద్వారా రాయిని బయటకు తీసి అమ్ముతూ అక్రమ లాభాలు గడిస్తున్నారని సమాచారంతో రెవెన్యూ అధికారులు పోలీసులు ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. అట్టి దానిపై నర్సింలు నాయబ్ తహసీల్దార్ ఫిర్యాదు మేరకు శ్రీసాయి కృష్ణ స్టోన్స్ యజమాని నాగిరెడ్డిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మైనింగ్ వారిన పరిశీలించగా అక్కడ బ్లాస్టింగ్ వాడిన కంప్రెసన్ వైర్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని అక్రమ మైనింగ్ చేస్తున్న క్వారీ సిబ్బంది డ్రైవర్‌తో సహ 6 మందిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించడం జరిగిందని, మైనింగ్ లీజ్ యజమాని నాగిరెడ్డి జీవన్‌లు పరారీలో ఉన్నారని వారి జాడ కోసం ప్రత్యే టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనంద్‌కుమార్ పాల్గొన్నారు.

నాగర్
కర్నూల్ జిల్లా వెల్దండలోని జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల 1998–99 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం కల్వకుర్తి పరిణయం ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. సమ్మేళనంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు. 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ జీవిత విశేషాలను పంచుకున్నారు.



## అమృత్‌సర్‌లో ఉగ్రవాద, దోపిడీ మాడ్యుల్ గుట్టురట్టు

ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పంజాబ్ పోలీసులు


**చండీఘర్ :** పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతు కలిగిఉన్న బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ (బికెఐ) నిర్వహిస్తున్న ఉగ్రవాద, దోపిడీ మాడ్యుల్‌ను భగ్నం చేసినట్లు ఆదివారం పంజాబ్ పోలీసులు చెప్పారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) గౌరవ్ యాదవ్ మాట్లాడుతూ పంజాబ్‌లోని సరిహద్దు జిల్లాలను లక్ష్యంగా చేసుకుని బికెఐ సభ్యుడు జీవన్ ఫౌజీ ఈ దోపిడీ రాకెట్‌ను నిర్వహిస్తున్నాడని చెప్పారు. ఆయన ఇద్దరు సహచరులు వెరోవాల్ నివాసి కరణ్‌ప్రీత్ సింగ్, తర్న్ తరన్‌లోని గోయిండ్వాల్ నివాసి గుర్‌లాల్ సింగ్ అలియాస్ హర్మన్‌ను అరెస్ట్ చేసినట్లు ఆయన చెప్పారు. వారి వద్దనుంచి ఒక 30బోర్ పిస్టల్, లైవ్ కార్ట్రిడ్జ్‌ను కూడా స్వాధీనం చేసుకున్నామని తెలియజేశారు. ఫౌజీ కరణ్‌ప్రీత్, గుర్‌లాల్‌కు పిస్టల్ అందజేసి అమృత్‌సర్ ఏరియాలోని ఒక ఫర్నీచర్ షాప్ వద్ద కాల్పులు జరపాలని ఆదేశించాడని డిజిపి వెల్లడించారు. ఈ కాల్పులు దోపిడీ ప్రయత్నంలోఏ భాగమన్నారు. కెనడాలో నివాసం ఉంటున్న షాప్ యజమాని బంధువు నుంచి బదులుగా తీసుకున్న ప్రతిఫలాన్ని డిమాండ్ చేస్తూ ఈ కాల్పుల సంఘటనకు పాల్పడ్డాడని ఆయన చెప్పారు. ఈ కేసుకు సంబంధించి లోతైన దర్యాప్తు జరుగుతున్నదని, ఈ ఉగ్రవాద నెట్‌వర్క్ ముందూ వెనక సంబంధిత వ్యక్తులు ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నామని డిజిపి గౌరవ్ యాదవ్ వివరించారు. తర్న్ తరణ్, ఫజిల్కా ప్రాంతాలలో నిఘావర్గాల ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఇద్దరు వ్యక్తుల సమాచారం అందిందని, ఆ ఇద్దరినీ అరెస్ట్ చేశామని అమృత్‌సర్ నగర కమిషనర్ ఆఫ్ పోలీస్ (సిపి) గుర్‌ప్రీత్ సింగ్ భుల్లార్ ఈ ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. సుల్తాన్‌విండ్ ప్రాంతంలో దాచి ఉంచిన ఆయుధాలను స్వాధీనం చేసుకునేందుకు వెళ్లిన సమయంలో వారు పోలీస్ పార్టీపై కాల్పులు జరిపేందుకు యత్నించారని పోలీస్ కమిషనర్ భుల్లార్ వివరించారు.

## బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి...

# కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ 'సై'!

ప్రతిపాదనతో పార్టీ అధ్యక్షుడిని అభ్యర్థించనున్న ఎల్‌జెపి (రామ్‌విలాస్) పార్టీ కీలక సమావేశం

తెరవెనుక ఉండి చక్రం తిప్పుతున్న పార్టీ అధినేత చిరాగ్




**న్యూఢిల్లీ :** దేశ రాజకీయాలలో కీలకంగా మారనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు అక్కడి ప్రధాన రాజకీయ పార్టీలు తాజాగా వ్యూహ ప్రతివ్యూహాల రచన మొదలుపెట్టాయి. ఈ నేపథ్యంలో లోక్ జన్‌శక్తి పార్టీ (రామ్‌విలాస్) త్వరలోనే తన కార్యనిర్వాహక సభ్యులతో ఒక సమావేశం నిర్వహించి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కూడా అయిన చిరాగ్ పాశ్వాన్‌ను రాబోయే బిహార్ శాసనసభ ఎన్నికల్లో పోటీచేయాలనే ప్రతిపాదనను కార్యనిర్వాహక సభ్యుల సమావేశంలో రూపొందించి ఆయననుఅభ్యర్థించేందుకు రంగం సిద్ధమైంది. మే 30న బిహార్‌లోని బిక్రమ్ గంజ్‌లో ఆ పార్టీ నాయకులు సమావేశమయ్యారని ఆ పార్టీకి చెందిన విశ్వసనీయవర్గాలు తెలిపాయి. అయితే ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభలో ప్రకటించిన కొన్ని గంటలలోనే ఆలోచనకు మద్దతు ఇవ్వడానికి పాశ్వాన్ స్వయంగా తన కుతానుగా ఆ సమావేశానికి గైర్హాజరయ్యారు. కాగా మళ్లీ ఎగ్జిక్యూటివ్ సభ్యుల సమావేశం ప్రతిపాదన వ్యూహరచనతో ముందడుగు వేసి పార్టీ అధినేత చిరాగ్ పాశ్వాన్‌ను అభ్యర్థించనుంది. ముఖ్యంగా పాశ్వాన్ అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేయాలన్న నిర్ణయానికి వస్తే ఆయన ఆనవాయితీగా వస్తున్న ఎస్‌సి రిజర్వ్‌డ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాకుండా జనరల్ కేటగిరీ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఉన్నదని పార్టీ వర్గాలు తెలియజేశాయి.గతంలో దళిత సామాజికవర్గానికి చెందిన నాయకులు పోటీచేయాల్సి వస్తే ఎస్‌సి అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఎంచుకునేవారు. ముఖ్య కేంద్ర భాగమైన అసెంబ్లీ నియోజకవర్గ బయట అంగీకరించడం అనేది ఒక తెలివైన నాయకుడిగా తనను తాను ప్రొజెక్టింగ్ చేయడమే ఈ తీసుకున్న నిర్ణయంలో ఒక భాగమని ఒక సందేశాన్ని బయటకు పంపించడమే ఈ నిర్ణయం వెనకనున్న ఒక ముఖ్యోద్దేశంగా తెలియజేశారు.లోక్‌జన్‌శక్తి (రాంవిలాస్) ఎంపి అరుణ్ భర్తీ 'పిటిఐ'తో మాట్లాడుతూ బిహార్ కేంద్రంగానే పాశ్వాన్ రాజకీయాలు కొనసాగిస్తారని, ఆయన తరచూ బిహార్ రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడుతూ ఉంటారని, ఆయన 'బిహార్ ఫస్ట్... బిహారీ ఫస్ట్' అనే అజెండాను కేంద్ర మంత్రిగా ముందు పెట్టారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిహార్ నేలపైన జన్మించిన పాశ్వాన్ తన అజెండాను బిహార్ అసెంబ్లీనుంచే గళం విప్పడం మంచిదే అని ఎల్‌జెపి (రాంవిలాస్) ఎంపి అరుణ్ భర్తీ అన్నారు. బిహార్‌లో ఎల్‌జెపి (రామ్‌విలాస్) పార్టీ బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఏకు కండబలంగా ఉన్నటువంటి పార్టీ. అంతేకాకుండా ఎన్‌డిఏలో మూడవ అతిపెద్ద సభ్యుడిగా ఉన్న పార్టీ అని కూడా చెప్పవచ్చు. ముఖ్యంగా బిజెపి తర్వాత ముఖ్యమంత్రి పదవిలో ఉండి జనతాదళ్ (యునైటెడ్)కు నేతృత్వం వహిస్తున్న నితీశ్‌కుమార్ పార్టీ రెండవస్థానంలో ఉండగా, ఎల్‌జెపి (రామ్‌విలాస్) మూడవ అతిపెద్ద పార్టీగా ఉన్నది.అయితే ఈ భాగస్వామ్య పార్టీల మధ్య ఇంకా సీట్ల సర్దుబాటు, కేటాయింపుల ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు. ఈ నేపథ్యంలో అక్టోబర్‌నవంబర్‌లో జరుగనున్న బిహార్ శాసన సభ ఎన్నికలలో ఎల్‌జెపి (రాంవిలాస్)కు చెందిన ప్రధాన నాయకుడు పోటీ చేస్తున్నారనే సందేశం పార్టీ వర్గాలలో కూడా కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని భర్తీ చెప్పారు.

ఫోకస్

# ఆరోగ్యం

## మలేరియాపై పోరాటంలో టిఆర్1 కణాల నాయకత్వం!

మలేరియాకు రోగనిరోధకను పెంచడానికి టిహెచ్1 కణాలు కాకుండా, టిఆర్1 (టైప్1 రెగ్యులేటరీ టి–కణాలు) ప్రధాన పాత్ర పోషిస్తాయని తాజా అధ్యయనం వెల్లడించింది. ఇప్పటి వరకూ టిహెచ్ 1 కణాలే రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్న అభిప్రాయాన్ని ఈ అధ్యయనం సవాలు చేస్తున్నది. టిఆర్1 కణాలు లేదా టైప్1 రెగ్యులేటరీ టి–కణాలు రోగనిరోధక వ్యవస్థను నియంత్రించడంలో కీలక పాత్ర పోషించే సిడి4+ సహాయక టి–కణాల ప్రత్యేక సమూహం. వ్యాధికారక క్రిములపై దాడి చేసే ఇతర టి–కణాల మాదిరిగా కాకుండా, టిఆర్1 కణాలు వాపును తగ్గించడం, అధిక రోగనిరోధక ప్రతిచర్యలను నివారించడం ద్వారా రోగనిరోధక ప్రతిస్పందనలను నియంత్రిస్తాయి. కాగా, సిడి4+ కణాలు (సహాయక టి–కణాలు) అనేవి ఒక రకమైన తెల్ల రక్త కణాలు (లింఫోసైట్స్). ఇవి అనుకూల రోగనిరోధక శక్తిలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ప్లాస్మోడియం ఫాల్సిపరం లేదా మలేరియా సోకినప్పుడు, శరీరం పరాన్నజీవితో పోరాడటంలో, అధిక రోగనిరోధక నష్టాన్ని నివారించడంలో ముఖ్యభూమిక నిర్వహిస్తాయి. టిఆర్1 కణాలు వాపును నియంత్రించడం ద్వారా రోగనిరోధక సహనాన్ని ప్రోత్సహిస్తాయి. పరాన్నజీవితో సహజీవనాన్ని అనుమతిస్తాయి. తీవ్రమైన అనారోగ్యాన్ని నిరోధించే క్లినికల్ రోగనిరోధక శక్తిని అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి. ఇవి శాంతి పరిరక్షకులుగా కూడా పనిచేస్తాయి. శరీరాన్ని రక్షించడానికి వీలుగా రోగనిరోధకను పర్యవేక్షిస్తాయి. సాధారణంగా శరీర నిర్మాణంలోనే కొన్ని భాగాలు రోగ నిరోధక వ్యవస్థలుగా పని చేస్తాయి. ఉదాహరణకు చర్మం, శ్లేష్మ పొరలు శరీరంలోకి వ్యాధికారిక క్రిములు ప్రవేశించకుండా నిరోధిస్తాయి. మనిషిపై దాడి చేసి, ఆరోగ్యాన్ని దెబ్బతీసే పలు రకాల క్రిములపై ఇవి యుద్ధం చేస్తాయి. అదే విధంగా సహజ రోగ నిరోధక శక్తి కూడా శరీరంలో ఉంటుంది. న్యూట్రోఫిల్స్ వంటి తెల్ల రక్త కణాలు, మాక్రోఫేజెస్, సహజ కిల్లర్ కణాలు అనేవి ప్రధానమైన రోగ నిరోధకాలు. అదేరీతిలో వివిధ రుగ్మతలపై టిఆర్1 కణాలు సమర్థవంతంగా యుద్ధం చేస్తాయి. ముఖ్యంగా మలేరియా సూక్ష్మ క్రిములను నాశనం చేస్తాయి.



## భయపెడుతున్న ఎఇ



ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో సూక్ష్మంగా ఎఇగా పిలిచే ఎల్వియోలార్ ఎచినోకోకోసిస్ (Alveolar Echinococcosis) వ్యాధి వ్యాప్తి ఆందోళన కలిగిస్తున్నది. ఇది ఎచినోకోకోసిస్ మల్టీలొక్యులారిస్ అనే అరుదైన పరాన్నజీవి ద్వారా వ్యాపించే వ్యాధి. ఈ టేప్‌వార్ లార్వా దశ వల్ల ఎఇ వ్యాధి ప్రబలుతుంది. ఈ వ్యాధి ముఖ్యంగా కాలేయాన్ని ప్రభావితం చేస్తుంది . క్యాన్సర్‌లాంటి లక్షణాలు కూడా ఉంటాయి. ఎఇ వ్యాధి ప్రధానంగా అడవి నక్కలు, కుక్కలు, పిల్లులు వంటి జంతువుల ద్వారా వ్యాపిస్తుంది. వాటి మలం ద్వారా వ్యాపిస్తాయి. పొరపాటున మాన శరీరంలోకి వెళితే, కాలేయాన్ని అంటిపెట్టుకొని లార్వాగా అభివృద్ధి చెందుతాయి. ఈ లార్వాలు కాలేయంలో కణజాలాన్ని నాశనం చేస్తూ, క్యాన్సర్‌లాంటి గడ్డలకు కారణమవుతాయి. ఏర్పరుస్తాయి. ఎఇ వ్యాధి ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు కనిపించకపోవచ్చు. కానీ, వ్యాధి పురోగమించేకొద్దీ, సమస్యలు మొదలవుతాయి. పొట్ట ఎడమవైపు పైభాగంలో నొప్పి లేదా అసౌకర్యం కలుగుతుంది. బరువు తగ్గడం, అలసటతోపాటు, కొన్ని సందర్భాల్లో పచ్చకామెర్ల వ్యాధి కూడా సోకవచ్చు. మొత్తం మీద ఎఇ వ్యాధి లక్షణాలు ఇతర కాలేయ వ్యాధులతో పోలి ఉంటాయి కాబట్టి సరైన నిర్ధారణ కోసం వైద్య పరీక్షలు అవసరం. అల్ట్రాసౌండ్ సిటి స్కాన ఎంఆర్‌ఐ వంటి పరీక్షలు కాలేయంలో గడ్డలను గుర్తించడానికి ఉపయోగపడతాయి. సెరోలాజికల్ పరీక్షల ద్వారా రక్తంలో ఎచినోకోకోసిస్ ఎగ్స్ యాంటీబాడీలను గుర్తించవచ్చు. బయోప్సీ విధానాన్ని కూడా కొంత మంది వైద్యులు సూచిస్తున్నారు. కాలేయ గడ్డల నుంచి మనూనాలు తీసుకొని, వాటిని పరీక్షించడం ద్వారా రోగ నిర్ధారణ చేస్తారు. ప్రస్తుతానికి ఈ వ్యాధికి చికిత్స అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నది. శస్త్రచికిత్సతో కాలేయంలో ఉన్న పరాన్నజీవి గడ్డలను పూర్తిగా తొలగించడం. కానీ, ఇది అన్ని సందర్భాల్లో సాధ్యపడదు. అల్బెండజోల్ వంటి బెంజిమిడజోల్ ఔషధాలను దీర్ఘకాలం (కనీసం 2 సంవత్సరాలు) ఉపయోగించడం మరో విధానం. అయితే, ఈ చికిత్స పూర్తిగా వ్యాధిని నయం చేయకపోవచ్చు. అత్యంత తీవ్రమైన సందర్భాల్లో, కాలేయ మార్పిడి అవసరమవుతుంది. కానీ, ఇది ప్రమాదకరమైనది. అంతేకాదు, ఎఇ మళ్లీ వచ్చే ప్రమాదం లేకపోలేదు. కాబట్టి, వ్యాధి సోకిన తర్వాత వైద్యం కోసం పరుగులు తీసేబదులు, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. కుక్కలు, పిల్లులకు యాంటీపారసైటిక్ మందులు ఇప్పించాలి. పశువుల డివార్మింగ్ అత్యవసరం. కూరగాయలు, పండ్లు, ఇతర ఆహార పదార్థాలను శుభ్రంగా కడిగిన తర్వాతే భుజించాలి. తరచు చేతులను శుభ్రపరచుకోవాలి. ప్రధానంగా పశువులను తాకిన తర్వాత చేతులు కడుక్కోవాలి. అడవి నక్కలు, కుక్కలు వంటి జంతువులకు దూరంగా ఉండడం శ్రేయస్కరం.

## రష్యాలో కొవిడ్ తరహా వ్యాధి

రష్యాలోని కొన్ని ప్రాంతాల్లో కొవిడ్ తరహా వ్యాధి ప్రబలుతున్నది. తీవ్రమైన జ్వరం, దగ్గు, ఒక్కోసారి శ్లేష్మంలో రక్తం పడడం వంటి లక్షణాలు వెలుగు చూవాయి. సాధారణంగా తీవ్రమైన కొవిడ్ కేసుల్లో ఇలాంటి లక్షణాలు ఉంటాయి. కానీ, కొవిడ్ లేదా ఫ్లూ కాదని వైద్య పరీక్షల్లో స్పష్టమవుతున్నది. దీనితో, కొవిడ్ తరహాలో వచ్చిన కొత్త వ్యాధి ఏమిటోనని రష్యా ప్రజలు ఆందోళన చెందుతున్నారన్న వార్త సోషల్ మీడియాలో చక్కర్లు చేస్తున్నది. కొంత మంది రోగులు దీర్ఘకాలంలో ఈ లక్షణాలతో బాధపడుతున్నారని 'షాట్' అనే టెలిగ్రామ్ చానెల్ ఒక వార్తా కథనాన్ని ప్రసారం చేసింది. అనంతరం స్థానిక మీడియాతోపాటు, సామాజిక మాధ్యమాల్లో ఈ వ్యాధిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. అయితే, రష్యాతోపాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) కూడా ఈ వార్తలను ఖండించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. రష్యా అధికారులు చేసిన ప్రకటనను అనుసరించి, ఈ కేసులు కొత్త వైరస్ వల్ల కాకుండా, మైకోప్లాస్మా న్యూమోనియా అనే బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల నమోదవుతున్నాయి. ఈ వ్యాధిని సాధారణంగా 'వాకింగ్ న్యూమోనియా' అని పిలుస్తారు. ఇందులో దగ్గు, జ్వరం వంటి లక్షణాలు దీర్ఘకాలం ఉంటాయి. రష్యా ఆరోగ్య సంస్థ 'రొస్పోట్రెబ్నాజర్'ను అనుసరించి, దేశంలో కొత్త వైరస్ లేదా గుర్తించని పాథోజన్ వ్యాపిస్తున్న దాఖలాలు ఏవీ లేవు. మైకోప్లాస్మా న్యూమోనియా అనేది కొత్త వైరస్ కాదు. దీనిని కొంత మంది రోజులు కొవిడ్ కంటే తీవ్రమైనదిగా పేర్కొంటుండగా, దీర్ఘకాలం పాటు అలాంటి లక్షణాలు మైకోప్లాస్మా న్యూమోనియాలో సహజమని అధికారులు స్పష్టం చేస్తున్నారు.



## మహమ్మారిపై డబ్ల్యుహెచ్‌ఒ దృష్టి

దుర్మార్గ విధానాలు పునరావృతం కాకూడదన్న ఉద్దేశంతో, అంతర్జాతీయ స్థాయిలో మహమ్మారిపై పోరాటానికి ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉండాలని ప్రాథమికంగా నిర్ణయించింది.

కొవిడ్ సృష్టించిన నష్టం.. కలిగించిన కష్టం తర్వాత ప్రపంచ దేశాలన్నీ మరో విపత్తును ఊహించడానికే భయపడుతున్నాయి. చాలా దేశాలు ఇంకా కొవిడ్ ప్రభావం నుంచి కోలుకోలేదు. ఈ నేపథ్యంలో, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) తాజా సమావేశంలో మహమ్మారిని ఎదుర్కోవడానికి అవసరమైన చర్యలు, ప్రబలినప్పుడు పరస్పర సహకారం వంటి అంశాలపై దృష్టి సారించింది. మహమ్మారిపై ఒక ఒప్పందాన్ని ఆమోదించింది. డబ్ల్యుహెచ్‌ఒ ఈ విధంగా పాండమిక్‌పై ప్రపంచ దేశాల మధ్య ఒప్పందాన్ని ప్రతిపాదించి, ఆమోదించడం ఇదే మోదటి సారి. అంతేగాక, 2003లో పొగాకు నియంత్రణ ముసాయిదా సమావేశం తర్వాత జరిగిన చట్టపరమైన రెండో పత్రం ఇది. ప్రపంచ ఆరోగ్య నిర్మాణాన్ని బలోపేతం చేయడమే దీని ప్రధాన లక్ష్యం. మహమ్మారి సమయంలో రోగ నిర్ధారణ, టీకాలు, చికిత్సకు సంబంధించి సమాన ప్రాప్యతను నిర్ధారించడానికి అంతర్జాతీయ సహకారాన్ని కోరుతున్నది. ఇందుకుగాను, కొన్ని మార్గదర్శక సూత్రాలను నిర్దేశిస్తున్నది. ఈ ఒప్పందంపై ఇప్పటి వరకూ 60 దేశాలు సంతకం చేశాయి. కొవిడ్ ఉధృతి తగ్గుతున్నప్పుడు, దాని సబ్ వేరియంట్ ఒమిక్రాన్ విపరీతంగా వ్యాప్తి చెందినప్పుడు, ఇలాంటి ఒప్పందం అవసరాన్ని గురించిన చర్చ మొదలైంది. పేద దేశాలు వ్యాక్సిన్లు లభించక అల్లాడిపోతే, ధనిక దేశాలు వ్యాక్సిన్లను నిల్వ చేసుకున్న విధానాన్ని డబ్ల్యుహెచ్‌ఒ తప్పుపట్టింది. అలాంటి దుర్మార్గ విధానాలు పునరావృతం కాకూడదన్న ఉద్దేశంతో, అంతర్జాతీయ స్థాయిలో మహమ్మారిపై పోరాటానికి ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉండాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అనంతరం ప్రపంచ దేశాలతో చర్చలు జరిపి, చివరికి ఒప్పందాన్ని ఆమోదించింది.



ఈ శీర్షికన ఇచ్చిన సమాచారం కేవలం పాఠకుల అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించడం తప్పనిసరి

## 'థంబ్' సిస్టమ్ రద్దు చేయాలి

**భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు**



**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక, సుతారి, సెంట్రింగ్ సంఘాలతో ఆదివారం సమావేశ ం నిర్వహించారు. భవన నిర్మా ణ కార్మిక సంఘం జిల్లా ప్రధా న కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తీరడం లేదని, థంబ్ సిస్టం రద్దు చేయాలని, లేబర్ కార్డులు రెన్యువల్ కావడం లేదని, లాప్స్ ఐన వినూతన లేబర్ కార్డులు కూడా ఇవ్వడం లేదన్నారు. పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని, అన్ని రకాల బెనిఫిట్స్ అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి, ఎల దేవరాజు, ధర్మమల్లేశం, బండారి దేవయ్య, కోరేపు శ్రీను, దప్పు శ్రీను, తదితర కార్మిక సంగం నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ బలోపేతానికి కృషి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్**





**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** నిత్యం ప్రజలతో మమేకమవుతూ వారి మేలు కోసం ప్రభుత్వాలను పోరాటాల ద్వారా నిలదీసి సహకరించేది కేవలం సిపిఐ మాత్రమే అని పార్టీ జిల్లా కార్యదర్శిఉమామహేష్ అన్నారు.జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయిబాబా కమాన్ వద్ద సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ సభ్యత్వాలు తీసుకొన్న వారందరూ సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఇటీవలే జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఉమామహేష్‌ను ఆటో యూనియన్ నేతలు సన్మానించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహులు, జిల్లా ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శికృష్ణమూర్తి,మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, మేడ్చల్ జిల్లా గిరిజన సమైక్య ప్రధాన కార్యదర్శి వి.స్వరూప నాయక్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు సహదేవ్,ఆల్వాల్ మండల సిపిఐ కార్యదర్శి అమరావతి బాబు,ఆటో యూనియన్ అధ్యక్షుడు బద్రినాయక్, నరసింహ, చిన్న లక్ష్మ ణ్, నరసింహ పాల్గొన్నారు.

# సిపిఐ వల్లే నిరుపేదలకు న్యాయం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్**

**21, 22 తేదీల్లో మంచిర్యాలలో సిపిఐ జిల్లా మహాసభలు**



**ప్రజాపక్షం/ నస్పూర్ :** పేద ప్రజలకు న్యాయం చేయగలదె కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. ఆదివారం కృష్ణ కాలనీ యూనియన్ కార్యాలయంలో సిపిఐ ఆర్‌కె 6 శాఖ కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, కోశాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, జూన్ 21, 22 తేదీల్లో మంచిర్యాలలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను, జూన్ 8న నస్పూర్‌లో జరిగే మండల మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీ 100 ఏళ్ల చరిత్రలో పేదల అండగా నిలిచిందని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేకల దాసు మాట్లాడుతూ, అర్హులకు నూతన పెన్షన్లు ఇవ్వాలని జిల్లా అధికారిని డిమాండ్ చేశారు. ఫుడ్ సెక్యూరిటీ కార్డుల విషయంలో జాప్యం జరగకుండా చూడాలని కోరారు. సింగరేణి ప్రాంతంలో కృష్ణ కాలనీలో ఇల్లు కట్టుకొని నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని పేర్కొన్నారు. నేషనల్ హైవే పక్కన ఉన్న ఇళ్ల సమీపంలో మురికి నీరు పోవడానికి కాలువల వీలులేక ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. తుంగ చెట్లు పెరిగిపోవడంతోవర్షాలు పడినప్పుడు మురికి నీరు ఇళ్లలోకి ప్రవేశిస్తోందని చెప్పారు. గత మూడు సంవత్సరాలుగా ఈ సమస్య పరిష్కార మవ్వక పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా కార్పొరేషన్ అధికారులు తక్షణమే కాలువ నిర్మించాలని డిమాండ్ చేశారు. కృష్ణ కాలనీ నుంచి సిసిసి వరకు రోడ్డు నిర్మించాలని, కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగుల నివాసాల మధ్య ఆటోస్టాండ్ వద్ద ఉన్న మైదానంతో పాటు, గౌరీసుత గణేష్ మండలి సమీపంలోని మైదానంలో వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి, జిల్లా సమితి సభ్యులు సంఘం సదానందం, చిలుక రామచందర్, బాలసాని లక్ష్మ ణ్, ఆడెపు మల్లికార్జున్, శ్రీరాంపూర్ శాఖ సహాయ కార్యదర్శి కొత్తపల్లి మహేష్, కృష్ణ కాలనీ శాఖ కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

## యువతను మోసగిస్తున్న ప్రభుత్వాలపై పోరు

**అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర**

**రాజీవ్ యువ వికాస్‌ను లబ్ధిదారులకు ఇవ్వకుంటే పోరాటాలకు పిలుపు**




**ప్రజాపక్షం/వలిగొండ :** యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమిద్దామని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని లబ్ధిదారులకు ఇవ్వకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలకు పిలుపునిస్తామని అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఎఐవైఎఫ్ వలిగొండ మం డల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూమోదీ అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని 100 సంవత్సరాలు వెనక్కి తీసుకొనేలా ఆర్‌ఎస్‌ఎస్ విధానాలతో పాలించడానికి ఎన్డీఏ ప్రభుత్వం నీచ కుటిల రాజకీయాలకు తెరలేపారని, ఈ విధానాలను దేశ యువత, పౌరులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దేశపౌరులకు అందించాల్సిన సంక్షేమ ఫలాలు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.మోడీ అంటే కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేసి ఊడిగం చేసే ప్రధాని అని, ప్రధాని బాధ్యతను సైతం దుర్వినియోగం చేసే చరిత్ర హీనుడని వారు ధ్వజమెత్తారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, అమాయక గిరిజనులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణమే నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, సీజ్ ఫైర్‌ను ప్రకటించాలని ఎఐవైఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు.కాశ్మీర్ పహల్గాంలో పౌరులపై నలుగురు ఉగ్రవాదులు జరిపిన కాల్పుల ఘటనలో 27మందికి పైగా మరణించారని, అయితే కేంద్రం ఇప్పటివరకు ఆ నలుగుర్ని పట్టుకోకుండా చేతకాకుండాఉన్నారని, కానీ దేశంలోని పౌరు లు అమాయక ఆధీవాసీలను హననం చేయడం అప్రజాస్వామికమన్నారు. ఎఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ పాలకుల అవలంబిస్తున్న యువజన వ్యతిరేకవిధానాలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలనిచెప్పిందని, రాష్ట్రంలోని 16.25 లక్షల మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత ఇప్పుడు కొత్తగా సిబిల్ స్కోర్ తప్పకుండ ఉండాలనే నిబంధనతో లక్షల మంది యువతను ఈ పథకానికి దూరమయ్యే అవకాశం ఉందని తెలిపారు. గతంలో ఏవైనా లోన్లు తీసుకుని కట్టనివారి అప్లికేషన్లు రిజెక్ట్ అయ్యే అవకాశం ఉందని, దరఖాస్తుదారుల లోన్ హిస్టరీ, సిబిల్ స్కోర్ వివరాలను బ్యాంకులనుంచిసేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వాటి ఆధారంగా 40 శాతం అప్లికేషన్లు రిజెక్ట్ అయ్యే అవకాశముందన్నారు.ఉపాధి లేకపోవడంవల్లనే యువత ప్రైవేట్ లోన్స్, బెట్టింగ్ ఇతర యాప్స్‌ల రూపంలో అప్పులు తీసుకుంటున్నారనీ, ఇలాంటి వారికి సిబిల్ స్కోర్ తగ్గుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ ఆలోచన విధానాన్ని విరమించుకోవాలన్నారు. నిబంధనలు పెట్టకుండా లబ్ధిదారులందరికీ డబ్బు లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ మండల అధ్యక్షుడు, కార్యదర్శి మారోజు నర్సింహా చారి, సుద్దాల సాయి కుమార్, నేతలు మేడి దేవేందర్, మామిడికాయల నరేష్, పబ్బు కార్తీక్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## 50 ఏళ్లు నిండిన వారికి రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలి

**ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**

**ప్రజాపక్షం/ తిర్యాణి :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం తిర్యాణి మండల కేంద్రంలోని కుమురం భీం కమ్యూనిటీ హాల్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం (ఎఐటియుసి) మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వారికి కనీస పెన్షన్ 5 వేల రూపాయలు చెల్లించాలని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని అన్నారు. పిల్లల పెళ్లిళ్లకు రూ.2 లక్షలు, మెటర్నిటీకి రూ.1 లక్ష ఇవ్వాలని, ప్రమాదంలో మరణిస్తే 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, ఆన్‌లైన్ థంబ్ విధానాన్ని తొలగించాలని, పాత పద్ధతిలోనే క్లెయిమ్‌లు కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లేబర్ ఆఫీసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను విడదీసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తయారు చేశారని, వీటిని వెంటనే రద్దు చేసి 44 కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే దేశ వ్యాపిత సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు జంగు, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగం మోగిలి గౌడ్, సీనియర్ నాయకులు వెంకన్న, సంతోష్, రవి, భీం రావు, లక్ష్మ ణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం

REGIONAL NEWS

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి, గద్వాల

## ఎస్‌బిఐ ఏటిఎంలో చోరీ

### రూ.20లక్షలతో ఉడాయించిన దొంగలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణంలోని లింగగిరి రోడ్డులో గల ఎస్‌బిఐ ఏటిఎంలో అర్ధరాత్రి దొంగలుపడ్డారు. ఏటిఎం మిషన్‌ను గ్యాస్‌కట్టర్‌తో కట్ చేసి అందులోని 20లక్షలు తీసుకుని దొంగలు ఉడాయించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని ఇద్దరు ప్రొఫెషనల్ దొంగలు ఏటిఎం చోరీకి పాల్పడట్లు చెబుతున్నారు. తమ వెంట తెచ్చుకున్న గ్యాస్‌కట్టర్‌తో ఏటిఎం మిషన్ కట్ చేయగా, మరొకరు ఏటిఎం బయట ఉన్న షట్టర్‌కు కాపలా ఉన్నారు. ఫార్చునర్ కారులో వచ్చిన దుండగలు 15 నిమిషాల్లో ఏటిఎం మని బాక్స్‌ను తీసుకెళ్లినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏటిఎం నిర్వాహకులు రెండు రోజుల క్రితం మిషన్‌లో 20 లక్షలు పెట్టగా మొత్తం చోరీకిగురైనట్లు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న సిఐ చరమందరాజు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు జరుపుతున్నారు. సిసి కెమెరాల ఆధారంగా కేసు దర్యాప్తును మరింత ముమ్మరం చేస్తామని, నిందితులను పట్టుకుంటామని చెప్పారు.



## బుద్ధవనం సందర్శించిన థాయిలాండ్ బౌద్ధ భిక్షువులు

**ప్రజాపక్షం/నందికొండ:** అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని థాయిలాండ్ దేశపు బౌద్ధ బిక్షువులు అంతర్జాతీయ నటులు, సిద్ధార్థ గౌతమ పాత్రధారి గగన్ మాలిక్ ఆధ్వర్యంలో ఆదివారం సందర్శించారు. నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన బుద్ధవనం మహా స్థూపంలో 2022 నవంబర్ 29వ తేదీన బుద్ధుని ధాతువులను ఇండోనేషియా దేశం నుంచి తీసుకువచ్చి బహుకరించిన మహాభాగ్యం గగన్ మాలికే దక్కుతుంది. మరల ఆదివారం థాయిలాండ్ కు చెందిన బౌద్ధ బిక్షువులు గుల్బర్గా ను సందర్శించిన అనంతరం వారితో కలిసి గగన్ మాలిక్ బుద్ధ వనాన్ని సందర్శించారు .ఈ సందర్భంగా బుద్ధ పాదాలు వద్ద పుష్పాంజలు ఘటించిన అనంతరం బుద్ధ చరిత వనం, జాతకవనం,ధ్యానవనం,స్థూపవనాలను సందర్శించి మహాస్తుభం లోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు.

## కంఠమహేశ్వర స్వామి దేవస్థానంలో ఎమ్మెల్సీ సత్యం ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/చండూరు/ గట్టుప్పల:** గట్టుప్పల మండల కేంద్రంలో శ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి దేవస్థానం వార్షికోత్సవ వేడుకల్లో ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి సత్యం మాట్లాడుతూ ప్రజలు,రైతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సల్లంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంను గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల నాయకులు బండారు చంద్రయ్య , వడ్డెపల్లి గోపాల్ గౌడ్ , పెద్దగాని రాఘవేంద్ర , మాదగోని రమాశంకర్ , సాయిలు గౌడ్ , రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం , ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం , సిపిఐ మండల కార్యదర్శి బీమనపల్లి రమేష్ , రాపోలు సత్తయ్య ,ధనుంజయ్య ,రావుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాల్సిందే



**ప్రజాపక్షం/మర్రిగూడ:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి డిమాండ్ చేశారు. మండలములోని సరంపేట గ్రామంలో ఆది వారం సిపిఐ గ్రామ శాఖ మహాసభ జక్కలి యాదగిరి అధ్యక్షతన జరిగిన సమా వేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న ప్రతివారికి రేషన్ కార్డు ,వితంతు వులకు ఒంటరి మహిళలకు వృద్ధులకు వికలాంగులకు కొత్త పెన్షన్ ఇవ్వాలని రూ.2వేలు ఉన్న పెన్షన్ 4వేలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్ పాలకగొన్నారు. అనంతరం నూతన కమిటీ గ్రామ కార్యదర్శిగా అంజలి జంగయ్య, సహాయ కార్యదర్శిగా దాసరి శ్రీశైలం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## హుజూర్‌నగర్ సిపిఐ పట్టణ కార్యదర్శిగా గుండు వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణ సిపిఐ కార్యదర్శిగా గుండు వెంకటేశ్వర్లు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత నాలుగుసార్లుగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికవుతూ వస్తున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శులుగా సోమగాని కృష్ణ, మామిడి వెంకయ్య లు ఎన్నికయ్యారు. వీరితో పాటు 14 మంది పట్టణ కమిటి సభ్యులు ఎన్నుకున్నారు. ఈ మహాసభలో 34 మంది కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. వరుసగా నాలుగో సారి కార్యదర్శిగా ఎన్నికైన గుండు వెంకటేశ్వర్లును పట్టణ ప్రముఖులు, నాయకులు, మిత్రులు వేర్వేరు ప్రకటనల్లో అభినందించారు.

## లింగయ్య ఆశయాలను కొనసాగిద్దాం

**ప్రజాపక్షం/మోటకొండూరు** : గట్టికోప్పుల లింగయ్య ఆశయాలను కొనసాగించాలని, ఆయన లేని లోటు సిపిఐకి తీరని లోటు అని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన ఆదివారం మోటకొండూరు మండలంలోని వర్టూర్‌లో సిపిఐ సీనీయర్ నాయకులు గట్టికోప్పుల లింగయ్య 4వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లింగయ్య స్థూపానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లింగయ్య బాల్యంలో కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకార్షితులై క్రియాశీల సభ్యత్వం పొంది వర్టూరులో కూలి సంఘం, రైతు సంఘాలు ఏర్పాటు చేసి కమ్యూనిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించిన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి సూదగాని వెంకన్న, నల్ల రాములు, పల్లె శీను, గువ్వా సిద్ధులు, గట్టి కొప్పుల శ్రీనివాస్, గువ్వా సిద్దులు, గట్టి కొప్పులశ్రీకాంత్, పల్లె పవన్, బొట్ల ఆశోక్, కుటుంబ సభ్యులు నాగ లక్ష్మి పాల్గొన్నారు.



## రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి

### నల్లగొండలో తులసి హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి రాజనర్సింహ



**ప్రజాపక్షం/ నల్లగొండ :** నల్లగొండ పట్టణంలో దేవరకొండ రోడ్డు లో నూతన ఏర్పాటు చేసిన తులసి హాస్పిటల్ ను వైద్య ,ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సిపిఐ ఎంఎల్ సి నెల్లికంటి సత్యం తో కలసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ తులసి ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అధునాతన సౌకర్యాలతో ప్రారంభించడం శుభపరిణామన్నారు. వ్యాపార దృక్పథంతో కాకుండా సేవ దృక్పథంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ జడ్‌పిటిసి కొండేటి మల్లయ్య అదనపు జెసి జె శ్రీనివాసు డిఎంహెచ్‌ఓ పుట్ట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు అయిన తర్వాత తొలిసారిగా జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో వైద్య ,ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహను ఘనంగా సన్మానించారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యంతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, మాదిగ జేసి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రి దామోదరం రాజనర్సింహ , మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిలకు బొకే అందజేసి శాలువా, గజమాలతో సన్మానించి ఎస్సీ వర్గీకరణ అమలు పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంతో రాష్ట్రంలో మాదిగలకు, మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మార్పీఎస్ ఉపకులాలు, మాదిగ జేఏసీ నాయకులు పెరిక ఉమామహేశ్వర్ ,కత్తుల జగన్, కత్తుల తులసీదాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుబ్బ రూప అశోక్ సుందర్, తొలకొప్పుల గిరి, షణ్ముక్, భాషపాక హరికృష్ణ, పెరిక అంజి, నవీన్, హరి ప్రసాద్, కొప్పు అశోక్, నరేందర్, ఇరిగి ప్రసాద్, అశ్విని, అంజమ్మ, పోలేపల్లి రుద్ర తదితరులు పాల్గొన్నారు.

## యాదవ ఉద్యోగులు సామాజిక బాధ్యతతో పనిచేయాలి

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/ నల్లగొండ :** విద్యార్థి దశ నుండే బడుగు బలహీన వర్గాలకు అండగా భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి ఈ స్థాయికి రావడం జరిగింది, యాదవులను అంకితభావం ఎక్కువ నిబద్ధతో పని చేసే వ్యక్తిత్వం గల జాతి అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కొనియాడారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని జిల్లా యాదవ సంఘ భవనంలో నల్లగొండ జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతన యాదవ ఉద్యోగుల సన్మానోత్సవంలోనిర్వహించిన నూతన యాదవ ఉద్యోగుల ఆత్మీయ సన్మానోత్సవంలో ఎమ్మెల్సీ సత్యం పాల్గొని మాట్లాడుతూ పార్టీకి తాను నిస్వార్థంగా చేసిన సేవలకు తగు గుర్తింపు నిచ్చిందని తన ఎమ్మెల్సీ పదవీ కాలంలో పేదల సంక్షేమానికి కృషిచేస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. యాదవ ఉద్యోగుల సంఘం చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ యాదవ ఉద్యోగులు నీతి, నిజాయితీతో, అంకితభావంతో పనిచేసి వృత్తిగౌరవాన్ని కాపాడాలని అలాగే సామాజిక బాధ్యతను కూడా కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్ర పోలీస్ కంప్లయింట్ అథారిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసినారు,ప్రభుత్వ ఉద్యోగాన్ని జవాబు జవాబుదారుతనంతో పనిచేసినప్పుడు ప్రజాస్వామ్య పరిపాలనకు ఒక మెట్టు లాంటిది ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మరియు పారదర్శక పరిపాలన అందించాలని కోరారు. యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తరాల పరమేశ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్ యాదవ్, ప్రధాన వక్త డాక్టర్ బెల్లీ యాదయ్య, అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి లొడంగి గోవర్ధన్ యాదవ్, జిల్లా అధ్యక్షులు, ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, మాజీ చైర్మన్ దూదిబెట్ల బాలరాజు యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, ఎల్.వి యాదవ్ పాల్గొన్నారు.

## వంద రోజులు ప్రణాళికలలో పనులు పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/భువనగిరి :** వంద రోజులు ప్రణాళికలలో భాగంగా అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి పనులు పూర్తిస్థాయిలో అమలు చేయాలని కమిషనర్ జి.రామలింగం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా భువనగిరి పురపాలక సంఘ కార్యాలయం యందు అధికారులు, సిబ్బందితో కమీషనర్ జి.రామలింగం ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇట్టి 100 రోజుల ప్రణాళికలో భాగంగా మొత్తం 51 యాక్టివిటీస్ కలవని 2 నుండి తేది10 వరకు సదరు ఆక్టివిటీస్ నిర్వహించబడతాయని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణ పరణమైన పనులు, పెద్ద మురికి కాలువలు, నాళాలు, సోషల్ మీడియా క్యాంపెయిన్, పడి పడి చెత్తలపై ఇంటింటికి అవగాహన సమావేశాల నిర్వహించాలని కోరారు. వాల్ పెయింటింగ్స్, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ, దోమల నివారణ, పరిశుద్ధ కార్మికులకు హెల్త్ క్యాంప్స్, ర్యాలీలు నిర్వహించాలని చెప్పారు. స్వచ్ఛత కాంపిటీషన్స్, అవార్డులు, క్విజ్ కాంపిటీషన్స్, పెయింటింగ్స్, రంగోలి కాంపిటీషన్, ఆర్ట్ ఎగ్జిబిషన్స్, భువన్ సర్వే, ట్రేడ్ లైసెన్స్ గుర్తించటం పనులు చెయ్యాలని తెలిపారు. ఇంటి నల్ల కనెక్షన్లను ఆన్లైన్ చేయుట, మహిళా సంఘాల ప్రోడక్ట్ మేలా, స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్, వీధి విక్రయదారుల సంఘాలు ఏర్పాటు చేయుట, మహిళా సంఘాల వారికి బ్యాంకు లింకేజీ ఇచ్చుట, స్ట్రీట్ వెండింగ్ జోన్లను సమీక్షించుట, కొత్త మహిళా సంఘాలు ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పోరాటం : బంటు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని రాంనగర్‌లో గ్రామశాఖ సమావేశం ఆదివారం రహీం అధ్యక్షతన నిర్వహించగా సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుదు బంటు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. సీపీఐ పార్టీ వంద సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని సాగించి పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం పోరాటాలు చేసిదన్నారు. కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని మరిచి కార్పోరేట్ సంస్థలు అనుకూలంగా పనిచేస్తున్నారే తప్పా పేద ప్రజల, రైతుల, కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం లేదన్నారు. నల్ల చట్టాలను తీసుకొచ్చి వారిని బలి చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కార్మికులు వారి హక్కుల కోసం వందల సంవత్సరాల క్రితం ప్రజాపోరాటాలు చేసి వారి హక్కులు సాధించుకుంటే ఆ హక్కులన కాలరాసే ప్రయత్నం చేస్తుందన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందే తప్పా పేద ప్రజల సంక్షేమ పథకాల విషయంలో లేదన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కోకన్వీనర్ వల్లంపట్ల వెంకన్న, ఎస్‌కె.పాషా, జాని, అప్పారావు, బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంట సాగుతో రైతు ఆశించిన లాభాలు

### జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి అనంతరెడ్డి

**ప్రజాపక్షం/చండూరు :** ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులు ఆశించిన విధంగా మంచి లాభాలు పొందవచ్చునని నల్లగొండ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి పిన్నపురెడ్డి అనంతరెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలం కొండాపురం గ్రామంలోని రైతు కొత్తపల్లి నర్సింహ్మా (సూర్యాపేట జిల్లా ఎస్‌పి) సాగుచేసిన 8 ఎకరముల ఆయిల్ పామ్ తోటను రైతు కొత్తపల్లి నర్సింహ్మా (ఎస్‌పి) తో కలిసి జిల్లా ఉద్యాన ,పట్టుపరిశ్రమ శాఖ అధికారి పిన్నింటి అనంతరెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించి మొదటిసారి కోతను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021/22 ఆర్థిక సంవత్సరంలో ఉద్యాన శాఖ నల్లగొండ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం జరిగిందని తెలిపారు. నేటికి 3 సంవత్సరాల వయస్సులో మొదటి పంట ప్రారంభం అయిందని అన్నారు. మొదటి కోతలోనే సుమారు 3 టన్నుల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. ఉద్యాన శాఖ వారి సలహాలు , సూచనల మేరకు మేలైన యాజమాన్య పద్ధతులు ,డ్రిప్ ద్వార నీటి యాజమాన్యం పాటించి, సేంద్రీయ ఎరువులు వినియోగం ద్వార మంచి దిగుబడులు వచ్చాయని తెలిపారు. మొదటి కోతలోనే రైతుకు ఆశించిన దిగుబడి వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజవర్గం ఉద్యాన ,పట్టు మరిశ్రమ అధికారి రావుల విద్యాసాగర్ , పతంజలి కంపెనీ చండూరు ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్ ,రైతులు శ్రీను ,శంకరమ్మ, లింగస్వామి పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు



**ప్రజాపక్షం/చివ్వెంల:** ప్రజా సమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు నిర్వహిస్తోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చివ్వెంల మండల కేంద్రంలో గ్రామ, మండల 15వ మహాసభలను రేగటి లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. సీనియర్ కమ్యూనిస్టు నాయకులు ఖమ్మంపాటి అంతయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో నెగ్గిన తర్వాత పాలకుల ప్రజా సమస్యలను విస్మరించారని ధ్వజమెత్తారు. ఈనెల 8న సూర్యాపేటలో జరిగే జిల్లా నాలుగో మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చివ్వెంల మండల నూతన కౌన్సిల్ 15 మంది, 8 మంది కార్యవర్గంను ఎన్నుకున్నారు. చివ్వెంల గ్రామ కమిటిని 13 మంది కౌన్సిల్, 6కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మూడోసారి చివ్వెంల మండల కార్యదర్శిగా ఖమ్మంపాటి రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగా రేగట్టి లింగయ్యను ఎన్నుకున్నారు. ఈ స మావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాం బాబు, చామల అశోక్‌కుమార్, ఐతరాజు లింగ య్య, ఖమ్మంపాటి రామలింగం, సతీష్, వెంకటేష్, ఖమ్మంపాటి నాగమణి, వెంకన్న, సైదులు, సత్యమ్మ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## మహిళలు, విద్యార్థినుల రక్షణకు అధిక ప్రాధాన్యం

### వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్‌పి కె.నర్సింహ్మా



**ప్రజాపక్షం/సూర్యాపేట:** మహిళలు, విద్యార్థినిల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తామని జిల్లా ఎస్‌పి కె.నర్సింహా అన్నారు. వారిని వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావంతో మంచి, చెడులతో ఎంచుకునే యువత పెడదోవన పడుతుందన్నారు. 18 సంవత్సరాలలోపు యువతులను వేధింపులకు పాల్పడితే ఫోక్సో చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మహిళలు, విద్యార్థినిల రక్షణకు పోలీస్‌శాఖ, షీటీమ్ ద్వారా కళాబృందాలతో జిల్లా వ్యాప్తంగా రద్దీ ప్రాంతాలలో, కాలనీలలో, విద్యా సంస్థల్లో మహిళ రక్షణలో నూతన చట్టాలు, పడే శిక్షలు విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలను గౌరవించడం మన సంప్రదాయమని , మహిళల పురోగతికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తమ పిల్లల నడవడికపై తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. తప్పుడు మార్గంలో నడిస్తే కౌన్సిలింగ్ ద్వారా సన్మార్గంలోకి తీసుకరావాలని కోరారు. విద్యా సంస్థలు ప్రారంభమవుతున్న సందర్భంగా ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. యూవ్‌టీజింగ్, ర్యాగింగ్ లాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసుల సహకారంతో యాంటి ర్యాగింగ్ కమిటిలను ఏర్పాటు చేయాలన్నారు. లాఅండ్ అర్డర్, పోలీస్, షీటీమ్ బృందాలు రద్దీ ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.

## ఆపరేషన్ కగార్ పేరుతో మోదీ సర్కార్ అమాయకుల ఎన్‌కౌంటర్

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య



**ప్రజాపక్షం/మునుగోడు:** కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో మునుగోడు మండల వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ నిర్వహించారు.మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకులను ఎన్‌కౌంటర్ చేస్తున్నారని మావోయిస్టులతో శాంతి చర్యలు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుందని అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తగిన నిధులు కేటాయించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల 50 వేల కోట్లు కేటాయించి చట్టంలో పొందుపరచబడిన అన్ని అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు పారా గడ్డపారలను ఇవ్వాలని పని ప్రదేశాలలో టెంట్ ఏర్పాటు చేసి మంచినీటి సౌకర్యం ప్రథమ చికిత్స కొరకు మెడికల్ కిట్టులు ఎండాకాలంలో పని ప్రదేశాలలో ఓ ఆర్ ఎస్ పాకెట్లు అన్ని సౌకర్యాలను ఉపాధి హామీ కూలీలకు అందజేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్గూరి నరసింహ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న ప్రతివారికి రేషన్ కార్డు ఇవ్వాలన్నారు. వితంతువులకు,ఒంటరి మహిళలకు,వృద్ధులకు,వికలాంగులకు కొత్త పెన్షన్ ఇవ్వాలని 2000 ఉన్న పెన్షన్ 4000 పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఎండి జానిమియ,సిహెచ్ ఉషయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్, కాయతి వెంకన్న,మాజీ జెడ్పిటిసి లింగయ్య పాల్గొన్నారు.

## 10న సిపిఐ డిండి మండల మహాసభ

**ప్రజాపక్షం/డిండి:** జూన్ 10న డిండి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిండి మండల 15వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి పార్టీ శ్రేణులకు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల మహాసభ విజయవంతానికి గ్రామ స్థాయి నుండి కార్యకర్తలు, మహిళలు, యువకులు, రైతులు ఎర్ర చొక్కాలను ధరించి, ఎర్ర జెండాలను చేతబట్టి కదం తొక్కుతూ మండల కార్యవర్గ ం ఆయా గ్రామాలకు నిర్ధేశించిన కోట్టా మేరకు తరలిరావాలని పిలుపునిచ్చారు.ప్రతి శాఖ కార్యదర్శి జన సమీకరణ విషయంలో పార్టీ సభ్యులను, కార్యకర్తలను మహాసభకు తీసుకువచ్చేలా చొరవ చూపి మహాసభను విజయవంతం చేయాలని బుచ్చిరెడ్డి సూచించారు.



# స్థానికం
REGIONAL NEWS
మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** తెలంగాణరాష్ట్ర ఆవిర్భావ 12వ దినోత్సవ వేడుకలకు పూర్తి ఏర్పాట్లుచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. పట్టణలోని పోలీస్‌పరేడ్‌మైదానంలో సోమవారం 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్రప్రభుత్వముఖ్యఅతిథి రాష్ట్రప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి హాజరై ఉదయం 10గంటలకు జాతీయపతాక ఆవిష్కరణ చేస్తారని తెలిపారు. కావున జిల్లాప్రతినిధులు, మేధావులు, పాత్రికేయులు, ప్రజలు, విద్యార్థులు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు.

## స్వర్ణభారతి కళానిలయం 18వ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/కల్వకుర్తి:** స్వర్ణభారతి కళానిలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా అచ్చంపేట, తెలకపల్లి వేసవిసంగీత నృత్య శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవాలను సోమవారం పట్టణకేంద్రంలోని కెసిఆర్ గార్డెన్‌లో నిర్వహించడం జరుగుతుందని స్వర్ణభారతి కళానిలయం నిర్వాహకులు తెలిపారు. న్యూ ఎరా కళాశాలలో నెలరోజులపాటు విద్యార్థులు నేర్చుకున్న కూచిపూడి, జానపద, పాశ్చాత్య నృత్యాలతోపాటు లలిత, జానపద సంగీతానికి సంబంధించిన అంశాలను ప్రదర్శిస్తారు. ఈకార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరై విజయవంతం చేయాలని సంస్థ కార్యదర్శి కె.నరేశాచారి కోరారు.

## సాయుధ పోలీస్ బలగాలు సెర్మోనియల్ గార్డ్ ఆఫ్ హానర్ రిహార్సల్స్



**ప్రజాపక్షం/ నారాయణపేట్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అడిషనల్ ఎస్పీ ఎండి. రియాజ్ హుల్ హక్ ఆధ్వర్యంలో సాయుధ పోలీస్ బలగాలు సెర్మోనియల్ గార్డ్ ఆఫ్ అనర్ రిహార్సల్స్ నిర్వహించడం జరిగింది. పరేడ్ కమాండర్ గా ఆర్ఎస్ఐ శివశంకర్ నిర్వహిస్తారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమానికి పరేడ్ బాగా చేయాలని అదనపు ఎస్పీ , సిబంద్దికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ ఐ మద్దయ్య, సాయుధ పోలీసు బలగాలు మొదలగు వారు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన జిల్లాలో భద్రత కట్టుదిట్టం



**ప్రజాపక్షం/ నారాయణపేట్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా బాంబ్ నిర్వీర్య పోలీస్ బృందము, పోలీస్ జాగిలలతో ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్, జిల్లా కలెక్టర్ కార్యాలయ అవరణలో, జిల్లా కోర్టు, జ నసామర్థ్యం గల ప్రదేశాలలో బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద వ స్తువులు, బ్యాగులు, సంచులు, వాహనాలు ఏమైనా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పి , ఐపిఎస్ ప్రజలకు విజ్ఞప్తి కో రారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు : కలెక్టర్




**ప్రజాపక్షం/నారాయణపేట్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమము తేదీ 26 2025 రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2 న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నందున, సోమవారం నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమమును రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.



**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి:** తెలంగాణరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల నేపథ్యంలో నేడు(సోమవారం) జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదావేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి జూన్ 09తేదినుండి ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో ప్రధాన సమావేశమందిరంలో ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రజలు ఈవిషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

## శాలువాతో సన్మానించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**ప్రజాపక్షం/మక్తల్:** తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా నియమితులైన నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవిని నేడు హైదరాబాద్ గాంధీ భవన్‌లో మక్తల్ ని యోజకవర్గ శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి సహచర శాసనసభ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తె లిపారు.

## 1వ నుండి 30వ తేదీ వరకు జిల్లా అంతటా అమలులో 30 పోలీస్ యాక్ట్

**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి:** మహబూబ్ నగర్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు ఈనెల 01 వ నుండి 30వ తేదీ వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిసేధిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు , జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారి తీసే పబ్లిక్ మీటింగ్ లను, జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జయ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీకే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవనైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పీ పేర్కొన్నారు.

# ప్రజా పాలనలోనే అభివృద్ధి,సంక్షేమం



* అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
* తరుగు పేరుతో రైతులను వేధిస్తే చర్యలు తప్పవు
* రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**ప్రజాపక్షం / వీపనగండ్ల:** ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించడమే ప్రజా పాలన లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పుల్గర్ చర్లలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం రూ. రెండు కోట్ల 94 లక్షల నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన , ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన, పుల్గర్ చర్ల నుంచి కల్వరాల వరకు రూ. 20 లక్షలతో మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన , మహిళ సమైక్య భవనాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిర మహిళను మంజూరు చేయడం జరుగుతుందని, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రతి గ్రామానికి జనాభా ప్రకారం ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, పుల్గర్ చర్ల గ్రామానికి 24 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. రైతు భరోసా పథకం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్రంలో నాలుగు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా డబ్బులు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని, ఈ నెల చివరి నాటికి ప్రతి రైతుకు రైతు భరోసా డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల కొన్ని పథకాలు అమలు చేయటంలో ఆలస్యం అవుతుందన్నారు. రెండు లక్షల రుణాలు పొందిన రైతులకు ఇప్పటి వరకు 21వేలవ కోట్ల రుణాలు మాఫీ చేయడం జరిగిందని, 22వేల కోట్ల రూపాయలతో ఇందిర మైండ్లు మంజూరు చేశామని, పదివేల కోట్ల రూపాయలు రైతు భరోసా ద్వారా రైతులకు అందించామని, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, రైతు పండించిన సన్న వడ్లకు రూ. 500 బోనస్ , సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని అన్నారు. గ్రామాలలో ఇంకా సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు రానివారు, రెండు లక్షల రూపాయల, రుణమాఫీ కాని వారు ఉంటే గ్రామాల్లోని పార్టీ నాయకులు వారి వివరాలను ,సేకరించి కొల్లాపూర్‌లోని క్యాంప్ కార్యాలయంలో అందించాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ , పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, డిఈ ఆశోక్ , విద్యుత్ శాఖ ఎస్ ఈఓ రాజశేఖరం, డిఈ శ్రీనివాసులు, డిఈటి శివరాములు, కన్స్రక్షన్ ఏఈ రామచందర్ , ఏఈ భగవంతు నాయక్ , జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నర్సింహ, పాన్‌గల్ సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు ఇంద్రకంటి వెంకటేష్ , రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షులు నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ బిజ్జు నరేష్ , సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, కోటిరెడ్డి, చిన్నారెడ్డి, వెంకటస్వామి, వెంకట్ రాజయ్య, గురుక కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

**తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పాలు చేస్తే మిల్లర్లపై అధికారులపై చర్యలు**

రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యంలో రైస్ మిల్లర్లు తాళ్ల పేరుతో మూడు నుంచి ఐదు కిలోల వరకు తరుగుతీస్తూ రైతులను దోపిడికి గురి చేస్తున్నారని గత ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని పుల్గర్ చ ర్లలో మంత్రి జూపల్లి కృష్ణారావు తో రైతులు మొరపెట్టుకున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే రసీదు ఇవ్వాలని, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెడితే మిల్లర్లపై అధికారుల పై కఠిన చర్యలు తప్పవని మంత్రి జూపల్లి హెచ్చరించారు. రైతులు ధాన్యం విక్రయించేటప్పుడు ఎక్కువగా తాళ్ల మట్టిలేకుండా విక్రయించాలని రైతుల కు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వకుండా చివరి గిం జ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా కల్పించారు.

## ఖరీఫ్‌లో రైతులను ఆదుకునేందుకు ప్రణాళికలు సిద్ధం



**ప్రజాపక్షం/పాన్‌గల్:** ఖరీఫ్ సాగులో జిల్లా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షుడు , సిపిఐ జిల్లా కార్మిక సభ్యులు కె. శ్రీరాం , భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు, సిపిఐ కార్యవర్గ సభ్యులు పి. కళావతమ్మ అన్నారు. పాన్‌గల్ మండలం కేతేపల్లిలో సిపిఐ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈసారి మే నెలలో ముందుగానే వర్షాలు పడ్డాయని రైతులు ఖరీఫ్ సాగుకు పొలాలను దున్నడం ప్రారంభించారన్నారు. జిల్లాలో వరి , వేరుశనగ , మొక్కజొన్న, కంది తదితర పంటలను సాగు చేస్తారని, నాణ్యమైన , అవసరమైన అన్ని రకాల విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందించేందుకు సిద్ధం చేయాలన్నారు. ప్రతి ఏడు నకిలీ విత్తనాల బెడద రైతులను వేదిస్తోందని , నకిలీ విత్తనాలు విక్రయిదారులపై ఉక్కుపాదం మోపాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించి రైతుల ఖరీఫ్ సాగుకు సహకారం అందించాలన్నారు. కాంగ్రెస్‌లో సిపిఐ పొత్తు ఎన్నికల వరకు మాత్రమేనని, ప్రజా సమస్యలపై రాజీలేదన్నారు. కొన్ని రాజకీయపార్టీలు సిపిఐకి కాంగ్రెస్ తో పొత్తు ఉన్నందునే ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ వైఫల్యం పై మాట్లాడలేదని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఖండించారు. వనపర్తి, గోపాలపేట, పాన్‌గల్ పల్లి మండలాల్లో సిపిఐ బృందాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనాలని డిమాండ్ చేశాయని గుర్తు చేశారు. రైతులు , కూలీలు ప్రజా సమస్యలను పట్టించుకొని పార్టీలకు చెందిన కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు , మాజీ వార్డు సభ్యుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ర్యాలీలు చేయొద్దు
### జిల్లా ఎస్‌పి రావుల గిరిధర్



**ప్రజాపక్షం / వనపర్తి టౌన్:** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్‌పి రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా జిల్లా ఎస్‌పిమాట్లాడుతూ 30 పోలీస్ యాక్ట్ ఈ నెల జూన్ 1 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపు లు, ధర్నాలు, ఫంక్షన్ హాల్ లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్ర జలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషధమని తెలిపారు. సోషల్ మీడియా అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేదంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్‌పి కోరారు.

## సమాజ సేవలో వైద్య వృత్తి పవిత్రమైంది



**ప్రజాపక్షం / పాన్‌గల్ :** సమాజ సేవలో అన్ని వృత్తులలోకెళ్ల వైద్య వృత్తి పవిత్రమైందని డా. పేద ప్రజలకు తమవంతు సేవ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సురభి శ్రీనివాసరావు అన్నారు. కెఎంఆర్ మెమోరియల్ ట్రస్టు పక్షాన పాన్‌గల్ మండలం గోప్లాపూర్ గ్రామానికి చెందిన వైద్య విద్యార్థి రంజిత్ కుమార్ కు రూ. 25వేలు ఆర్థిక సాయాన్ని ట్రస్టు చైర్మన్ కొత్త కళ్యాణ్ రావు అందజేశారని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రంజిత్ కుమార్ కష్టపడి చదువుకొని మెడిసిన్ లో సీటు సాధించడం అభినందనీయమన్నారు. బాగా చదువుకొని డాక్టర్ గా పేద ప్రజలకు సేవ చేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం రంజిత్ కుమార్ మంచిర్యాల మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ సమావేశంలో డిసిఈబి జిల్లా సెక్రటరీ సూర చంద్రశేఖర్ , సాహితి కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ , గ్రామ పెద్దలు సురభి, పుల్లారావు, మాజీ సర్పంచ్ దశరథం, రాజగౌడ్ , లక్ష్మీ నారాయణ, మిద్దె కృష్ణయ్య, బైరోజు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాల పట్టివేత
### మరికల్ ఎస్ఐ రాము



**ప్రజాపక్షం/ నారాయణపేట్ :** మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరికల్ మండల కేంద్రానికి చెందిన1. జి. శ్రీనివాసులు, 2. ధన్వాడ మండలం, హనుమాన్ పల్లి గ్రామానికి చెందిన డొంకాల వెంకటయ్య అనే వ్యక్తులు మరికల్ లోని కుమ్మరి వాడలో శ్రీనివాసులు కు చెందిన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంది నకిలీ పత్తి విత్తనాలు నిల్వంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్క సమాచారంతో టాస్ ఫోర్స్ మరికల్ పోలసులు సంయుక్తంగా దాడులు నిర్వహి ంచి 100 కేజీలు నకిలీ పత్తి విత్తనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలి ంచి వ్యవసాయ అధికారి షేక్ మీహజర్ రెహమాన్ పంచనామా అనంతరం శ్రీనివాసులు, వెంకటయ్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాము తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన పరిధిలో ఎవనైనా రైతులకు నకిలీ, కాలం చెల్లిన పత్తి విత్తనాలు, నాసిరకం ఎరువులను అమ్మిన అట్టి వ్యక్తుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనిఎస్సైహెచ్చరించారు .

## గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు



**ప్రజాపక్షం / కొత్తకోట :** కొత్తకోట పట్టణంలో విశ్వేశ్వర్ గ్రౌండ్లో గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ చీఫ్ ఎగ్జామినేర్గా ఈ బెల్టు గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ గ్రేడింగ్ టెస్టులో 10 విద్యార్థి విద్యార్థినులు పాల్గొని వివిధ విభాగాలలో చక్కటి ప్రతిభ కనబర్చి బెల్టు సర్టిఫికెట్లు సాధించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని విద్యార్థులకు బెల్ట్ సర్టిఫికెట్ అందించడంతో పాటు వారిని అభినందించడం జరిగింది. ఈ విద్యార్థులను శిక్షణ ఇచ్చినటువంటి డిప్యూటీ ఫౌండర్స్ సీనియర్ కరాటే మాస్టర్స్ జి. హరీష్ యాదవ్ , జాఫర్ సాదిక్ లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. వీరిలో ఎల్లో బెల్ట్విభాగంలో అక్షర, నికృతి, అశ్విన్ , ఆరెంజ్ బెల్ట్ అవినాష్ ,, భువనేశ్వర్ రెడ్డి, కళ్యాణరెడ్డి, గ్రీన్ బెల్ట్ బోయిని సత్యవిక శఅరీ బ్లూ బెల్ట్ వసుందర, జి. సాయి , భఅత్ , బోయిని సుశాంత్ బెల్ట్ సర్టిఫికెట్లు సాధించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మరెన్నో విజయాలు సాధించాలని కరాటే ఆత్మ రక్షణతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని శారీరకద్రత్వాన్ని పెంపొందిస్తుందని విద్యార్థులు చక్కటి నేతస్తు పెంపొందిస్తుందని తెలియజేస్తూ విద్యార్థులను మాస్టలను అభినందించిన కరాటే పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో క్లబ్బు మాస్టర్ ఏకాంబరి విగ్నేష్‌ను పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు
### జిల్లా ఎస్‌పి యోగేష్ గౌతమ్ , ఐపీఎస్



**ప్రజాపక్షం/నారాయణపేట్ :** ము ందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈనెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమలో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ , ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్, జూన్ నెల 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తం చేసిన వారి పై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

## రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** రాజ్యాంగ పరిరక్షణనే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్‌రాష్ట్ర నాయకులు బృంగిఆనంద్‌కుమార్ తెలిపారు. ఆదివారం మున్సిపాలిటిపరిధిలోని 9వవార్డు సంజాపూర్‌గ్రామంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు చిమ్ముల‌శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్దసంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షులు జగన్, జిల్లాప్రధాన కార్యదర్శి మిర్యాలశ్రీనివాస్‌రెడ్డి, మాజీకౌన్సిలర్ గోరెటిశ్రీను, రేష్మబేగం, రాహుల్, ఇందిరమ్మకమిటి సభ్యులు ఆంజనేయులు, లక్ష్మ య్య, గ్రామస్తులు బక్కయ్య, మల్లేష్, నిరంజన్, బాలస్వామి, రామకృష్ణ, శ్రీను, వెంకటేష్, యూసఫ్, పెంటయ్య, బాలయ్య, శ్రీను, వెంకటేష్, పరంధాములు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు అలవాటు చేయాలి



**ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్:** హిందూ సంస్కృతి సంప్రదాయాలను చిన్ననాటినుండి పిల్లలకు అలవాటుచేయాలని వెంకటేశ్వర దేవాలయఫౌండర్ ట్రస్టుచైర్మన్ కల్వమనోహర్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ శ్రీలక్ష్మి పద్మావతిసమేత వేంకటేశ్వరస్వామి దేవాలయం, విశ్వహిందూ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో 40రోజులుగా చిన్నారులకు గీతాపారాయణం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ సనాతనధర్మం అమెరికా యూరప్‌లాంటి విదేశాల్లో ఎంతోగొప్పగా కీర్తించబడుతుంది కాని ఇక్కడి యువత పాశ్చాత్యపోకడపోవడం వలన సనాతనధర్మం యొక్క గొప్పతనం తెలుసుకోలేకపోతున్నారని అన్నారు. సనాతనధర్మం యొక్క విలువలను చిన్నారులలో పెంపొందించాలనే లక్ష్యంతో ఈకార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందన్నారు. చిన్నారులుకూడా ఎంతో భక్తిశ్రద్దలతో నేర్చుకోవడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపినేత గుర్రాలరాంభూపాల్‌రెడ్డి చిన్నారులకు బహుమతులు అందజేశారు. విశ్వహిందూపరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు , చిన్నారుల తల్లిదండ్రులు, భక్తులు పాల్గొన్నా రు.




# టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన మల్లు రవి





ప్రజాపక్షం/హైదరాబాద్ : టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా పార్లమెంట్ సభ్యులుగా మల్లు రవి బాధ్యతలను స్వీకరించారు. గాంధీ భవన్‌లో ఆదివారం ప్రస్తుత ఛైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి మల్లు రవికి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి భారీ కాన్వాయ్‌తో మల్లు రవి గాంధీభవన్‌కు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంఎల్ఎలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వంశీ కృష్ణ, షాద్ నగర్ శంకరయ్య, నాగర్ కర్నూల్ రాజేష్ రెడ్డి, వనపర్తి మేఘారెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మక్తల్ శ్రీహరి ముదిరాజ్, మలరెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపివి.హనుమంతరావు, ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, సిడబ్ల్యూసి సభ్యులు వంశీచంద్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్‌లు జేరిపాటి జైపాల్, కల్వ సుజాత, నాయుడు సత్యనారాయణ, ఒడిదుల్లా కొత్వాల్, సరితా తిరుపతయ్య, వజ్రేష్ యాదవ్, పరమేష్ రెడ్డి, భూపతి రెడ్డి, కుమార్ రావ్, ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్, షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎఐసిసి ఇంఛార్జ్‌ని కలిసిన మల్లు రవి

ఎఐసిసి ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్‌లను టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి మర్యాదపూర్వకంగా కలిశారు. గాంధీ భవన్‌లో టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన మల్లు రవి వారి కలిసి కృతజ్ఞతలు తెలిపారు.










































Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6/75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com